తెలంగాణ

తెలుగు జాతీయ దినపత్రిక

# తెలుగు-వెలుగు

ప్రతిక్షణం ప్రజల పక్షం

ఆదివారం నవంబర్ 23 2025 | సంపుటి :03 | సంచిక :143 | కరీంనగర్ | గున్నాల అనిల్ రెడ్డి | పేజీలు -12 | వెల-6

Hyderabad,KarimNagar, Warangal, Khammam, Nalgonda, Mahabub Nagar, Nizamabad, Gadwal, Medak, Vikarabad, Wanaparthy, Siddipet,



రండి.. అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..!!

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నదీ విన్నదీ నలుగురితో పంచుకున్నదీ ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలవంతమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

తెలుగు-వెలుగు

మీకో చక్కని వేదికగా నిలుస్తోంది.
ఎవరి ఒత్తిడి లేని విలేకరి వృత్తిని
చాటేందుకు సాదరంగా ఆహ్వానిస్తోంది.

జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారిగా రిపోర్టర్లు కావలెను

సంప్రదించండి

96428 44456 | 97050 43131


## సీఎం మార్పు వార్తలు..

**వారిని కలిసేందుకే జైలుకెళ్లిన డీకే: కేంద్రమంత్రి**



- ఈ నేపథ్యంలో కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి , డిప్యూటి సీఎం డీకే శివకుమార్ పై తీవ్ర ఆరోపణలు చేశారు. డీకే, సిద్ధరామయ్య ఇద్దరూ తమ బలాలను నిరూపించుకోవడానికి ఎమ్మెల్యేలను కొనుగోలు చేయడంలో మునిగిపోయారని అన్నారు.

2లో..

# జీ-20 సమ్మిట్‌లో..

## 'మెలోడీ' మూమెంట్



2లో..

- అంతర్జాతీయ వేదికలపై వారిద్దరూ కలుసుకొన్నప్పుడు ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకుంటుంటారు.
- ఆయా సందర్భాలకు సంబంధించిన దృశ్యాలు 'మెలోడీ ' పేరుతో నెట్టింట తెగ వైరల్ అవుతుంటాయి.
- దక్షిణాఫ్రికాలోని జొహన్నెస్‌బర్గ్‌లో శనివారం జరిగిన జీ20 దేశాల 20వ శిఖరాగ్ర సదస్సు కు ప్రపంచ దేశాల అధినేతలు హాజరయ్యారు.

## ఢిల్లీలో ప్రమాదకరంగా గాలి నాణ్యత..

**ఆంక్షలు కఠినతరం**



# పెన్నే కదా అని మన్ను కప్పితే గన్ అయి..

## గడీలను కూల్చింది: సీఎం రేవంత్



హైదరాబాద్: తెలంగాణ మలిదశ ఉద్యమంలో కవులు, కళాకారులు కీలక పాత్ర పోషించారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్ రవీంద్రభారతిలో ఏర్పాటు చేసిన అందెశ్రీ సంతాప సభలో సీఎం ప్రసంగించారు. "ఉద్యమానికి కవులు, కళాకారులు ఇచ్చిన ఊపుతోనే తెలంగాణ సాకారమైంది. ఎన్నడూ బడికి వెళ్లని అందెశ్రీ అద్భుతమైన జయజయహే తెలంగాణ పాట రాశారు. అందెశ్రీ పాట లేకుండా తెలంగాణ ఉద్యమంలో ఒక్క సభ కూడా జరగలేదు. కానీ, తెలంగాణ సాకారమైన తర్వాత ఆ పాట మూగబోయింది. పాలకుల దృష్టిలో పదేళ్లు మూగబోయి ఉండొచ్చు కానీ.. తెలంగాణ ప్రజల గుండెల్లో నిత్యం గానమై నిలిచింది. తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన వారిని కనుమరుగు చేసే ప్రయత్నం జరిగింది. కవి రాసే పెన్నుల మీద మన్ను కప్పితే.. అవి గన్నులై మొలకెత్తుతాయ్.. మీ గడీలను కుప్పకూలుస్తాయ్ అన్న నినాదాన్ని అందెశ్రీ నిజం చేశారు. ప్రజలు కోరుకున్న జయ జయహే తెలంగాణను.. రాష్ట్ర గీతంగా ప్రకటించడమే కాకుండా.. ప్రతి బడిలో పాడాలి, పాఠ్య పుస్తకాల్లో రాయాలని ప్రజా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. తెలంగాణ ప్రజలు ఎంత అమాయకంగా కనిపిస్తారో.. అంత చైతన్యవంతులు. ఈ గడ్డ మీద ప్రజలు అహంకారాన్ని, అధిపత్యాన్ని సహించలేరు. ఎన్ని వజ్రాలు ఉన్నా.. కోహినూరు వజ్రం ప్రత్యేకం. అలాగే ఎందరు కవులు ఉన్నా.. డా.అందెశ్రీ ప్రత్యేకం"అని సీఎం అన్నారు. కార్యక్రమంలో మంత్రులు అడ్లూరి లక్ష్మణ్, పొన్నం ప్రభాకర్, దామోదర రాజనర్సింహ, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, ఎమ్మెల్సీ గోరటి వెంకన్న, ఆచార్య కోదండరాం, మాజీ ఎంపీ వి.హనుమంతరావు పలువురు కవులు, గాయకులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్లపై జీవో



2లో..

## ఏపీలో మరో 11 కార్పొరేషన్లకు ఛైర్మన్ల నియామకం



2లో..

## జల వనరులపై జగన్‌ది కపట ప్రేమ: మంత్రి నిమ్మల రామానాయుడు

- కృష్ణా ట్రైబ్యునల్ ఎదుట ప్రభుత్వ వాదనలపై జగన్ మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని ఏపీ జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు.
- ఐదేళ్లపాటు ప్రజలు అధికారం ఇచ్చినప్పుడు ఆయన ఎక్కడ నిద్రపోయారని ప్రశ్నించారు.


2లో..

## భారీ భూ కుంభకోణంపై

**భాజపా ఎందుకు స్పందించటం లేదు: హరీశ్‌రావు**

- పారిశ్రామిక అవసరాల కోసం 50-60 ఏళ్ల కిందట కేటాయించిన భూములను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టే కుట్ర జరుగుతోందని మాజీ మంత్రి, భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపించారు.





- హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.

2లో..

## ఓఆర్ఆర్‌పై దారుణం..

**దైవదర్శనానికి వెళ్తూ మృత్యు ఒడికి**



2లో

## కుప్పంలో నారా భువనేశ్వరి పర్యటన.. గ్రామస్థులతో ముఖాముఖి



- కుప్పం గ్రామీణం: చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గ పర్యటనకు విచ్చేసిన సీఎం చంద్రబాబు సతీమణి, ఎన్టీఆర్ ట్రస్టు ట్రస్టీ నారా భువనేశ్వరి శనివారం కుప్పం మండలంలో విస్తృతంగా పర్యటించారు.
- పెద్దవంకలోని చెక్ డ్యామ్‌లో బోటులో ప్రయాణించి శ్రీ కనకనాశమ్మ ఆలయానికి చేరుకున్నారు.
- అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో కాసేపు తమిళంలో మాట్లాడి అందరినీ ఆకట్టుకున్నారు.

2లో..

## ఉప ఎన్నికలు వస్తే.. మళ్లీ పోటీ చేస్తా: కడియం శ్రీహరి

హనుమకొండ: ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై ఈ నెల 23వ తేదీలోపు సమాధానం ఇవ్వాలని స్పీకర్ నోటీసు ఇచ్చినట్లు ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు.



2లో..

# సంపాదకీయం

## ప్రమాదంలో ప్రజాస్వామ్య శ్వాసకోశాలు

మీరు ఆ ప్రసంగాన్ని వింటే ఆ మాటలు బాల్‌గంగాధర్ తిలక్‌వో, జవహర్‌లాల్ నెహ్రూవో, జయప్రకాశ్ నారాయణ్‌వో లేదా నెల్సన్ మండేలావో అయివుండొచ్చని భావిస్తారు. అయితే మీరు పొరపడ్డారు. ఆ వక్త సాక్షాత్తు గౌరవనీయ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ.

ఆ ప్రసంగం విలేఖర్లకు వీనుల విందుగా ఉంటుందేమో?! గత పదకొండు సంవత్సరాలుగా విలేఖర్ల సమావేశంలో పాల్గొనేలా ప్రధానమంత్రిని అంగీకరింప చేసేందుకు వారు చేయని ప్రయత్నం లేదు కదా. విఫల మనోరథులు అయిన పాత్రికేయులు ఎట్టకేలకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వెలువరించిన ఆ ప్రసంగాన్ని విని సహజంగానే ఆనందభరితులయివుంటారు. ప్రత్యక్ష ప్రసారమయ్యే పత్రికా గోష్ఠిలో విలేఖర్లు అడిగే ప్రశ్నలకు సమాధానమివ్వకూడదన్న తన దృఢ సంకల్పాన్ని ప్రధానమంత్రి ఎట్టకేలకు సడలించుకున్నారేమోనన్న ఆశాభావం సైతం వారి మనస్సుల్లో తటిల్లమని ఉంటుంది. తాము ఇక నిరంతరం జాగ్రత్తగా ఉండవలసిన అవసరం లేదని, తమ అభిప్రాయాలను 'ఒక వైపు' లేదా 'మరో వైపు' అనే పదబంధాలతో వివరిస్తూ సమతుల్య సంపాదకీయాలు రాయవచ్చనే భరోసాను సంపాదకీయ రచయితలకు ప్రధానమంత్రి ప్రసంగం కలిగిస్తున్నది. ఆయన మాటలు వ్యంగ్య చిత్రకారులకు కూడా ఎనలేని ఉత్సాహాన్ని కలిగిస్తాయి. 'ఎవరినీ వదలవద్దు, ప్రధానమంత్రిని సైతం విడిచి పెట్టవద్దు' అన్న వివేకవంతమైన మాటలను గుర్తు చేసుకుంటూ కార్టూనిస్టులు తమ పెన్సిళ్లకు పదునుపెడతారు. అవి జాలువార్చిన గీతలు, వ్యాఖ్యలు ప్రజలు తమ పాలకుల అవివేకానికి, అధికార ఔద్ధత్యానికి పగలబడి నవ్వుకునేలా చేస్తాయి. 'పాఠక మహాశయా, నన్ను క్షమించు నేను ఏమి చేస్తున్నానో నాకు తెలుసు' అన్న ప్రార్థనతో సమాజ యథార్థాలను ఎత్తిచూపిన వార్తలు, వార్తా వ్యాఖ్యలు అనేకాన్ని చెత్తబుట్ట పాలు జేసిన ఎడిటర్లకు ఆ మాటలు తమ అసలు విధ్యుక్త ధర్మ నిర్వహణకు ప్రోత్సాహకరమైన పిలుపు అవుతాయి. నరేంద్ర మోదీ మాటలు నిజంగా చాలా స్ఫూర్తిదాయకంగా ఉన్నాయి, సందేహం లేదు. రామ్‌నాథ్ గోయెంకా (1904%–%1991) ఔదలదాల్చిన ఆదర్శం సాహసోపేత పాత్రికేయం (%జీశీబతీఝశ్రీఱంఎ శీట జశీబతీఝస్త్రవ%). ఆ ఆదర్శమే ఆయన నెలకొల్పిన వార్తపత్రికకు మార్గదర్శక ధర్మసూత్రమయింది. ప్రతి రోజూ ఆ పత్రిక మాస్ట్ హెడ్‌లో భాగంగా ఉంటోంది. రామ్‌నాథ్ గోయెంకాను కొనియాడుతూ ప్రధాన మంత్రి ఇలా ఉద్ఘాటించారు: 'రామ్‌నాథ్ గోయెంకా బ్రిటిష్ పాలకుల నిరంకుశత్వానికి వ్యతిరేకంగా దృఢవైఖరితో వ్యవహరించారు. బ్రిటిష్ వారి ఆదేశాలను పాటించడం కంటే తన పత్రికను మూసివేసేందుకే ప్రాధాన్యమిస్తానని ఆయన ఒక సంపాదకీయంలో స్పష్టం చేశారు. అదే విధంగా, మన దేశాన్ని ఎమర్జెన్సీ రూపంలో దేశాన్ని బానిసత్వ అంధకారంలోకి నెట్టివేసినప్పుడు కూడా రామ్‌నాథ్ గోయెంకా నాటి పాలకులపై రాజీలేని పోరాటం చేశారు. ఎమర్జెన్సీ విధించి యాభై సంవత్సరాలు అయిన సందర్భంగా ఈ ఏడాది జూన్‌లో దేశ ప్రజలు అందరూ ఆ చీకటి రోజులు గుర్తు చేసుకున్నారు'.

బాగా చెప్పారు. అయితే నేటి పత్రికా రంగంలో ఉన్న వాస్తవ పరిస్థితులు ఏమిటి? భారతదేశ ప్రముఖ వార్తా పత్రికలు భారత స్వాతంత్ర్య పోరాటంలో ప్రభవించినవే. ఆ మహోన్నత పోరాట లక్ష్యాలు, ఆదర్శాలతో స్ఫూర్తి పొందినవే. పత్రికారంగం పరిస్థితులకు అద్దం పట్టే గోది మీడియా (ప్రభుత్వ పక్షపాతంతో వ్యవహరించే పత్రికలు, ఛానెల్స్) అనే పదాన్ని సృష్టించవలసిన అవసరం 78 ఏళ్ల స్వతంత్ర భారతదేశం కల్పిస్తుందని నాటి త్యాగధనుల తరం ఊహించి ఉండదు. అసంఖ్యాక పాఠకులు, వీక్షకులు చదవడానికి, చూడడానికి తిరస్కరిస్తున్నప్పటికీ అనేక వార్తా పత్రికలు, టీవీ ఛానెల్స్ ప్రభుత్వ అండదండల పుణ్యమా అని ఇంకా పచ్చగా వర్ధిల్లుతున్నాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన ప్రసంగంలో ఇంకా ఇలా అన్నారు: 'రామ్‌నాథ్ గోయెంకా సదా సత్యం పక్షాన నిలబడ్డారు. తనను వ్యతిరేకిస్తున్నవారు ఎంత శక్తిమంతులు అయినప్పటికీ తన విధ్యుక్త ధర్మ నిర్వహణకే ఆయన అధిక ప్రాధాన్యమిచ్చారు'. పత్రికా వార్తలు ఒకప్పుడు ప్రజాసమస్యల పరిష్కారానికి దోహదం చేసేవిగా ఉండేవి. ఇప్పుడు భిన్నమైన వార్తలు పత్రికల గురించి వినవస్తున్నాయి. ఉదాహరణకు ఒక ఎడిటర్ గురించి వినవచ్చిన వార్తను చూడండి: తాను పనిచేస్తున్న పత్రిక యాజమాన్యంతో ఆయన కుదుర్చుకున్న కాంట్రాక్టు ముగిసేందుకు ఇంకా చాలా కాలం ఉంది. అయితే ఒక రోజున ఉన్న పాటుగా ఆయనకు మిగతా కాంట్రాక్టు కాలపు వేతన భత్యాల మొత్తానికి సంబంధించిన చెక్ అందింది. అదే రోజు సాయంత్రానికి బాధ్యతలను కొత్త ఎడిటర్‌కు అప్పగించి ఇంటికి వెళ్లిపోవాలని యాజమాన్యం నుంచి ఆదేశమూ జారీ అయింది. ఒక టీవీ యాంకర్‌కు విశేష వీక్షకాదరణ ఉన్నది. ఆయన పనిచేస్తున్న టీవీ ఛానెల్ యాజమాన్యం మారింది, ఆ యాంకర్‌ను ఆ సంస్థ నుంచి పంపించివేశారు. ఈ ఉదంతాన్ని అర్ధరాత్రి తిరుగుబాటుగా మీడియా వర్గాలలో చెప్పుకున్నారు. ఇంకా ఎంతోమంది ప్రముఖ పాత్రికేయులకు అంతకంటే దిగ్భ్రాంతికరమైన అనుభవాలు ఎదురయ్యాయి. గత పది సంవత్సరాలలో ప్రఖ్యాత పాత్రికేయులు ఎందరో తమ ఉద్యోగాన్ని కోల్పోయారు. ఇప్పటికీ వారిలో చాలామంది ఉద్యోగాన్వేషణలోనే ఉన్నారు!

కొద్ది రోజుల క్రితం న్యూఢిల్లీలోని ప్రెస్ క్లబ్ ఆఫ్ ఇండియాలో జరిగిన ఒక సమావేశం గురించి యశ్వంత్ సిన్హా ఒక ఆసక్తికరమైన విషయాన్ని చెప్పారు. ప్రెస్ క్లబ్ ఆహ్వానంపై సిన్హా అక్కడకు వెళ్లి ఒక ప్రసంగాన్ని వెలువరించారు. ప్రసంగం అనంతరం పాత్రికేయులతో ఆయన పిచ్చా పాటీ చేశారు. ఆ సందర్భంగా ఆయన తాను అప్పుడప్పుడు చేస్తున్న ప్రకటనల గురించి ఎలాంటి వార్తలు రావడం లేదని మృదువుగా మందలించారు. ఆయన మాటతో ప్రతి ఒక్కరూ మౌనం వహించారు. చివరకు ఒక యువ పాత్రికేయుడు ఇలా అన్నాడు: 'యశ్వంత్ సిన్హా గారూ, మీ ప్రకటనలపై నేను వార్తలు రాస్తాను. నేను గనుక ఉద్యోగాన్ని కోల్పోతే, నాకు మరెక్కడైనా ఒక ఉద్యోగాన్ని ఇప్పించగలరా?'. యశ్వంత్ సిన్హా దిగ్భ్రాంతి చెందారు.. తేరుకొని మెల్లగా ఆ పాత్రికేయుడుతో ఇలా అన్నారు: 'మీరు మీ ఉద్యోగాన్ని కాపాడుకోండి'.

నేను ఒక సాయంత్రం ఒక చిన్న రెస్టారెంట్‌కు పాత్రికేయ మిత్రుడు ఒకరితో కలిసి డిన్నర్‌కు వెళ్లాను. మేము విందులో ఉండగా రాత్రి పదిగంటల సమయంలో ఆ పాత్రికేయుడికి అతని కార్యాలయం నుంచి ఫోన్ కాల్ వచ్చింది. తక్షణమే ఇంటికి వెళ్లాలని, అక్కడ ఒబి వ్యాన్ వేచి ఉన్నదని, ముందుగా సిద్ధం చేసి ఉన్న ఒక ప్రకటనను చదవాలనేది ఆయనకు అప్పగించిన పని. ఈ సందేశమందిన వెన్వెంటనే నా పాత్రికేయ మిత్రుడు ఇంటికి వెళ్లేందుకు సిద్ధమయ్యాడు. 'ఇప్పటికే గృహానికి చేరిన మరో విలేఖరికి ఆ బాధ్యత అప్పగించండి అని మీ బాస్‌కు చెప్పవచ్చు కదా' అని నేను అన్నాను. 'నా తల్లిదండ్రులు వృద్ధులు. నా పై ఆధారపడి ఉన్నారు. పైగా నేను చెల్లించవలసిన రుణాలు కూడా ఉన్నాయి' అంటూ నా మిత్రుడు విధి నిర్వహణకు వెళ్లిపోయాడు. కొంతమంది పాత్రికేయులు అత్యాశాపరులు. వారే వృత్తి జీవితంలో వృద్ధి చెందుతూవుంటారు. ఈ అత్యాశాపరులు విచిత్రమైన వార్తలు సృష్టిస్తారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో భారతీయ నావికాదళ యుద్ధ నౌకలు కరాచీని దిగ్బంధం చేశాయని, భారత సైనిక దళాలు కరాచీ నగరంలో ప్రవేశించేందుకు సంసిద్ధంగా ఉన్నాయనే వార్తలను ప్రసారం చేయడం ఇందుకు ఓ ఉదాహరణ. యశ్వంత్ సిన్హా, నేను చెప్పిన ఉదంతాలు, ఇంకా మీరు విన్నవీ పత్రికారంగంలో ఎల్లెడలా పరివ్యాప్తమై ఉన్న భయోత్పాత పరిస్థితులను వెల్లడిస్తున్నాయి. విశ్వసనీయమైన వ్యక్తులు నాకు చెప్పిన, నేను స్వయంగా తెలుసుకున్న కొన్ని విషయాలను వెల్లడిస్తాను: అగోచర సెన్సార్ అనుక్షణమూ పనిచేస్తూ ఉన్నదిబీ ప్రధాన వార్తాపత్రికలు, టీవీ ఛానెల్స్ అన్నీ 24x7 పర్యవేక్షణలో ఉన్నాయిబీ ఎడిటర్లకు ఫోన్ కాల్స్ వెళ్లుతున్నాయిబీ ఏవి ప్రచురించాలో, ఏవి ప్రచురించకూడదో సలహాలు లేదా సలహాపూర్వక సూచనలు ఇవ్వడం జరుగుతోందిబీ పాటించని వారికి సమస్యలు, ఇబ్బందులు తప్పడం లేదు. ఇదీ మీడియా పరిస్థితి, నన్ను నమ్మండి.

## గ్రామ పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్లపై జీవో

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: గ్రామ పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్లపై ప్రభుత్వం జీవో విడుదలు చేసింది. సర్పంచి, వార్డు సభ్యుల రిజర్వేషన్ల విధివిధానాలు ఖరారు చేస్తూ జీవో ఇచ్చింది. రిజర్వేషన్లు 50 శాతం మించకుండా మార్గదర్శకాలు జారీ చేసింది.

కులగణన ఆధారంగా వార్డు సభ్యుల ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు కల్పిస్తున్నారు. కులగణన ఆధారంగా బీసీలకు సర్పంచ్ పదవుల్లో రిజర్వేషన్లు ఇస్తున్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం ఎస్సీ, ఎస్టీలకు సర్పంచ్ పదవుల్లో రిజర్వేషన్లు కల్పిస్తున్నారు. సర్పంచ్ పదవులకు రిజర్వేషన్లను ఆర్డీవోలు ఖరారు చేయనున్నారు. వార్డు సభ్యుల రిజర్వేషన్లను ఎంపీడీవోలు ఖరారు చేయనున్నారు. రాజకీయ పార్టీల సమక్షంలో లాటరీ ద్వారా మహిళా రిజర్వేషన్లు ఖరారు చేయనున్నారు.

## ఏపీలో మరో 11 కార్పొరేషన్లకు ఛైర్మన్ల నియాకం

మొదటి పేజీ తరువాయి

అమరావతి: ఏపీలో మరో 11 కార్పొరేషన్లకు రాష్ట్ర ప్రభుత్వం ఛైర్మన్లను నియమించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు.
పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా కల్యాణం శివశ్రీనివాసరావు
ఏపీ స్టేట్ అడ్వైజరీ బోర్డ్ ఆన్ చైల్డ్ లేబర్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా సత్యనారాయణ రాజు
ఏపీ అఫిషియల్ లాంగ్వేజ్ కమిషన్ ఛైర్మన్‌గా విక్రమ్
ఉర్దూ అకాడమీ కార్పొరేషన్ ఛైర్మన్‌గా మౌలానా షిబిలీ
ఫిషర్‌మెన్ కో–ఆపరేటివ్ సొసైటీ ఫెడరేషన్ ఛైర్మన్‌గా రామ్‌ప్రసాద్
పల్నాడు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఛైర్మన్‌గా మధుబాబు
స్టేట్ రెడ్డిక వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ సొసైటీ ఛైర్మన్‌గా శంకర్‌రెడ్డి
కుర్ని, కరికాలభక్తుల వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా మిన్నప్ప
స్టేట్ షేక్, షేక్ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ సొసైటీ ఛైర్మన్‌గా ముక్తియార్
భట్రాజ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా వెంకటేశ్వరరాజు
పెరిక వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ సొసైటీ ఛైర్మన్‌గా వీరభద్రరావు నియమితులయ్యారు.

## ఉప ఎన్నికలు వస్తే.. మళ్లీ పోటీ చేస్తా: కడియం శ్రీహరి

మొదటి పేజీ తరువాయి

ఈ నోటీసులపై మరింత సమయం కావాలని స్పీకర్‌ను కోరినట్లు పేర్కొన్నారు. దీనిపై ఆయన సానుకూలంగా స్పందించినట్లు చెప్పారు. స్పీకర్ ఇచ్చిన సమయంలోగా వివరణ ఇస్తానని వెల్లడించారు. స్పీకర్ నిర్ణయానికి కట్టుబడి ఉంటానని చెప్పారు. "నియోజకవర్గ అభివృద్ధి కోసమే కాంగ్రెస్‌తో కలిసి పనిచేస్తున్నాను. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గానికి పెద్దఎత్తున అభివృద్ధి ఫలాలు అందుతున్నాయి. ప్రతి గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాను. కడియం శ్రీహరి భయపడడు. ఉప ఎన్నికలు వచ్చిన పక్షంలో కచ్చితంగా మళ్లీ పోటీ చేస్తా. ప్రజలు ఆశీర్వదిస్తారన్న నమ్మకం నాకు ఉంది" అని కడియం అన్నారు.

## జల వనరులపై జగన్‌ది కపట ప్రేమ: మంత్రి నిమ్మల రామానాయుడు

మొదటి పేజీ తరువాయి

పాలకొల్లు: కృష్ణా ట్రైబ్యునల్ ఎదుట ప్రభుత్వ వాదనలపై జగన్ మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని ఏపీ జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు. ఐదేళ్లపాటు ప్రజలు అధికారం ఇచ్చినప్పుడు ఆయన ఎక్కడ నిద్రపోయారని ప్రశ్నించారు. జలవనరులపై ఇప్పుడు ప్రదర్శిస్తున్న కపట ప్రేమ అధికారంలో ఉన్నప్పుడు ఏమైందని మండిపడ్డారు. 2014లో రాష్ట్ర విభజన తర్వాత ఏపీ వాటాగా 512 టీఎంసీలు, తెలంగాణ వాటాగా 299 టీఎంసీలు వాడుకునే విధంగా రాష్ట్ర ప్రయోజనాలను కాపాడింది చంద్రబాబేనని గుర్తు చేశారు.

"2020లో అక్టోబర్‌లో అపెక్స్ కౌన్సిల్ సమావేశం జరిగింది. ఏపీ ప్రాజెక్టుల నీటి వాడకంపై పునఃసమీక్ష చేయాలని అప్పటి తెలంగాణ సీఎం కేసీఆర్ కోరారు. ఆ భేటీలో జగన్ మౌనంగా ఉండి రాష్ట్రానికి అన్యాయం చేశారు. కృష్ణా జలాల ట్రైబ్యునల్–2 గెజిట్ నోటిఫికేషన్ 2023లో విడుదలైంది. అంటే అపెక్స్ కౌన్సిల్ భేటీలో తీసుకున్న నిర్ణయం ఆమోదానికి మూడేళ్లు పట్టింది. భేటీ తర్వాత మూడేళ్లపాటు జగన్ పట్టించుకోలేదు. గెజిట్ నోటిఫికేషన్‌కు ముందే సుప్రీం కోర్టులో జగన్ ఎందుకు రిట్ పిటిషన్ దాఖలు చేయలేదు?

2023 అక్టోబర్ 6న గెజిట్ నోటిఫికేషన్ వచ్చిన రోజునే ప్రధానిని కలిసి రాష్ట్ర ప్రయోజనాలకు భంగం వాటిల్లుతోందని ఎందుకు అభ్యంతరం చెప్పలేదు? 2014–19 మధ్య కాలంలో రాయలసీమకు రూ.12 వేల కోట్లు ఖర్చు పెడితే.. 2019–24 మధ్య కాలంలో కేవలం 2వేల కోట్లు మాత్రమే ఖర్చు పెట్టి జగన్ దగా చేశారు. 5 ఏళ్లలో చేయలేని హంద్రీనీవా పనులకోసం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే రూ.3860 కోట్లు ఖర్చు చేసింది. మండు వేసవిలోనూ రాయలసీమలోని జలాశయాలు జలకళతో ఉండటం చంద్రబాబు కృషికి నిదర్శనం" అని రామానాయుడు అన్నారు.

## ఓఆర్‌ఆర్‌పై దారుణం.. దైవదర్శనానికి వెళ్తూ మృత్యు ఒడికి

మొదటి పేజీ తరువాయి

శంషాబాద్: దైవ దర్శనానికి బయలుదేరిన ఓ వ్యక్తిని మృత్యువు కబళించింది. ఈ హృదయ విదారక ఘటన శంషాబాద్ మున్సిపల్ పరిధి పెద్దగోల్కొండ సమీపంలో శనివారం చోటుచేసుకుంది. శంషాబాద్ ఇన్‌స్పెక్టర్ నరేందర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మెదక్‌కు చెందిన కాముని భరత్ (26) అవివాహితుడు. తన కారులో ముగ్గురు బంధువులను తీసుకొని కొల్లాపూర్‌నకు దైవ దర్శనానికి ఓఆర్‌ఆర్ మీదుగా బయలుదేరాడు. పెద్దగోల్కొండ ఎగ్జిట్ సమీపంలో వెనుక నుంచి వేగంగా వచ్చిన ట్రక్కు కారును ఢీకొట్టి వెళ్లిపోయింది. రోడ్డు మధ్యలో ఆగిన కారును పక్కన తీసేందుకు ముగ్గురు నెడుతుండగా భరత్ స్టీరింగ్ తిప్పుతున్నాడు. ఈక్రమంలో మరో ట్రక్కు వేగంగా ఢీకొట్టి వెళ్లింది. తీవ్రంగా గాయపడిన భరత్ అక్కడికక్కడే మృతి చెందాడు. మిగతా ముగ్గురికి తృటిలో ప్రమాదం తప్పింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

## కుప్పంలో నారా భువనేశ్వరి పర్యటన.. గ్రామస్థులతో ముఖాముఖి

మొదటి పేజీ తరువాయి

కుప్పం గ్రామీణం: చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గ పర్యటనకు విచ్చేసిన సీఎం చంద్రబాబు సతీమణి, ఎన్టీఆర్ ట్రస్టు ట్రస్టీ నారా భువనేశ్వరి శనివారం కుప్పం మండలంలో విస్తృతంగా పర్యటించారు. పెద్దవంకలోని చెక్ డ్యామ్‌లో బోటులో ప్రయాణించి శ్రీ కనకనాశమ్మ ఆలయానికి చేరుకున్నారు. అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో కాసేపు తమిళంలో మాట్లాడి అందరినీ ఆకట్టుకున్నారు. అనంతరం నాయనూరు, దాసేగౌనూరు గ్రామాల్లో ఏర్పాటు చేసిన సమావేశాల్లో పాల్గొని కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు.. కుప్పం అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు చేస్తున్న కృషిని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, కడా పీడీ వికాస్ మర్మత్, తెదేపా మండల అధ్యక్షుడు రాజగోపాల్‌తో పాటు పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జీ-20 సమ్మిట్‌లో.. 'మెలోడీ' మూమెంట్

మొదటి పేజీ తరువాయి

భారత్, ఇటలీ ప్రధానులు నరేంద్రమోదీ, జార్జియా మెలోనీ మంచి స్నేహితులు . అంతర్జాతీయ వేదికలపై వారిద్దరూ కలుసుకొన్నప్పుడు ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకుంటుంటారు. ఆయా సందర్భాలకు సంబంధించిన దృశ్యాలు 'మెలోడీ ' పేరుతో నెట్టింట తెగ వైరల్ అవుతుంటాయి. దక్షిణాఫ్రికాలోని జొహన్నెస్‌బర్గ్‌లో శనివారం జరిగిన జీ20 దేశాల 20వ శిఖరాగ్ర సదస్సు కు ప్రపంచ దేశాల అధినేతలు హాజరయ్యారు. సమావేశంలో పాల్గొనడానికి ముందు మోదీ, మెలోని ఎదురుపడడంతో వారు చిరనవ్వులు చిందిస్తూ.. ఆత్మీయంగా పలకరించుకున్నారు. దీనికి సంబంధించిన దృశ్యాలు మరోసారి సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. 2023 డిసెంబరులో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లోని దుబాయ్ వేదికగా జరిగిన 'కాప్28' సదస్సు సందర్భంగా మొదటిసారి మోదీ, మెలోనీ సెల్ఫీ వైరల్ అయిన సంగతి తెలిసిందే. మోదీతో తీసుకున్న స్వీయ చిత్రాన్ని మెలోనీ ఎక్స్‌లో షేర్ చేశారు. దానికి మెలోడీ (ఇద్దరి పేర్లలోని అక్షరాలు కలిసేలా) అనే హ్యాష్‌ట్యాగ్‌ను జతచేశారు. అప్పటి నుంచి ఈ Melodi పదం ట్రెండ్ అయ్యింది. గతేడాది ఇటలీలో జరిగిన సదస్సులోనూ మెలోని మోదీతో తీసుకున్న సెల్ఫీని షేర్ చేశారు.

దేశానికి ఎంత చేయగలనో అంతా చేశా

సదస్సుకు ముందు దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రమఫోసా చేతులు జోడించి మోదీకి నమస్కరిస్తూ.. స్వాగతం పలికారు. జీ7 సదస్సు లో భాగంగా ప్రధాని మోదీ వరుస ద్వైపాక్షిక భేటీలతో బిజీబిజీగా గడిపారు. చైనా, ఇటలీ, బ్రిటన్, ఫ్రాన్స్, కెనడా, జర్మనీ, జపాన్, ఆస్ట్రేలియా సహా పలు దేశాల అధినేతలతో విడివిడిగా సమావేశమయ్యారు. మోదీ ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్‌తో రక్షణ, అణు ఇంధనం సహా పలు రంగాల్లో పరస్పర సహకారం పెంపుపై చర్చించినట్లు విదేశాంగ శాఖ వెల్లడించింది.

## సీఎం మార్పు వార్తలు..

### వారిని కలిసేందుకే జైలుకెళ్లిన డీకే: కేంద్రమంత్రి

మొదటి పేజీ తరువాయి

బెంగళూరు: కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పుపై జోరుగా ఊహాగానాలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి , డిప్యూటి సీఎం డీకే శివకుమార్ పై తీవ్ర ఆరోపణలు చేశారు. డీకే, సిద్ధరామయ్య ఇద్దరూ తమ బలాలను నిరూపించుకోవడానికి ఎమ్మెల్యేలను కొనుగోలు చేయడంలో మునిగిపోయారని అన్నారు. అందులో భాగంగానే డీకే శుక్రవారం బెంగళూరు సెంట్రల్ జైలుకు వెళ్లి.. అక్కడున్న కాంగ్రెస్ ఎమ్మెల్యేలు వినయ్ కులకర్ణి, వీరేంద్ర పప్పీని కలిశారన్నారు. సీఎం పీఠం దక్కాలంటే ఎమ్మెల్యేల మద్దతు ఉండాలి కాబట్టి.. ఇన్ని రోజులు వారిని కలవని ఉపముఖ్యమంత్రి ఇప్పుడు జైలుకెళ్లి మరీ పలకరించారని జోషి అన్నారు.

"ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను రాజీనామా చేయాలని అడిగినప్పుడల్లా ఆయన ఎమ్మెల్యేలలో ఎంత మద్దతుందని శివకుమార్‌ను అడుగుతున్నారు. సీఎం పదవికి ఓటు వేసే సందర్భంలో ఎమ్మెల్యేల మద్దతు ఉపయోగపడుతుంది. అందుకే డీకే ఎక్కువమంది ఎమ్మెల్యేల మద్దతు కూడగట్టుకునే ప్రయత్నాలలో బిజీగా ఉన్నారు" అని ప్రహ్లాద్ జోషి అన్నారు. ఆయన మాటలపై శివకుమార్ మద్దతుదారు, కాంగ్రెస్ ఎమ్మెల్యే హెచ్.సి. బాలకృష్ణ స్పందిస్తూ..డీకేకు తన సొంత బలం, సామర్థ్యాలు ఉన్నాయన్నారు.

'ప్రజాస్వామ్యం అంటే ఇలా పనిచేయాలి'.. శశి థరూర్ ఆసక్తికర పోస్ట్

తనకున్న మద్దతును దిల్లీలో ప్రదర్శించడం లేదా గొడవలు సృష్టించడం వంటి అవసరం శివకుమార్‌కు లేదని.. ముఖ్యమంత్రి విషయంలో పార్టీ హైకమాండ్ నిర్ణయం తీసుకుంటుందని ఎమ్మెల్యే బాలకృష్ణ పేర్కొన్నారు. సీఎం పదవి కోసం ఆయన ఏ ఎమ్మెల్యేనూ మద్దతు అడగలేదన్నారు. కాగా ఓ కార్యక్రమంలో పాల్గొనడానికి శుక్రవారం బెంగళూరులో వచ్చిన కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే రాష్ట్ర రాజధానిలోనే ఉన్నారు. నేడు ఆయన సిద్ధరామయ్య, శివకుమార్‌లతో భేటీ కానున్నట్లు తెలుస్తోంది.

## భారీ భూ కుంభకోణంపై

### భాజపా ఎందుకు స్పందించటం లేదు: హరీశ్‌రావు

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: పారిశ్రామిక అవసరాల కోసం 50–60 ఏళ్ల కిందట కేటాయించిన భూములను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టే కుట్ర జరుగుతోందని మాజీ మంత్రి, భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపించారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.

" భారత రాష్ట్ర సమితి ప్రభుత్వ హయాంలో.. అజామాబాద్ పారిశ్రామిక భూములను క్రమబద్ధీకరించినప్పుడు.. ఎస్‌ఆర్‌ఓ రేట్ల కంటే 100% నుంచి 200% అధికంగా వసూలు చేయాలని ఒక చట్టం చేశాం. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం 30 శాతానికే అప్పగించాలని చూస్తోంది. 7 రోజుల్లో దరఖాస్తులు? 7 రోజుల్లో ఆమోదాలు? 45 రోజుల్లో పూర్తి క్రమబద్ధీకరణ? ఎవరికి లాభం చేకూర్చడానికి ఈ వేగవంతమైన ప్రక్రియ? రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు తీరని నష్టం చేస్తున్నారు. రూ.5లక్షల కోట్లు రావాల్సిన భూములకు కేవలం రూ.5వేల కోట్లు మాత్రమే ఎలా వస్తాయి? రెండు సంవత్సరాల బడ్జెట్‌కు సరిపడా నిధులు వచ్చే నిర్ణయాన్ని ఏకపక్షంగా ఎలా తీసుకుంటారు.

మంత్రిమండలి, అసెంబ్లీలో చర్చించకుండా ఎలా నిర్ణయం తీసుకుంటారు? రూ.లక్షల కోట్ల విలువైన భూములను ఆగమేఘాల మీద ఎలా అప్పగిస్తారు? రెండు నెలల్లోనే ప్రక్రియ అంతా పూర్తి చేయటం వెనుక కుట్ర ఏమిటి? భూములను బహిరంగ మార్కెట్‌లో వేలం వేస్తే.. రూ.5లక్షల కోట్లు వస్తాయి. ప్రభుత్వ అవసరాలకు కూడా భూమి లేకుండా ఎలా విక్రయిస్తున్నారు. కాలుష్య కారక పరిశ్రమలను మాత్రమే ఓఆర్‌ఆర్ అవతలకు పంపించాలనేది పాలసీ. కానీ, ఈ ప్రభుత్వం గ్రీన్ ఇండస్ట్రీలను కూడా బయటికి పంపిస్తోంది. 9,290 ఎకరాల భూముల ద్వారా కాంగ్రెస్ నేతలు జేబులు నింపుకొంటున్నారు. పరిశ్రమల కోసం ఇచ్చిన భూములను మల్టీపర్పస్ అవసరాలకు ఎలా అనుమతిస్తారు. భారీ కుంభకోణంపై కేంద్రంలోని భాజపా ఎందుకు స్పందించటం లేదు" అని హరీశ్‌రావు ప్రశ్నించారు.

## కొత్త లేబర్ కోడ్‌ల ప్రభావం మాపై ఉండదు: జొమాటో, స్విగ్గీ

బెంగళూరు: కొత్త లేబర్ కోడ్‌ల అమలు వల్ల దీర్ఘకాలంలో తమ వ్యాపారాలపై ఎలాంటి ప్రతికూల ప్రభావం ఉండదని ఫుడ్ డెలివరీ సంస్థలు జొమాటో, స్విగ్గీ ధీమా వ్యక్తం చేశాయి. తమ ఆర్థిక పనితీరు ఏమాత్రం దెబ్బతినే ప్రమాదం లేదని స్టాక్ ఎక్స్ఛేంజ్ ఫైలింగ్‌లో పేర్కొన్నాయి.

కొత్త లేబర్ కోడ్‌ల ప్రకారం.. గిగ్, ప్లాట్‌ఫాం వర్కర్ల సేవలను ఉపయోగించుకున్న సంస్థలు వారికి పీఎఫ్, ఈఎస్‌ఐ, బీమా సామాజిక భద్రత పథకాలు అందించాల్సి ఉంటుంది. అలాగే వాళ్లకు ఆధార్ అనుసంధాన విశిష్ట గుర్తింపు సంఖ్య లభిస్తుంది. తద్వారా ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లినా సంక్షేమ పథకాలు, సేవలు పొందవచ్చు. అగ్రిగేటర్లు తమ వార్షిక టర్నోవర్‌లో 1–2%(కార్మికులకు చెల్లించే మొత్తంలో 5% వరకు) సామాజిక భద్రత నిధికి కేటాయించడం తప్పనిసరి. ఈ ప్రభావం జొమాటో, స్విగ్గీ, జెప్టో, అర్బన్ కంపెనీ, ఉబర్, ర్యాపిడో, అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ వంటి సంస్థలపై ఉంటుంది.

గిగ్, ప్లాట్‌ఫాం వర్కర్లకు బీమా ధీమా

కొత్త కోడ్‌ల వల్ల గిగ్ వర్కర్ల విషయంలో దేశవ్యాప్తంగా ఒకే విధమైన నియమ నిబంధనలు అమల్లోకి వస్తాయని జొమాటో తెలిపింది. దీని వల్ల తమ వ్యాపారాలు మరింత సులభం అవుతాయని ఆశాభావం వ్యక్తం చేసింది. దేశవ్యాప్తంగా కార్మికులందరికీ సామాజిక భద్రత, న్యాయం అందించేందుకు నాలుగు లేబర్ కోడ్‌లను కేంద్రం శుక్రవారం నుంచి అమల్లోకి తెచ్చిన విషయం తెలిసిందే. కార్మికులందరికీ కనీస వేతనాలు అమలు చేయడంతో పాటు సకాలంలో వేతనాలు చెల్లిస్తూ ఆర్థిక భద్రత కల్పించనున్నట్లు పేర్కొంది.

## తరచుగా జరుగుతున్న బస్సు ప్రమాదాలు

# నిబంధనలు పాటించని స్కూల్ బస్సులు

**జహీరాబాద్ తెలుగు వెలుగు ప్రతినిధి నవంబర్ 22 :**
కనీసం పట్టింపు లేని అధికారులు మొద్దు నిద్రలో ఉన్న మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ అగ్నిమాపక అధికారులు
పి. రాములు నేత జాగో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు దేశంలో రోజు ఎక్కడో ఒక దగ్గర బస్సులు ప్రమాదాన్నికి గురై అగ్నికి ఆహుతి అవుతున్నాయి అనేక ప్రమాదాలలో జనాలు విపరీతంగా గాయపడుతున్నారు అయినప్పటికీని జహీరాబాద్ ప్రైవేట్ పాఠశాల బస్సులలో చిన్నచిన్న పిల్లలు పాఠశాలకు వస్తూ ఉంటారు ఈ బస్సులు ప్రమాదానికి గురైతే ప్రమాదం నుండి బయటపడడానికి ప్రమాదాన్ని నివారించడానికి ఎలాంటి



వస్తువులు లేకుండానే బస్సులు నడుపుతున్నారు కనీసం గాయపడ్డ వారికి ఏవైనా మెడిసిన్లు పెట్టాలన్న కనీస మెడికల్ కిట్టు లేకుండా బస్సులు నడుపుతున్నారు ఇదంతా చూస్తున్న జహీరాబాద్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ మరియు అగ్నిమాపక శాఖ అధికారులు తమకేమీ పట్టదు అన్నట్లు వ్యవహరిస్తున్నారు వాస్తవానికి భవిష్యత్ తరాలు చిన్న పిల్లలు ఈ స్కూల్ బస్సులలో ప్రయాణిస్తున్నప్పుడు ఏవైనా ప్రమాదాలు జరిగి ప్రాణాలు ఆరోగ్యం కోల్పోతే ఏ అధికారి ఏ నాయకుడు కూడా వారి ప్రాణాలను ఆరోగ్యాలను తెచ్చి ఇవ్వలేరు కాబట్టి నిబంధనల ప్రకారం స్కూల్ బస్సులు నడుస్తున్నాయో లేదో ఇకనైనా స్కూల్ బస్సులను పరిశీలించి నిబంధనలకు విరుద్ధంగా ఉంటే అలాంటి బస్సులను సీజ్ చేయండి చాలా మటుకు బస్సులు నడిపే డ్రైవర్లు కనీస ఆయురారోగ్యంగా కనీస ఆయురారోగ్యంగా లేకుండా ఉంటున్నారు అదేవిధంగా పాన్ పరాగ్ లాంటి వి నములుతూ మత్తులో బస్సులు తోలుతున్నారు డ్రైవర్ల పరిస్థితులను కూడా గమనించాలి బస్సులలో కనీసం మెడికల్ కిట్ బాక్సులు ఒకటి ఏర్పాటు చేయించాలి బస్సుల ఫిట్నెస్ కూడా పూర్తిగా పరిశీలించాలి కొన్ని బస్సులకు ఎలాంటి ఇన్సూరెన్స్ కూడా లేకుండా తోలుతూ ఉన్నారు కనీసం ఏదైనా మంటలు ఏర్పడితే మంటలు ఆర్పడానికి ఉపయోగపడే వస్తువులు కూడా వీటన్నిటిని ఇకనైనా జహీరాబాద్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ మరియు అగ్నిమాపక అధికారులు పరిశీలించి ప్రైవేట్ స్కూల్ బస్సులలో పరిస్థితులు చక్కబెట్టి భవిష్యత్తులో ఏమైనా ప్రమాదాలు జరిగితే స్కూల్ పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని జహీరాబాద్ పట్టణ ప్రజల పక్షాన జాగో తెలంగాణ కోరుచున్నది కార్యక్రమంలో జాగో తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిజ్జా భాస్కర్ శాంత్ కుమార్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మహమ్మద్ ఇమ్రాన్ మాదినం శివప్రసాద్ ప్యార్ల దశరథ్ బి.బాలు మొదలగు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు

## బెగంపేట ప్రకాష్ నగర్ లోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంను సందర్శించిన బండి రమేష్....



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ, సైన్స్ టెక్నాలజీ శాఖల మంత్రి దామోదర్ రాజా నరసింహ ఆదేశాల మేరకు బండి రమేష్, డా. కోట నీలిమా ప్రకాశ్నగర్, బెగంపేట లోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంను సందర్శించారు.
దాదాపు 4200 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న ఈ దేవాలయం పునర్నిర్మాణం, అభివృద్ధి విషయాలపై సమావేశంలో చర్చలు జరిగాయి. దేవాలయ నిర్మాణాల సరైన అమరిక, కమ్యూనిటీ హాల్, షట్టర్లు నిర్మించడం ద్వారా దేవాలయాన్ని స్వయం సమృద్ధిగా మార్చే మార్గాలపై అభిప్రాయాలు పంచుకున్నారు.
దేవాలయ అభివృద్ధి సక్రమంగా, పారదర్శకంగా జరిగేలా కృషి చేస్తామనీ
సరైన ప్రణాళికతో దేవాలయం స్వయం సమృద్ధి సాధించి భక్తులకు మెరుగైన సేవలు అందిస్తుంది అన్నారు.
దేవాలయ పవిత్రత కాపాడుతూ అవసరమైన సదుపాయాలను అభివృద్ధి చేస్తామనీ
పునర్నిర్మాణ పనులు సాంస్కృతిక, ఆధ్యాత్మిక విలువలను కాపాడుతూ నిర్వహిస్తామనీ చెప్పారు.
ఈ సమావేశాన్ని సీనియర్ కాంగ్రెస్ నాయకుడు దేవాలయ దాత విశాల్ సుదామ్ నిర్వహించారు. ఈ సమావేశానికి చంద్రమోహన్, రమేష్, రామాదేవి, నర్సింగ్ రావు, వెంకట్ రావు, పర్వేజ్ ,అరుణ్, ఆలీ రాఘవ ,గణేష్ ,చిరంజీ, కృష్ణ , రాము ,లక్ష్మి, సునీత, మరియు దేవాలయానికి చెందిన అనేక మంది భక్తులు హాజరయ్యారు.

# నేరాల నియంత్రణకు సంక్షేమ సంఘాల సభ్యులు సహకరించాలి...

**- జగద్గిరిగుట్ట సీఐ వెంకటేశం...**

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
సంక్షేమ సంఘాల సభ్యుల సహకారంతో నేరాలను నియంత్రించి నిందితులను శిక్షించగలమని జగద్గిరిగుట్ట సీఐ వెంకటేశం తెలిపారు . కూకట్ పల్లి డివిజన్లోని పాపిరెడ్డి నగర్ లో గల శ్రీశ్రీశ్రీ వీరాంజనేయ శివాలయం ఆవరణలోని కమిటీ హాల్లో పాపిరెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఊట్ల చంద్రా రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి సిఐ వెంకటేశం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు ఉంటాయన్నారు . బస్తీలో చేపట్టే అక్రమ పార్కింగ్ల ద్వారా ఎవరికైనా అత్యవసర సమయాల్లో బయటకు వెళ్లాలంటే వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనడంతో పాటుగా ప్రమాదాలు చోటు



చేసుకునే ఆస్కారం ఉందన్నారు. అంబులెన్స్ ఇతర వాహనాలు సరైన సమయంలో చేరుకోలేక అనారోగ్యంతో బాధపడుతున్న వారు మృతి చెందిన సంఘటనలు చోటుచేసుకునే అవకాశం ఉందన్నారు. అదే విధంగా గంజాయి సేవించే యువతతో నేరాలు జరిగే ఆస్కారం ఉందన్నారు. గంజాయి విక్రయాలు వాడకాలను పూర్తిగా నిషేధించాలంటూ అవగాహన కల్పించారు. బస్తీల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా నేరాలను ఇట్టే నియంత్రించగలమన్నారు. బస్తీలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆటంకం కల్పిస్తూ ప్రజలను తికమక పెడుతూ అసత్య ఆరోపణలు చేసే వారిపై ఫిర్యాదు చేస్తే తప్పక చర్యలు తీసుకుంటామన్నారు . అనంతరం హనుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఐదు రూపాయలకే 20 లీటర్ల వాటర్ ప్లాంటును సీఐ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బస్తీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి , ప్రధాన కార్యదర్శి భగవంత రెడ్డి, కోశాధికారి నరసింహులు ముదిరాజ్, ఆలయ కమిటీ చైర్మన్ పి. ధర్మారావు ,అధ్యక్షులు ఆడెపు ప్రభాకర్, కె.వి.రాజు, రాపోలు తిరుపతిరెడ్డి , వనం ఆంజనేయులు, ఎం శ్రీనివాస్, ముత్యం వెంకట్ రెడ్డి, తడకల రాజిరెడ్డి, రామిరెడ్డి , సత్యనారాయణరెడ్డి, తాటి కిరణ్ , హనుమంత రెడ్డి , ప్రకాష్ , లక్ష్మమ్మ , మనక్క, సులోచన, శివ, యాదవ రెడ్డి , కనకయ్య, మహిళా నేతలు ,బస్తీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జగద్గిరిగుట్ట వైష్ణవి లో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
జగద్గిరిగుట్టలోని వైష్ణవి టెక్నో పాఠశాలలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. లైయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ నార్త్, మల్లారెడ్డి ఆసుపత్రి లు సంయుక్తంగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. లైయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ నార్త్ అధ్యక్షులు లయన్ బిర్రు ఆంజనేయులు, జోనల్ సభ్యులు లయన్ పాషాలు ముఖ్యఅతిథిలు గా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. జనరల్, గుండె, కంటి, దంత, మహిళ తదితర విభాగాలలో వైద్య పరీక్షలు చేశారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులతోపాటు వారి తల్లిదండ్రులకు వివిధ పరీక్షల నిర్వహించి అవసరమైన వారికి మందులను అందజేశారు. ఈ సందర్భంగా లైయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ నార్త్ అధ్యక్షులు లయన్ బిర్రు ఆంజనేయులు మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాలలో లైయన్స్ క్లబ్ ఎప్పుడు ముందుంటుందని తెలిపారు. వైష్ణవి పాఠశాల యాజమాన్యం ముందుకు వచ్చి వైద్య శిబిరాన్ని పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలతో పాటు, పేద విద్యార్థులకు ఆర్థిక చేయూత, ఆస్పత్రుల వద్ద నిరంతరాయంగా టిఫిన్ ఏర్పాటు లాంటి కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైష్ణవి పాఠశాల చైర్మన్ సిహెచ్ నరసింహులు గౌడ్, డైరెక్టర్ జి. బాలరాజు, పాఠశాల ప్రిన్సిపాల్ సాయిబాబా, లయన్స్ క్లబ్ ప్రతినిధులు కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# న్యూరో సమస్యతో చికిత్స పొందుతున్న కార్యకర్తను పరామర్శించిన జనసేన నేత ముమ్మారెడ్డి ప్రేమ కుమార్...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
కూకట్పల్లి కేపిహెచ్బీ రోడ్ నెంబర్%-%4 లో ఉన్న హైదరాబాద్ న్యూరో సెంటర్ హాస్పిటల్లో, గత కొన్ని నెలలుగా తీవ్రమైన నరాల బలహీనత సమస్యతో బాధపడుతున్న జనసేన కార్యకర్త సూర్యనారాయణని కూకట్పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ ప్రేమ కుమార్ శనివారం పరామర్శించారు. సూర్యనారాయణ ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి, ప్రస్తుతం జరుగుతున్న చికిత్స వివరాలు, అవసరమైన మెడికల్ టెస్ట్లు, మందులు, రికవరీ ప్రాసెస్ గురించి అడిగి



తెలుసుకున్నారు. ఆయనకు కావాల్సిన అన్ని వైద్య సాయం త్వరితగతిన అందేలా ఆసుపత్రి సిబ్బందికి సూచనలు చేశారు. అలాగే కార్యకర్త కుటుంబ సభ్యులను ధైర్యపరుస్తూ, పార్టీ తరఫున ఎల్లప్పుడూ వారి పక్కనే ఉంటామని, అవసరమైన సహాయాన్ని అందించేందుకు ముందుంటామని హామీ ఇచ్చారు. తరువాత సూర్యనారాయణతో కాసేపు మాట్లాడి, మానసికంగా ధైర్యం చెప్పి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, పార్టీ తరఫున పూర్తి మద్దతు ఉంటుందని ప్రేమ కుమార్ తెలిపారు.
జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్, కలిగినీడి ప్రసాద్, పోలేబోయిన శ్రీనివాస్, పులగం సుబ్బు తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

# ఆదిత్య నగర్ లో పి.నిరంజన్ రెడ్డి గురుస్వామి ఆధ్వర్యంలో మహా పడిపూజ కార్యక్రమం...

**- అఖిలభారత అయ్యప్ప సేవా సమితి అధ్యక్షులు అరుణ్ గురుస్వామి కరకములచే ప్రత్యేకపూజలు...**
**- ముఖ్యఅతిథిగా పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు గురుస్వామి...**

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
శేర్లింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ఆల్విన్ కాలనీ డివిజన్ ఆదిత్య నగర్ లో స్థానిక సంక్షేమ సంఘం అధ్యక్షులు పి నిరంజన్ రెడ్డి గురుస్వామి ఆధ్వర్యంలో శనివారం రాత్రి శ్రీ శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం వైభవంగా జరిగింది. అఖిలభారత అయ్యప్ప సేవా సమితి అధ్యక్షులు మాన్య శ్రీ అరుణ్ గురు స్వామి కరకములచే మహా పడిపూజ అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా



బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం కమిటీ చైర్మన్ వడ్డేపల్లి రాజేశ్వరరావు గురుస్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా గంగపుత్ర నర్సింగ్ రావు ఆధ్వర్యంలో అయ్యప్ప భజన కార్యక్రమం అట్టహాసంగా కొనసాగింది. పరిసర ప్రాంతాలకు చెందిన అయ్యప్ప స్వాములు పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొని అల్పాహారాన్ని స్వీకరించారు. మహా పడిపూజ



కార్యక్రమంలో బిజెపి నాయకులు అల్లూరి రామరాజు, అల్లిపురం గోపాలరావు, పి. లిఖిత్ కన్నస్వామి, ఆదిత్య నగర్ సంక్షేమ సంఘం నాయకులు, వివిధ పార్టీలకు చెందిన నేతలు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ఆడపడుచులకు అండ...



**- పిఎసి చైర్మన్ అరికెపూడి గాంధీ...**
కల్యాణ లక్ష్మి షాదిముబారక్ పథకం ద్వారా మంజూరైన 55 మంది లబ్ధిదారులకు యాభై ఐదు లక్షల ఆరు వేల మూడు వందల ఎనభై రూపాయల ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులకు పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ వివేకానంద నగర్ లోని క్యాంపు కార్యాలయంలో శనివారం అందజేశారు.
కూకట్పల్లి మండలం పరిధిలోని వివేకానంద నగర్, హైదర్ నగర్, ఆల్విన్ కాలనీ , కూకట్పల్లి (పార్ట్) డివిజన్ల పరిధిలోని పలువురికి కల్యాణ లక్ష్మి /షాదిముబారక్ పథకం ద్వారా మంజూరైన చెక్కులను కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్, నార్నె శ్రీనివాసరావుతో కలిసి లబ్ధిదారులకు అందజేశారు.
ఈ సందర్బంగా చైర్మన్ గాంధీ మాట్లాడుతూ పేదల సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని, పేదింటి ఆడ బిడ్డకు పెద్ద అన్న లాగా నిలుస్తారని ఎమ్మెల్యే గాంధీ కొనియాడారు. నిరుపేదల అడా బిడ్డల పెళ్లికి దేశంలో ఎక్కడా లేని విధంగా ,మానవతా దృక్పథంతో కల్యాణ లక్ష్మీ షాది ముబారక్ పథకం ప్రవేశపెట్టడం జరిగినదని ,అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, పేదింటి వారి ఇండ్ల లో సంతోషంతో ఆడ పిల్లల పెండ్లి జరగాలని సదుద్దేశంతో కల్యాణ లక్ష్మీ షాది ముబారక్ పథకం ఎంతగానోఉపయోగపడుతుంది నీ తెలియచేశారు.
ఈ కార్యక్రమంలో నాయకులు సంజీవ రెడ్డి, నాయి నేనీ చంద్రకాంత్ రావు, మారేళ్ల శ్రీనివాస్,శివరాజు గౌడ్,మోజేశ్, చిరుమర్తి రాజు, మున్నా, బసంత్ రాజు, గోపాల్, లింగం,సత్యనారాయణ,శ్రీనివాస్,మరియు లబ్ధిదారులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అభినందన పత్రం అందజేత

**యైటింక్లయిన్ కాలనీ తెలుగు వెలుగు**
రామగిరి మండలం , 8వ కాలనీలో భాస్కర్ రావునగర్ లో నివసించే బండారి శ్రీనివాస్(41) ఇటివల మరణించగా శ్రీనివాస్ నేత్రాలను సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేకరించడం జరిగిందని తెలిపారు. శనివారం వారి స్వగృహంలో స్పందన స్కూల్ ఓదెల అధ్యక్షతన సదాశయ ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు సాన రామకృష్ణారెడ్డి ప్రధాన కార్యదర్శి చౌడవరపు లింగమూర్తి, గౌరవ సలహాదారులు నూక రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించి ఘనంగా నివాళులర్పించారు. బంధుమిత్రులకు నేత్ర అవయవ శరీర దానాలపై అవగాహన కల్పించి నేత్రదాత ఆత్మశాంతికి మౌనం పాటించి ఘనంగా నివాళులు అర్పించడం జరిగిందన్నారు. కుటుంబ సభ్యులు భార్య స్వర్ణలత, తల్లి నాగమణి, కొడుకులు నాగ సుప్రీత్ ,శివ సాకేత్ , బావమరిది వోడ్నాల రాజేంద్ర ప్రసాద్ , వారి పెదనాన్న బండారి రాజ రాజ మౌళిలకు అభినందన పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజేంద్ర ప్రసాద్, శ్రీకాంత్ కుల బంధువులు పాల్గొని నేత్రదాతకు ఘనంగా నివాళులు అర్పించారు.విషాదంలో ఇద్దరు అంధులకు వెలుగులు ప్రసాదించడానికి నేత్రాలను దానం చేసిన కుటుంబ సభ్యులను సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, భీష్మాచారి, కే.ఎస్.వాసు, లగిశెట్టి చంద్రమౌళి, మారెల్లి రాజిరెడ్డి, మహిళా అధ్యక్షురాలు వెల్ది కవిత, అనంతరాములు అభినందించారు.



## అర్హులైన ప్రతి మహిళకు ఇందిరా మహిళా శక్తి చీరలు

**కామారెడ్డి తెలుగు వెలుగు**
అర్హులైన ప్రతి మహిళకు ఇందిరా మహిళా శక్తి చీరను అందజేస్తామని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మనోజ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి అన్నారు. పిట్ల మండల కేంద్రంలోని సమాఖ్య కార్యాలయంలో మండల అధ్యక్షురాలు సత్యవా అధ్యక్షతన జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సురేందర్ ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి చేరాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్వయం సహాయ సంఘాల మహిళలకు చీరలను అందజేశారు. ప్రతి మహిళకు ఇందిరా శక్తి చీరలను పంపిణీ చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

## చెరుకు మద్దతు ధర(టన్నుకు 500 రూపాయల బోనస్) గురించి తెలంగాణ రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ.శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లిన సిడిసి చైర్మన్ ముబీన్





**జహీరాబాద్ తెలుగు వెలుగు ప్రతినిధి నవంబర్ 22 :**
చెరుకు రైతులు వారికి కావాల్సిన గిట్టుబాటు ధర మరియు అన్ని పంటల కు ప్రభుత్వం అందిస్తున్న 500 రూపాయల బోనస్ చెరుకు పంటకు కుడా(టన్నుకు 500 రూపాయలు)మరియు చెరుకు రైతులకు కావలసిన సదుపాయాలు అందించేలా హైదరాబాద్ సెక్రటేరియట్ లో శనివారం జరిగిన సమావేశంలో జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ శేట్కార్,సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి, టిజిఐఐసి చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి సమక్షంలో తెలంగాణ రాష్ట్ర ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ,ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్,పరిశ్రమ వాణిజ్యం మరియు శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ళ.శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లిన సిడిసి చైర్మన్ మహ్మద్ అబ్దుల్ ముబీన్ దీనికి స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు చెరుకు రైతులకు కావాల్సిన గిట్టుబాటు ధర,టన్నుకు బోనస్ మరియు ప్రధాన డిమాండ్ల పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు.ఈకార్యక్రమంలో సంభంధిత శాఖ అధికారులు,సిడిసి డైరెక్టర్లు మరియు తదితరులు పాల్గొన్నారు.

## పాలమూరు కార్మికులకు సంక్షేమ సంఘాల ప్రతినిధులు అండగా ఉండాలి...

- మంత్రి జూపల్లి కృష్ణారావు...
- పట్నంలో పాలమూరు బిడ్డలు పోస్టర్ ను ఆవిష్కరించిన జూపల్లి కృష్ణారావు...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
పాలమూరు వలస కార్మికులకు, ఉద్యోగులకు పట్నంలో పాలమూరు బిడ్డలు సంక్షేమ సంఘం అండగా ఉండి ఆదుకోవాలని ఎక్సైజ్, పర్యాటక, పురావస్తు, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. పట్నంలో పాలమూరు బిడ్డలు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన సభ్యత్వ నమోదు పోస్టర్, వాహన స్టిక్కర్ లను ఆయన నివాసంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ పట్నంలో నివాసం ఉంటున్న పాలమూరు బిడ్డలు, కార్మికులు, ఉద్యోగులకు అండగా ఉండాలని అన్నారు. పాలమూరు కార్మికులకు కార్మిక శాఖ ఆధ్వర్యంలో గుర్తింపు కార్డులు, సంక్షేమ ఫలాలు అందేలా సంఘం సభ్యులు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్నంలో పాలమూరు బిడ్డలు సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎంఏ. కరీమ్, ప్రధాన కార్యదర్శి గోపాస్ రవీందర్, వ్యవస్థాప సభ్యులు బండి బంగారయ్య(శ్రీను), శ్రీరాములు, మహేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళల పట్ల గౌరవంతోనే ఇందిరమ్మ చీరల పంపిణీ - ఎమ్మెల్యే జారె





**22.11.2025 – శనివారం**
దమ్మపేట అన్నపురెడ్డిపల్లి మండలాల్లో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిర మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా స్వయం సహాయక సంఘాల మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి దమ్మపేట MPDO కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గారు ముఖ్య అతిథిగా హాజరై మహిళలకు స్వయంగా చీరలను అందజేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళల ఆర్థిక స్థితి బలపడాలని వారి కుటుంబాలు అభివృద్ధి చెందాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని పేర్కొన్నారు ప్రతి మహిళకు గౌరవం దక్కాలానే ఆలోచనతో ఇందిరమ్మ చీరలు పేరుతో ఆడబిడ్డలకు చీరలు పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు అదేవిధంగా అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ గారు జిల్లా స్థాయి ఉన్నతాధికారులతో కలిసి స్వయం సహాయక సంఘాల మహిళలకు చీరలను పంపిణీ చేశారు గ్రామీణ మహిళల అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని కలెక్టర్ గారు ప్రత్యేకంగా వివరించారు..

## ఆధ్యాత్మికతతో మానవుడికి ఆరోగ్యం.

- మనసు శాంతితో ప్రతి రోజు శ్లోకాలు కంఠస్థం చేయాలి.

**ఆళ్లపల్లి తెలుగు వెలుగు**
విశ్వహిందూ పరిషత్ వారి ఆధ్వర్యంలో, భవద్గీతలోని 6వ అధ్యాయంలో 47 శ్లోకాలు కంఠస్థ పోటీలు నిర్వహించడం జరిగినది, ఈ యొక్క కార్యక్రమం విశ్వ హిందు పరిషత్ జిల్లా మందిర అర్చకపురహిత్ సహ ప్రముక్ గుండెబోయిన రామకృష్ణ వారి సారధ్యంలో జరపడం జరిగినది, మండల స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు సాధించిన వారికి , ఆళ్ళపల్లి ఎం.పీ.డీ.వో. డి.శ్రీనివాస్ గారి చేతుల మీదుగా ప్రథమ బహుమతి, ఆళ్లపల్లి ఎం.ఈ.ఓ. గారి చేతుల మీదిగా ద్వితీయ బహుమతి, కే.జీ.బీ.వీ పాఠశాల, ఎస్. ఓ. సరోజిని గారి చేతుల మీదుగా తృతీయ బహుమతులను ఇవ్వడం జరిగినది. బహుమతులు సాధించిన విద్యార్థులు, ప్రథమ బహుమతి, జెడ్ పి హెచ్ ఎస్ ఆళ్ళపల్లి విద్యార్థిని కసనబోయిన చరణ్య, ద్వితీయ బహుమతి, కే.జీ.బీ.వీ పాఠశాల విద్యార్థిని మేకల హర్షిత, తృతీయ బహుమతి రేసు చేతన్, విద్యార్థినీ విద్యార్థులు సాధించడం జరిగినది. ఈ యొక్క కార్యక్రమంలో, ఉపాధ్యాయులు, సురేఖ, వీరన్న, బాలాజీ, గార్లు పాల్గొనడం జరిగింది.

## వైభవంగా శ్రీ సత్య సాయి బాబా శత జయంతి ఉత్సవాలు

- బాబా చూపిన మార్గం ఆదర్శనీయం
- ఆధ్యాత్మిక గురువు గంగా శంకర్

**మంథని తెలుగు వెలుగు**
భగవాన్ శ్రీ సత్యసాయిబాబా చూపిన మార్గం భక్తులకు ఆదర్శనీయమని ఆధ్యాత్మిక గురువు గంగా శంకర్ పేర్కొన్నారు. సత్య సాయి బాబా శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని శనివారం మంథని పట్టణంలోని సత్యసాయి మందిరంలో ఏర్పాటుచేసిన ఆధ్యాత్మిక కార్యక్రమములో ఆయన ప్రసంగించారు. తన సోదరుడు స్వర్గీయ గంగా మహాదేవ్ నెలకొల్పిన ఈ ఆలయంలో అనేక సేవా కార్యక్రమాలను ఏర్పాటు చేస్తుండడం ఎంతో ఆనందాన్ని కలిగిస్తుందని తెలిపారు. కలియుగంలో మానవులకు ఆధ్యాత్మిక మార్గం ఒక్కటే ఆదర్శనీయమన్నారు. చివరి రోజున సంగీత విభావరి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అష్టదని గంగాధర్, ప్రముఖ కామెంటేటర్, క్రీడా విశ్లేషకులు మహావాది సుధీర్, రామడుగు మారుతి, కొమురవెల్లి విజయకుమార్,



మేడగోని రాజమౌళి గౌడ్ తోపాటు భక్తులు పాల్గొన్నారు.

**శ్రీ సత్య సాయి బాబా భగవస్వరూపులు :**
1926 నవంబర్ 23న అనంతపురం జిల్లా పుట్టపర్తి గ్రామంలో శ్రీ సత్య సాయి బాబా పెద్ద వెంకటరాజు ఈశ్వరమ్మ దంపతులకు జన్మించారు. 14 సంవత్సరాల వయసులో ఆధ్యాత్మికత వైపు అడుగులు వేస్తూ కోట్లాది మంది భక్తులకు ఆధ్యాత్మిక గురువుగా రూపాంతరం చెందారు. కులమతాలకు అతీతంగా బాబా చూపిన మార్గాన్ని భక్తులందరూ ఇప్పటికీ అనుభవిస్తుండడం విశేషం. సత్య సాయి బాబా తండ్రి ఒకసారి నీవు ఎవరు అని ప్రశ్నించగా తాను షిరిడి సాయిబాబా ప్రతిరూపమని తనకు ఎవరితోనూ సంబంధం లేదని చెప్పడంతో అప్పటినుండి కోట్లాదిమంది భక్తులు సత్యసాయిని దర్శించుకోవడం ఆయన సేవలో నిమగ్నం అవ్వడం ప్రారంభమైంది. 1944లో భక్తులు పుట్టపర్తి లో శ్రీ సత్య సాయి బాబా ప్రశాంతి నిలయం మందిరాన్ని నిర్మించారు. 1954లో పుట్టపర్తి లో బాబా హాస్పిటల్ నిర్మించారు. 1957 లో సత్య సాయిబాబా దేశంలోని అనేక పుణ్యక్షేత్రాలు సందర్శించారు. 1963లో సత్యసాయికి 4 సార్లు గుండెపోటు రావడం జరిగింది. భగవస్వరూపుడైన బాబాకు ఎలాంటి ఆపద సంభవించలేదు. 1968లో బాబా మొదటిసారిగా విదేశీ పర్యటనకు వెళ్లారు. అన్ని దేశాల్లోనూ బాబా తాను అన్ని మతాలను సమానంగా చూస్తానని ప్రేమను పంచడానికి మాత్రమే వచ్చాను అని చెప్పడంతో లక్షలాదిమంది భక్తులు లక్షలాదిమంది విదేశీ భక్తులు బాబాకు భక్తులుగా మారడం విశేషం. బాబా ప్రదోపకరమైన అభివృద్ధి కార్యక్రమాలకు అంకురార్పణం చేశారు. బాబా కొనసాగించిన ఈ కార్యక్రమాలను ఇప్పటికి కొనసాగిస్తుండడం విశేషం. ప్రశాంతతకు నిలయంగా పుట్టపర్తి గ్రామం విరసిల్లుతుంది.

## కార్మికుల ఫిర్యాదుల స్వీకరణకు త్వరలో వాట్సాప్ నెంబరు

-కార్పోరేట్ వైద్యంలో జాప్యం లేకుండా చర్యలు
-డయల్ యువర్ సీఎండీ కార్యక్రమంలో ఛైర్మన్ ఎండీ ఎన్.బలరామ్

**యైటింక్లయిన్ కాలనీ తెలుగు వెలుగు**
సింగరేణి కార్మికులు, వారి కుటుంబ సభ్యుల సమస్యలపై, సంస్థలో ఉత్పత్తి, ఉత్పాదకత పెంపుపై కార్మికుల నుంచి సలహాలు, సూచనలు తీసుకోవాలని సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ శనివారం ప్రారంభించిన డయల్ యువర్ సీఎండీ కార్యక్రమానికి అనూహ్య స్పందన లభించింది. సింగరేణిలోని దాదాపు అన్ని ఏరియాల నుంచి 40 మంది కార్మికులు ఛైర్మన్ కు ఫోన్ చేసి వివిధ అంశాలపై మాట్లాడారు. ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడుతూ.. సింగరేణి కార్మికుల ఫిర్యాదుల స్వీకరణకు, పరిష్కారానికి వీలుగా త్వరలో ఒక వాట్సాప్ నెంబరును ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. కార్మికులకు ఎదురయ్యే ఇబ్బందులను తెలియజేయడానికి, వాటిని ఎప్పటికప్పుడు పరిష్కరించడానికి యంత్రాంగాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. అలాగే కార్పోరేట్ ఆసుపత్రులకు వెళ్లిన సమయంలో అనుమతుల జారీ



వేగంగా జరిగేలా, వైద్య సేవల విషయంలో జాప్యం లేకుండా ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేస్తామని ప్రకటించారు.
హైదరాబాద్లో కార్పోరేట్ ఆసుపత్రిని ఏర్పాటు చేయబోతున్నామని, దీని ద్వారా సింగరేణి ఉద్యోగులకు మెరుగైన వైద్య సేవలు అందించబోతున్నట్లు తెలిపారు. అలాగే రామగుండం ఏరియాలో క్యాథ్ ల్యాబ్ ను ఏర్పాటు చేసి స్థానికంగా కార్పోరేట్ వైద్య సేవలను అందించనున్నట్లు, త్వరలోనే దీన్ని ప్రారంభించనున్నట్లు వివరించారు.
భూగర్భ గనుల్లో ఉత్పత్తి పెంపుదలకు తీసుకోవాల్సిన చర్యలపై పలువురు ఉద్యోగులు ఇచ్చిన సూచనలు బాగున్నాయని, వీటిపై సత్వరం చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఫోన్లో ఆదేశాలు జారీ చేశారు. ఈపీ-ఫిట్టర్లకు పదోన్నతుల అంశంపైన సంబంధిత అధికారులతో చర్చిస్తామని చెప్పారు. ఉద్యోగుల క్వార్టర్లలో సౌకర్యాల పెంపుదలకు సివిల్ విభాగానికి ఆదేశాలు ఇచ్చారు. మెడికల్ బోర్డును ఈ నెలలో నిర్వహిస్తామని ప్రకటించారు. గైర్హాజరీలు చేసే ఉద్యోగులకు తోటి ఉద్యోగులుగా కౌన్సిలింగ్ ఇవ్వాలని తనకు ఫోన్ చేసిన కార్మికులకు సీఎండీ సూచించారు. సీఎండీతో మాట్లాడే అవకాశాన్ని కల్పిస్తూ ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు కార్మికులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సాయంత్రం 4 గంటల నుంచి 5 వరకు డయల్ యువర్ సీఎండీ కార్యక్రమం ఉంటుందని తొలుత చెప్పినప్పటికీ కార్మికుల నుంచి అనూహ్య స్పందన లభించడంతో కార్యక్రమాన్ని 6 గంటల వరకు కొనసాగించడం జరిగింది. కార్యక్రమంలో జీఎం(కోఆర్డినేషన్) టి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మోడీ ప్రభుత్వం నాలుగు కార్మిక వ్యతిరేక కోడలను రద్దు చేయాలి

-ఇఫ్టూ జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్

**యైటింక్లయిన్ కాలనీ తెలుగు వెలుగు**
మోడీ ప్రభుత్వం నాలుగు కార్మిక వ్యతిరేక కోడలను రద్దు చేయాలని ఇఫ్టూ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. అశోక్ డిమాండ్ చేశారు. శనివారం ఆర్జీ-2 ఏరియా తెలంగాణ చౌరస్తాలో లేబర్ కోడ్ ప్రతులను దగ్ధం చేసి మాట్లాడారు.
మోడీ నాయకత్వంలోని ఎన్డీఏ కేంద్ర ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకమైన నాలుగు లేబర్ కోడులను తక్షణమే అమలు చేయాలని కోరారు. కేంద్ర నియమాలు ఇంకా నోటిపై చేయబడని కోడులను వారం రోజుల్లో అమలు చేయాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య తీవ్రంగా ఖండిస్తోందన్నారు. బీహార్ ఎన్నికల పర్యవసరంగా వచ్చిన విజయాన్ని అడ్డుపెట్టుకొని ప్రభుత్వం ఈ ప్రకటన చేసిందని 80 కోట్ల మంది ప్రజలు ఐదు కిలోల ఉచిత రేషన్ పై ఆధారపడడం కొన్ని వేల రూపాయల నగదు బదిలీలకు స్పందించే ప్రజలు దయనీయమైన వంటి వాస్తవాలను కూడా ప్రభుత్వం విస్మరిస్తుందన్నారు. కార్మిక వ్యతిరేక



మార్పులను అత్యధిక మెజార్టీ ట్రేడ్ యూనియన్లు పూర్తిగా వ్యతిరేకించాయని, సంప్రదింపుల కోసం కోడ్ యూనియన్లను చేసిన విజ్ఞప్తులను కేంద్రం పట్టించుకోలేదన్నారు. ఈ కోడలను వ్యతిరేకిస్తున్నందున అనేక రాష్ట్ర ప్రభుత్వాలు ఇంకా నిబంధనలు రూపొందించలేదని అయినప్పటికీ ప్రభుత్వం ఈ ప్రకటన చేసిందన్నారు. కార్మిక వర్గానికి అనుకూలంగా ఉండే ఏ వాదనను కూడా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. దేశంలో అత్యధిక శాతం శ్రామిక శక్తి అసంఘటిత రంగంలో ఉందని, దేశంలోని అధిక శాతం ఉద్యోగాలు తాత్కాలికమైనవని, తక్కువ మంది మాత్రమే కనీస వేతనాలు లేదా ఈఎస్ఐ, పిఎఫ్ వంటి ప్రయోజనాలు పొందుతున్నారన్నారు. వారికి చట్టపరమైన హోదా ఉందని, ఈ కోడల ప్రకటన ప్రభుత్వాలు పెట్టుబడిదారులకు ఇప్పటివరకు కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను కూడా ఉల్లంఘించే వాతావరణాన్ని సృష్టిస్తుందన్నారు. యూనియన్ గా ఏర్పడటానికి, పోరాటానికి కష్టపడి సాధించుకున్న హక్కులను ఈ కోడ్లపై దాడి చేశాయని, కార్మికులపై కార్పోరేట్ దాడికి మరింత ఊతమిస్తాయన్నారు. ఉద్యోగాలలో తీసుకోవడం, తీసివేయడం నిరవధిక పని గంటలు ప్రజాస్వామ్య హక్కులపై ఆంక్షలు విధించడం కోసం కార్పొరేట్ లో చాలాకాలంగా ఒత్తిడి చేస్తున్నాయన్నారు. మోడీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా, నాలుగు లేబర్ కోడుల రద్దుకై అన్ని కార్మిక సంఘాలు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో రాజేశ్వరి, ఈ లింగయ్య, అక్కపాక రాయమలు, ఎస్ నాగరాజు, నరేష్, ఆర్. మధునమ్మ, లక్ష్మణ్, రజిత, జి సామి, జి కొమరమ్మ, పెద్ద లక్ష్మి, రాణి, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారతతోనే సమాజాభివృద్ధి



- మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ
- బెజ్జంకిలో మహిళలకు చీరల పంపిణీ

**బెజ్జంకి, తెలుగు వెలుగు**

మహిళ సాధికారతతోనే సమాజాభివృద్ధి సాధ్యం అని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. బెజ్జంకిలో మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పలు పథకాల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన
మాట్లాడుతూజి
మహిళలు ఆర్థికంగా ముందుకు సాగేందుకు ఉచిత



బస్సు ప్రయాణం, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ, చిన్నతరహా వ్యాపారాల అభివృద్ధికి పావలా వడ్డీ రుణాలు, స్వయం సహాయక బృందాలను మరింత బలోపేతం చేసేందుకు స్వశక్తి సంఘాల ద్వారా బస్సుల కొనుగోలు పథకం, గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలను పెంచేందుకు పవర్ ప్లాంట్ల స్థాపన వంటి అనేక ప్రజాహిత కార్యక్రమాలు చేపట్టినట్లు వివరించారు.
ఈ పథకాల ద్వారా మహిళల్లో ఆత్మవిశ్వాసం పెరిగిందనీ, కుటుంబాల ఆర్థిక స్థితి మెరుగుపడిందనీ పేర్కొన్నారు. సమాజ అభివృద్ధికి మహిళల పురోగతి కీలకమని, వారిని మరింత శక్తిగా నిలబెట్టడానికి ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తోందని తెలిపారు. రానున్న ఎన్నికల్లో అభివృద్ధి పథకాలు కొనసాగాలంటే



కాంగ్రెస్ పార్టీకి ప్రజలు ఆశీర్వాదం అందించాలని ఎమ్మెల్యే కోరారు.
కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని చీరలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శ్రీకాంత్, ఎంపీడీవో ప్రవీణ్, విద్యాసాగర్, ఏపిఎం పర్శరాములు ఎఎంసి చైర్మన్ పులి కృష్ణ, వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, ముక్కిస రత్నాకర్ రెడ్డి, రావుల నర్సయ్య, భైర సంతోష్ కుమార్, చెప్యాల శ్రీనివాస్, పర్శ సంతోష్, శరత్, లింగాల శ్రీనివాస్, బోనగం రమేష్, సందీప్, నారాయణ రెడ్డి, సాదిక్, మాజీ ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# హుజురాబాద్ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది..ప్రణవ్..

**తెలుగు వెలుగు ప్రతినిధి హుజూరాబాద్ నవంబర్ 22**

- స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ దే విజయం.
- రైతుల ఖాతాల్లో బోనస్ డబ్బులు జమ.
- గతంలో కంటే మెరుగ్గా ఇందిరమ్మ చీరల పంపిణీ..
- ఫార్ములా ఈ రేసింగ్ కేసులో కేటీఆర్ కు భయం పట్టుకుంది.
- కౌశిక్ రెడ్డే పెద్ద లంగ,ఎమ్మెల్సీ గా విప్ గా హుజూరాబాద్ అభివృద్ధికి ఏం నిధులు తీసుకొచ్చావో చర్చకు సిద్ధమా?
- సీఎం రేవంత్ రెడ్డి అంటే కౌశిక్ రెడ్డికి భయం,అందుకే సీఎం ఫోటో లేకుండా చెక్కుల పంపిణీ.
- మతాన్ని అడ్డుపెట్టుకొని రాజకీయం చేయడం హిందుత్వమా?.బండికి సూటి ప్రశ్న వేసిన ప్రణవ్?

జూబ్లీహిల్స్ ఉపఎన్నిక తీర్పు తెలంగాణ పల్లెల్లో మరోసారి రాబోతుందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ వొడితల ప్రణవ్ అన్నారు.శనివారం నాడు హుజూరాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ గతానికంటే భిన్నంగా ఈసారి ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం మొదలు పెట్టామని దాంట్లో భాగంగా 18ఏళ్ళు నిండిన ఆడబిడ్డలందరికీ ఇందిరా గాంధీ పుట్టిన రోజు సందర్భంగా ఇందిరా




మహిళా శక్తి ద్వారా చీరలు పంపిణీ చేస్తున్నామని,వాటిని తీసుకున్న మహిళలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని ఇలాంటి నాణ్యమైన చీరలు అందిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నారని అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి చెప్పినట్టుగా బడ్జెట్ కి అనుగుణంగా నిధులు ఒక్కో రంగానికి కేటాయిస్తున్నామని దాంట్లో భాగంగానే శుక్రవారం నాడు సన్నవడ్లు పండించిన రైతులకి బోనస్ కోసం 200 కోట్ల నిధులు విడుదల చేశామని ఇది రైతు ప్రభుత్వం అని మరోసారి రుజువైందని అన్నారు.దాంతోపాటు మహాలక్ష్మి పథకంలో భాగంగా గ్యాస్ సిలిండర్ ధరపై సబ్సిడీ కోసం 60కోట్ల నిధులు,ముస్లిం సోదరుల అభివృద్ధి కోసం 220 కోట్ల నిధులు మంజూరు చేశామని మొత్తంగా 480 కోట్ల నిధులు మంజూరు చేశామని అన్నారు.

**కౌశిక్ రెడ్డే పెద్ద లంగ,అందుకే హుజూరాబాద్ పరువు తీస్తున్నాడు.ఎమ్మెల్సీ గా విప్ గా హుజూరాబాద్ అభివృద్ధికి ఏం చేశావో చర్చకు సిద్ధమా?**

కౌశిక్ రెడ్డి మాట్లాడేటప్పుడు ఒళ్ళు దగ్గర



పెట్టుకొని మాట్లాడాలని నోటికి వచ్చినట్టు మాట్లాడితే కాంగ్రెస్ పార్టీ నాయకులు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు.కేసీఆర్ ఇంట్లోకెళ్లి,కౌశిక్ రెడ్డి ఇంట్లోకెళ్లి చెక్కులు ఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.కళ్యాణ లక్ష్మి చెక్కులు పంచే క్రమంలో ప్రోటోకాల్ గురించి నీతులు చెప్పే కౌశిక్ రెడ్డి,సీఎం రేవంత్ రెడ్డి బొమ్మ లేకుండా పంచడం ప్రోటోకాల్ ఆ అని ప్రశ్నించారు? సీఎం రేవంత్ రెడ్డి అంటే కౌశిక్ రెడ్డికి భయమని అందుకే ఫోటో పెట్టడానికి కూడా వెనుకడుగు వేస్తున్నాడని అన్నారు.మాట్లాడితే కేసులు పెడుతున్నారని చెప్పే కౌశిక్ రెడ్డి తనపై ఉన్న కేసులు ఏ రకంగా పెట్టారో ఆలోచించుకోవాలని,అధికారులను బెదిరించడం,మీడియా వారిని కొట్టడం,గవర్నర్ ని తిట్టడం,పోలీస్ స్టేషన్ పై బాంబులేస్తా అని బెదిరించడం,ఇసుక వ్యాపారులను బెదిరించడం,క్వారీ వ్యాపారిని బెదిరించడం ఇలాంటి చర్యల వల్ల పోలీసులు చట్టప్రకారంగా కేసులు చేస్తున్నారని అన్నారు.హుజూరాబాద్ ఎమ్మెల్యే అంటే ఛి కౌశిక్ రెడ్డా మీ ఎమ్మెల్యే అనే స్థాయికి తీసుకువచ్చావని జనం అనుకుంటున్నారని అన్నారు.ఇకనైన ప్రజలకు సేవ చేయాలని కోరారు.

**లొట్టపీసు కేసులో కేటీఆర్ కు ఎందుకంత భయం..**

కేసుల విచారణ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మేకపోతు గంభీర్యాన్ని ప్రదర్శిస్తున్నారని పైకి కేసులంటే భయం లేదు అని చెప్తూనే లోలోపల తెగ హైరానా పడుతున్నారని,ఫార్ములా ఈ కార్ రేసింగ్ లో ప్రభుత్వ అనుమతి లేకుండా క్యాబినెట్ నిర్ణయం లేకుండా సొంతంగా 50 కోట్ల పైచిలుకు ధనాన్ని పంపడం చట్టవిరుద్ధం కాదా అని ప్రశ్నించారు.ఇదే కేసులో కేటీఆర్ విచారణకు హాజరైనప్పుడు లొట్టపీస్ అని అభివర్ణించాడని ఇప్పుడు గవర్నర్ కేసుకు అనుమతిస్తే ఎందుకు భయపడుతున్నారని అన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఉన్నప్పుడు స్కీముల పేరిట అతిపెద్ద స్కాములు చేశారని వాటి స్కాములు ఒక్కొక్కటిగా బయటపడుతుంటే ఇప్పుడు భయపడుతున్నారని అన్నారు.

**బండి,ఈటెల అభివృద్ధికి సహకరించండి..ప్రణవ్..**

బీజేపీ నాయకులు బండి సంజయ్,ఈటెల రాజేందర్ ఒకరినొకరు మాట్లాడుకోవడం కాదని హుజూరాబాద్ అభివృద్ధికి సహకరించాలని ప్రణవ్ కోరారు.రైతుల విషయంలో బీజేపీ మొసలి కన్నీరు కారుస్తున్నారని చిత్తశుద్ధి ఉన్న పార్టీగా బోనస్ ఇచ్చామని అన్నారు.ఇద్దరు ఎంపీలుగా ఉండి హుజూరాబాద్ అభివృద్ధికి ఏం చేశారో తెలుపాలని,మతం పేరు చెప్పి రాజకీయాలు చేయడం కాదని దేవుడంటే అందరికి భక్తి అని అన్నారు.బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి వర్గం,సుమారు 100 మంది ఎంపీలు మద్దతు పలుకగా ఇక్కడున్న 8 మంది బీజేపీ ఎంపీలు మాత్రం సహకరించట్లేదని అన్నారు.ఇది బీజేపీ పార్టీకి బీసీల పట్ల ఉన్న చిత్తశుద్ధి అని అన్నారు.

**- స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ దే విజయం,ప్రజా ఆశీర్వాదం కాంగ్రెస్ వైపు ఉంది..ప్రణవ్..**

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో హుజూరాబాద్ పల్లెల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ధీమా వ్యక్తం వ్యక్తం చేశారు.గ్రామాల్లో ఇప్పటివరకు ఇందిరమ్మ ఇల్లు,సన్న బియ్యం,రేషన్ కార్డులు,200 యూనిట్ల ఉచిత విద్యుత్,రుణమాఫీ,సన్న వడ్లకు బోనస్,9 వేల కోట్ల రైతు భరోసా,ఆరోగ్య శ్రీ 10లక్షలకు పెంపు,అభివృద్ధి పథకాలు ప్రజా ఆశీర్వాదం పొందాయి అన్నారు.గ్రామాల్లోకి వెళ్ళినప్పుడు ఇందిరమ్మ ఇళ్ళు కట్టుకున్న మహిళల కళ్ళల్లో ఆనందం వెల్లివిరుస్తుందని ఇది కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అవుతుందని మరోసారి రుజువైందని అన్నారు.కార్యకర్తలందరూ సమష్టిగా పనిచేసి హుజూరాబాద్ నుండి అధిక సర్పంచ్ స్థానాలు గెలిచేలా కృషి చేయాలని కార్యకర్తలను కోరారు.

## మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

**- విద్యార్థులు మంచిగా చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలి**
**- రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**తెలుగు వెలుగు ప్రతినిధి రాజన్న సిరిసిల్ల**
విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం ఇవ్వాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. బోయినపల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం(కేజీబీవీ)ను ఇంచార్జి కలెక్టర్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా స్టోర్ రూమ్ లో ఆహార సామగ్రి, కోడి గుడ్లు, కూరగాయలు పరిశీలించారు. మెనూ ప్రకారం చికెన్, మటన్, కోడి గుడ్లు ఇస్తున్నారా అని ఆరా తీశారు. విద్యార్థులు పోషకాహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలని వివరించారు. ఈ సందర్భంగా విద్యాలయంలో 6వ, 9 వ తరగతి విద్యార్థులకు పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు.



విద్యార్థులందరూ చదువుపై శ్రద్ధపెట్టాలని, ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని పేర్కొన్నారు. తాము అనుకున్న ఉద్యోగాలు, ఉన్నత స్థానాలకు ఎదగాలని పిలుపునిచ్చారు. ఆర్థికంగా స్థిరపడాలని ఆకాంక్షించారు. విద్యాలయం ఆవరణ నిత్యం పరిశుభ్రంగా ఉండాలని, ఏమైనా ఇబ్బందులు ఉంటే జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకురావాలని సూచించారు.

**పీ హెచ్ సీ తనిఖీ**

బోయినపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది హాజరు, ఓపీ, మందుల రిజిస్టర్, వ్యాక్సిన్ గది, మందులు ఇచ్చే గదిని పరిశీలించారు. దవాఖానలో అందుతున్న వైద్య సేవలపై రోగుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ గర్భిణీలు అందరూ ప్రభుత్వ దవాఖానల్లో పేర్లు నమోదు చేసుకునేలా చూడాలని, ఇక్కడ అందుతున్న సేవలు, వసతులపై క్షేత్ర స్థాయిలో వైద్య సిబ్బంది అవగాహన కల్పించాలని, నిరంతరం పరీక్షలు చేసి వైద్యం అందించాలని సూచించారు. సర్కార్ దవాఖానల్లోనే ప్రసవాలు చేసుకునేలా ప్రోత్సహించాలని పేర్కొన్నారు. ఆశా కార్యకర్తలతో సమావేశం నిర్వహించి, సీజనల్ వ్యాధులు తదితర అంశాలపై అవగాహన కల్పించాలని సూచించారు.

## కోకోలో రాష్ట్రస్థాయికి ఎంపికైన మైనార్టీ గురుకుల విద్యార్థి



**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
జగిత్యాల జిల్లా వెల్లుల్ల గ్రామంలో జరిగిన 69వ ఎస్జిఎఫ్ జోనల్ మీట్ కోకోలో వేములవాడ మైనార్టీ గురుకుల పాఠశాల టెన్త్ క్లాస్ విద్యార్థి బి.అక్షయ్ రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు పాఠశాల పిఈటి షబానా తెలిపారు. విద్యార్థి ఎంపిక పట్ల ప్రిన్సిపాల్ పి. లక్ష్మీనారాయణ హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా అక్షయ్ కి పాఠశాల ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

## ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసిన ప్రణవ్ బాబు






**తెలుగు వెలుగు ప్రతినిధి వీణవంక నవంబర్ 22**
వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలో ఇందిరమ్మ పుట్టినరోజు కానుకగా మహిళలకు ఉచితంగా ఇస్తున్న ఇందిరా మహిళా శక్తి చీరల కార్యక్రమంలో హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ పాల్గొన్నారు.అనంతరం మహిళలకు చీరలు పంపిణీ చేశారు.చీరలు తీసుకున్న మహిళలు ఆనందాన్ని వ్యక్తం చేశారు.గతంలో ఇచ్చిన చీరలు నాణ్యతతో లేవని,ఇప్పుడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇస్తున్న చీరలు నాణ్యతతో కూడుకున్నాయని మహిళలు అన్నారు.చీరల పంపిణీతో ఆ ప్రాంతం అంతా పండగ వాతావరం నెలకొంది.

## మెప్మా కార్యక్రమాలపై అర్పిలతో ప్రత్యేక సమావేశనికి

**- ముఖ్యఅతిథిగా పాల్గొన్న కమిషనర్ ఆయాజ్**

**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట నవంబర్ 22**
జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని మెప్మా కార్యక్రమాలపై అర్పిలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. శనివారం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కమిషనర్ మహమ్మద్ అయాజ్, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ స్వరూప రాణి, డీఎంసీ శ్రీవాణి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెప్మాలో ఉన్న అర్పిలు మీకు కేటాయించిన ప్రతి సంఘానికి లోన్ ఇప్పించడం, వాటిని ఎప్పటికప్పుడు చెల్లించే విధంగా చూసుకోవాలన్నారు. కరీంనగర జిల్లాలో కొన్ని అంశాలలో జిల్లాలో మొదటి స్థానంలో



ఉన్నారని వారు అన్నారు. అలాగే అన్ని కార్యక్రమాలలో ముందుండాలన్నారు. అంతకుముందు పిడి గా బాధ్యతలు తీసుకున్న తర్వాత మొదటి సారిగా జమ్మికుంట మున్సిపాలిటీ కి వచ్చిన స్వరూప రాణికి టి.ఎల్.ఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు పూల మొక్క అందించి స్వాగతం పలికారు. అనంతరం మెప్మా లో అర్పిగా పని చేస్తున్న అబేదభాను పలు రకాల ఫోటో



ఫ్రేమ్ లను వారికి అందించారు. ఈ కార్యక్రమంలో శ్రీనిధి ఆర్.ఏం. షేక్ మధార్, ఇంచార్జ్ టిఎంసి మల్లీశ్వరి, డిపిఎం సతీష్, శ్రీనిధి అసిస్టెంట్ మేనేజర్ రాజేందర్, సి.ఎల్.అర్పిలు జ్యోతి, మంజుల, టి.ఎల్.ఎఫ్. ఓబిలు కవిత, గీత, లావణ్య, స్వర్ణ రేఖ లతో పాటు ఆర్పిలు, సమాఖ్యల ఓబీలు పలువురు పాల్గొన్నారు.

## డిసిసి అధ్యక్షుడిగా సంగీతం శ్రీనివాస్



**తెలుగు వెలుగు ప్రతినిధి రాజన్న సిరిసిల్ల**
రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా సంగీతం శ్రీనివాస్ ను నియమిస్తూ శనివారం ఏఐసిసి జనరల్ సెక్రెటరీ కేసి వేణుగోపాల్ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రకటించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ.. తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

# సిద్దిపేట జిల్లాలో ఏసీబీ దాడులు

**- ఎస్సై కానిస్టేబుల్ పై చట్టరీత్యా చర్యలు తీసుకుంటాం**
**- ఏసీబీ అధికారులు**

**తెలుగు వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి నవంబర్ 22**
సిద్దిపేట జిల్లా ములుగు పోలీస్ స్టేషన్ లో ఏసీబి అధికారులు దాడులు నిర్వహించారు పక్కా సమాచారం మేరకు ఓ కేసు పరిష్కారం చేసేందుకు ఓ వ్యక్తి నుండి యాభై వేయిల రూపాయలు ఎస్ఐ విజయ్ కుమార్, కానిస్టేబుల్ రాజు లంచం తీసుకుంటుండగా ఏసీబి అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు..
ఏసీబి అధికారి తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 5వ తేదీన ఎస్సై లంచం అడుగుతున్నారని ఏసీబీకి కంప్లైంట్ చేశారని ములుగు పరిధిలోని రాజీవ్




గృహకల్పంలో ఓ వ్యక్తికి డబుల్ బెడ్ రూమ్ కేటాయించారు కానీ ఆ ఇంటిలో అనధికారికంగా కబ్జా లో ఉంటూ వేరే వ్యక్తి ఆ ఇంట్లో నివాసం చేస్తున్నారు. దీనిపై పోలీస్ స్టేషన్లో సదర్ వ్యక్తి కంప్లైంట్ ఇవ్వగా అతని ఇల్లు ఖాలి చేపించాలంటే లక్ష రూపాయలు ఇస్తేనే నీ సమస్యను పరిష్కరిస్తామని పోలీసు అధికారులు తెలిపారని దీనికి కారణం ముందస్తుగా 50 వేల రూపాయలు ఇస్తున్నానని తెలిపారు కంప్లైంట్ దారుడు పోలీస్ స్టేషన్ కు వెళ్లి 50 వేల రూపాయలు ఎస్ఐ విజయ్ కుమార్ కానిస్టేబుల్ కి ఇస్తుండగా తమకు ఇచ్చిన సమాచారం మేరకు మేము వెళ్లి హ్యాండెడ్ గా పట్టుకున్నామని తెలిపారు. వారిపై కేసు నమోదు చేసి చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని అన్నారు.. తీసుకుంటామని అన్నారు.. వారిపై కేసు నమోదు చేసి చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని అన్నారు

## మున్సిపల్ పరిధిలో పారిశుద్ధ కార్మికుల ఉద్యోగ అవకాశాల

**-అందోలు జోగిపేట మున్సిపల్ కమిషనర్ ఏ. రవిందర్**




**తెలుగు వెలుగు, అందోలు ప్రతినిధి:**
అందోల్ జోగిపేట మున్సిపల్ పట్టణంలో పారిశుద్ధ కార్మికులు పనిచేయుటకు ఒప్పంద పద్ధతిలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని జోగిపేట మున్సిపల్ కమిషనర్ ఏ రవీందర్ ఒక ప్రకటనలో తెలిపారు స్థానిక అందోల్ జోగిపేట ప్రాంతాలకు చెందిన 18 సంవత్సరాల పైబడిన యువతి యువకులకు అవకాశాలు ఉన్నందున ఆసక్తి ఉన్నవాళు కార్యాలయ సిబ్బందిని సంప్రదించి తేదీ 28బి11-2025 వరకు అప్లై చేసుకోవాలని కోరారు

# వైభవంగా శ్రీ సత్య సాయి బాబా శత జయంతి ఉత్సవాలు

- బాబా చూపిన మార్గం ఆదర్శనీయం
- ఆధ్యాత్మిక గురువు గంగా శంకర్

మంథని తెలుగు వెలుగు

భగవాన్ శ్రీ సత్యసాయిబాబా చూపిన మార్గం భక్తులకు ఆదర్శనీయమని ఆధ్యాత్మిక గురువు గంగా శంకర్ పేర్కొన్నారు. సత్య సాయి బాబా శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని శనివారం మంథని పట్టణంలోని సత్యసాయి మందిరంలో ఏర్పాటుచేసిన ఆధ్యాత్మిక కార్యక్రమములో ఆయన ప్రసంగించారు. తన సోదరుడు స్వర్గీయ గంగా మహాదేవ్ నెలకొల్పిన ఈ ఆలయంలో అనేక సేవా కార్యక్రమాలను



ఏర్పాటు చేస్తుండడం ఎంతో ఆనందాన్ని కలిగిస్తుందని తెలిపారు. కలియుగంలో మానవులకు ఆధ్యాత్మిక మార్గం ఒక్కటే ఆదర్శనీయమన్నారు. చివరి రోజున సంగీత విభావరి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అష్టదని గంగాధర్, ప్రముఖ కామెంటేటర్, క్రీడా విశ్లేషకులు మహావాది సుధీర్, రామడుగు మారుతి, కొమురవెల్లి విజయకుమార్, మేడగోని రాజమౌళి గౌడ్ తోపాటు భక్తులు పాల్గొన్నారు.

**శ్రీ సత్య సాయి బాబా భగవస్వరూపులు :**

1926 నవంబర్ 23న అనంతపురం జిల్లా పుట్టపర్తి గ్రామంలో శ్రీ సత్య సాయి బాబా పెద్ద వెంకటరాజు ఈశ్వరమ్మ దంపతులకు జన్మించారు. 14 సంవత్సరాల వయసులో ఆధ్యాత్మికత వైపు అడుగులు వేస్తూ కోట్లాది మంది భక్తులకు ఆధ్యాత్మిక గురువుగా రూపాంతరం చెందారు. కులమతాలకు అతీతంగా బాబా చూపిన మార్గాన్ని భక్తులందరూ ఇప్పటికీ అనుభవిస్తుండడం విశేషం. సత్య సాయి బాబా తండ్రి ఒకసారి నీవు ఎవరు అని ప్రశ్నించగా తాను షిరిడి సాయిబాబా ప్రతిరూపమని తనకు ఎవరితోనూ సంబంధం లేదని చెప్పడంతో అప్పటినుండి కోట్లాదిమంది భక్తులు సత్యసాయిని దర్శించుకోవడం ఆయన సేవలో నిమగ్నం అవ్వడం ప్రారంభమైంది. 1944లో భక్తులు పుట్టపర్తి లో శ్రీ సత్య సాయి బాబా ప్రశాంతి నిలయం మందిరాన్ని నిర్మించారు. 1954లో పుట్టపర్తి లో బాబా హాస్పిటల్ నిర్మించారు. 1957 లో సత్య సాయిబాబా దేశంలోని అనేక పుణ్యక్షేత్రాలు సందర్శించారు. 1963లో సత్యసాయికి 4 సార్లు గుండెపోటు రావడం జరిగింది. భగవస్వరూపుడైన బాబాకు ఎలాంటి ఆపద సంభవించలేదు. 1968లో బాబా మొదటిసారిగా విదేశీ పర్యటనకు వెళ్లారు. అన్ని దేశాల్లోనూ బాబా తాను అన్ని మతాలను సమానంగా చూస్తానని ప్రేమను పంచడానికి మాత్రమే వచ్చాను అని చెప్పడంతో లక్షలాదిమంది భక్తులు లక్షలాదిమంది విదేశీ భక్తులు బాబాకు భక్తులుగా మారడం విశేషం. బాబా ప్రదోపకరమైన అభివృద్ధి కార్యక్రమాలకు అంకురార్పణం చేశారు. బాబా కొనసాగించిన ఈ కార్యక్రమాలను ఇప్పటికి కొనసాగిస్తుండడం విశేషం. ప్రశాంతతకు నిలయంగా పుట్టపర్తి గ్రామం విరసిల్లుతుంది.

## కాకతీయ లో ఎస్.ఎల్.సి. ఆకట్టుకున్న విద్యార్థుల ప్రదర్శనలు

- విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభకు నిదర్శనం
- పాఠశాల ప్రిన్సిపాల్ ప్రదీప్ రెడ్డి





మంథని, తెలుగు వెలుగు

పెద్దపల్లి జిల్లా మంథని లోని కాకతీయ హై స్కూల్ లో శనివారం ఏర్పాటు చేసిన ఎస్.ఎల్.సి.(స్కూల్ లీడ్ కాన్ఫరెన్స్) కార్యక్రమంలో అందరినీ ఎంతో ఆకట్టుకుంది. ఎల్ కేజీ నుండి 5 తరగతి విద్యార్థులు వివిధ రకాల ప్రాజెక్ట్ లతో ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ పిల్లలలో నైపుణ్యం గుర్తించి విద్యార్థులు స్వతహాగా వివిధ రకాల ప్రాజెక్ట్ తయారు చేయడం వారి నైపుణ్యతకు నిదర్శనమని ఆయన తెలిపారు. ఈ ప్రదర్శనలో విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్టులను తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, విద్యార్థులకు, వివరంగా వివరించి చెప్పడం జరిగిందన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదం చేస్తాయని ప్రదీప్ రెడ్డి పేర్కొన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు వారిలో దాగి ఉన్న నైపుణ్యతను గుర్తించడం కాకతీయ పాఠశాల యొక్క ప్రత్యేకతగా ఆయన అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు రవికిరణ్ రెడ్డి, శ్రావణ్ రెడ్డి, స్రవంతి రెడ్డి, పావని రెడ్డి,లీడ్ అకాడమిక్ అడ్వైజర్ అరుణ్, పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## బెజ్జంకి జూనియర్ కళాశాలలో ప్రతిజ్ఞ దివాస్ వేడుకలు

బెజ్జంకి, తెలుగు వెలుగు



బెజ్జంకి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్వేరోస్ నెట్వర్క్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొర్ర సురేష్ కుమార్ స్వేరో ఆధ్వర్యంలో డా. ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ (ఐపీఎస్%–%రిటైర్డ్) జయంతి సందర్భంగా శనివారం ప్రతిజ్ఞ దివస్ వేడుకలు నిర్వహించారు. నా స్వప్నం – నా లక్ష్యం వ్యాసరచన పోటీల్లో వి. ఉమేష్ చంద్ర (I బహుమతి), ఎస్. ఖిత (II), కె. మమత (III), డి. అక్షిత (కన్సొలేషన్) బహుమతులు అందుకున్నారు.

ముఖ్య అతిథులుగా హాజరైన మెట్ల శంకర్, బోనగిరి ప్రభాకర్ విద్యార్థులు లక్ష్యంతో చదవాలని, తల్లిదండ్రులు పిల్లలను ఫోన్లకు దూరంగా ఉంచి చదువుపై దృష్టి పెట్టాలని సూచించారు.

కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ దేవస్వామి, అధ్యాపక బృందం, స్వేరోస్ జిల్లా ఉపాధ్యక్షుడు చిలుముల మోహన్, కామ శ్రీనివాస్ శంకర్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మోడల్ పాఠశాలలో బాలికల హక్కులపై అవగాహన సదస్సు



బెజ్జంకి, తెలుగు వెలుగు

జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మిషన్ శక్తి%–%బేటీ బచావో బేటీ పడావో పథకం భాగంగా, బాల్య వివాహ నిషేధ చట్టం%–%2006 పై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని శనివారం మండల కేంద్రమైన బెజ్జంకిలోని మోడల్ పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని డిహెచ్ఈడబ్ల్యూ బృందం ఆధ్వర్యంలో నిర్వహించారు.

కార్యక్రమంలో లింగసమానత్వం, బాల్యవివాహాల నిషేధ చట్టం, బాల్యవివాహాల ప్రభావాలు, శిశు హక్కులు, సహాయ కేంద్రాలు మరియు అత్యవసర సహాయ హెల్ప్‌లైన్ నంబర్లు (1098, 100, 112, 181, 1930) వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులతో బాల్యవివాహ నిర్మూలన ప్రతిజ్ఞ చేయించడంతో పాటు, కిశోరి గ్రూపుల ఏర్పాటుపై సూచనలు, గ్రీవెన్స్ బాక్స్ వ్యవస్థపై వివరాలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ప్రతినిధి ఏ.పద్మ, గిరిజ శక్తి, పాఠశాల ప్రిన్సిపల్ మాలోతు సంగీత ఉపాధ్యాయులు, అంగన్వాడి సూపర్వైజర్ నాగరాణి, పాఠశాలలో అభ్యసిస్తున్న బాలికలు పాల్గొన్నారు.


# నేటి నుండి అయ్యప్ప ఆలయ 24వ వార్షికోత్సవం

యైటింక్లయిన్ కాలనీ తెలుగు వెలుగు

పారిశ్రామిక ప్రాంతంలోని శ్రీ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయ 24వ వార్షికోత్సవాలు మూడు రోజుల పాటు ఆలయంలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ అధ్యక్షుడు కాల్వ చంద్రశేఖర్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఈ వార్షికోత్సవంలో సజీవ నంబూద్రి, గురుస్వామి ఆశీస్సులతో, ఆలయ గురుస్వామి అద్దెంకి సారంగాచారి, ఆలయ అర్చకులు దేవ్ ప్రకాష్ పాండే ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 23న ఆదివారం ఉ. 6 గంటల నుండి గోపూజ,గురు ప్రార్ధన, గణతి పూజ, స్వస్తిపుణ్యాహవాచనం నాంధీ పంచగవ్య ప్రాశన,మాలాధారణ అఖండ దీప స్థాపన, ధ్వజారోహణం, యాగశాల ప్రవేశము, నవగ్రహ, యోగిని,వాస్తు, క్షేత్రపాలిక, సర్వతో భద్ర మండల దేవత స్థాపన మూలమంతా జప తర్పణాదులు

గణపతి, నాగరాజ్ స్వామికి పల పంచామృతాభిషేకములు, తీర్థ ప్రసాద వితరణ, మధ్యాహ్నం 1 గం.కు అన్న ప్రసాద వితరణ,24న





సోమవారం ఉ:6.00 గం.ల నుండి గణపతి ప్రార్ధన, స్థాపిత దేవతారాధనలు,

మాలికాపురోత్తమ్మ అమ్మవారికి ఫల పంచావృతాభిషేకములు, గణపతి హెూమం,మహా మంగళప్రద రుద్ర సహిత చండీ హవనం, మూలమంత్ర జప హెూమములు బలి ప్రధానము స్థాపిత దేవతారాధనలు, రాజోపచార సేవ , తీర్థ ప్రసాద వితరణ, 25న మంగళవారం ఉ. 6 గం.ల నుండి గణపతి ప్రార్ధన, దేవాలయములకు శిఖరమునకు సుబ్రహ్మణ్య స్వామికి, అయ్యప్ప స్వామి మూలవిరాట్ లకు వివిధ మంగళ ద్రవ్యాలతో పల



పంచామృతాలతో

మహా అభిషేకము, మహా పూర్ణాహుతి దేవాలయ సంపోక్షణ, అవబృతం, మహా హారతి మహా మంత్రపుష్పం, వైదిక నిర్వహణ బ్రహ్మశ్రీ ఖండవల్లి ఆదిత్య శర్మ చే బ్రాహ్మణ మహాదాశీర్వచనం ఉంటుందని అన్నారు. సాయంత్రం 6:30 గంటలకు ఆలయ గురుస్వామి అద్దెంకి సారంగాచారిచే మహా పడిపూజ మహెూత్సవం, హారతి హరివరాసనం, తీర్థ ప్రసాద వితరణ అల్పాహారం ఉంటుందని అన్నారు. కావున భక్తులు సపరివారంగా పూజ కార్యక్రమములకు విచ్చేసి స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి కృపకు పాత్రులు కావాలని కోరారు.

# తక్కువ సిబ్బంది ఎక్కువ ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రైమరీ స్కూల్ హెడ్ మాస్టర్.పేరుకు మాత్రమే హెడ్ మాస్టర్

- ప్రాథమిక పాఠశాలల్లో ప్రత్యేక సిబ్బందిని వెంటనే నియామకం చేయాలి
- ఎస్ జి టి ఫోరమ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు అనిల్ కుమార్ రెడ్డి డిమాండ్.

కరీంనగర్ తెలుగు వెలుగు నవంబర్ 21

బోధనేతర కార్యక్రమాల వల్ల నాణ్యమైన విద్యా బోధన చేయలేక పోతున్న ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు.ఒకప్పుడు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు బోధనకు పరిమితం అయ్యి సమాజానికి విలువలతో కూడిన విద్యార్థులను అందించడం జరిగింది అనే విషయం అందరికీ విధితమే నేడు వివిధ రకాల బోధనేతర కార్యక్రమాల వల్ల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు నానా రకాలుగా ప్రయాసపడుతున్నారు. ఉదయం ప్రార్ధన చేయించే పి.ఈ టిలు లేకపోవడంతో ఎస్ జి టి లలో ఎవరో ఒకరు ఆ బాధ్యత తీసుకొని ప్రార్ధన సజావుగా అయ్యేట్టు తమది కానీ వృత్తి నిర్వర్తిస్తున్నారు.తదుపరి ఫేషియల్ జనరల్ అటెండెన్స్, విద్యార్థుల సంఖ్య ను బట్టి మధ్యాహ్నా భోజన కార్యక్రమం, పాఠశాలకు హాజరు కానీ విద్యార్థుల ఇంటికి వెళ్ళి విషయాలు సేకరించడం, వెంటనే రాగి జావ చేయించి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకు రావడం , ఆ తదుపరి మధ్యాహ్నా భోజన వివరాలు ఆన్లైన్ లో అప్లోడ్ చేయడం, మరి కాసేపటికే మధ్యాహ్నా భోజనం వడ్డించడం ,ఆ వెంటనే విద్యార్థుల మూత్ర శాలలు పరిశుభ్రంగా ఉన్నాయో లేవో పరిశీలించి తగు ఏర్పాట్లు చేయడం, పలు రకాల కారణాలతో పాఠశాలను సందర్శించే తల్లి తండ్రుల సందేహాలు తీర్చడం, ఆ వెంటనే బడి తోట పని, ఆ వెంటనే విద్యార్థుల కు లైబ్రరీ పుస్తకాలు చదివించడం, అవకాశం దొరికితే ఏదైనా ఒక తరగతి కి పాఠం చెప్పడం, ఆ వెంటనే విద్యార్థులకు మళ్ళీ విరామ సమయం రావడం, ఆ సమయంలో విద్యార్థుల కు ఆటల పీరియడ్ సక్రమంగా జరిగే విధంగా చూడటం, ఆటల్లో ఎవరికైనా స్వల్ప గాయాలు తగిలితే ,ఆ గాయాలు తగిలిన విద్యార్థులకు ప్రథమ చికిత్స నిర్వహించి తల్లి తండ్రులకు సమాచారం ఇవ్వడం ,ఆ వెంటనే అధికారుల ద్వార స్ప్రెడ్ షీట్స్ డేటా వెంటనే నింపాలని వాట్సప్ సమాచారం రావడం , ఇలా ఒకటా?? రెండా?? అసలు ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు అధికారులు కనీస అవసరాలు తీసుకునే సమయం అయినా ఇస్తున్నారా?? అసలు ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు మానవ హక్కులు వర్తిస్తాయా?? అనే సందేహం కలుగుతుంది.

అక్టోబర్ 2025 నుండి మధ్యాహ్నా భోజన బిల్లులు ఆన్లైన్ లో రూపొందించాలి అనే అదనపు కార్యక్రమం ప్రవేశ పెట్టడం ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు తలకు మించిన భారంగా మారింది. గతంలో

మధ్యాహ్నా భోజన బిల్లులను రక రకాల ఫార్మాట్ లలో నింపడం జరిగింది, ఎస్ సి ఎస్ టి జనరల్ స్టూడెంట్స్ బిల్లులు ఎగ్ బిల్లు, జనరల్ బిల్లు, ఎస్ సి బిల్లు, యస్ టి కుక్ కం హైపర్ బిల్లు తయారు చేసి సమర్పించడం జరిగేది. అక్టోబరు 2025 నెల నుండి ఆన్లైన్ లో మధ్యాహ్నా భోజన బిల్లులు తయారు చేసి అధికారులకు సమర్పించడం అదనం.

ఉన్నత పాఠశాలల్లో బోధనేతర కార్యక్రమాలు నిర్వహించడం కోసం ప్రత్యేక సిబ్బందినీ కేటాయిస్తున్న ప్రభుత్వ అధికారులకు, ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు అనుభవిస్తున్న శ్రమ కనిపించడం లేదా?? ప్రాథమిక పాఠశాలల పట్ల అధికారులు ఎందుకు నిర్లిప్తత ప్రదర్శిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రాథమిక పాఠశాలలో ఉన్నటువంటి సమస్యల పరిష్కారం కోసం ప్రాథమిక పాఠశాలలలో వెంటనే బోధనేతర కార్యక్రమాల నిర్వహణ కొరకై సిబ్బందిని నియమించాలి.అని ఎస్ జి టి ఫోరమ్ తెలంగాణ తరపున ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాముజి

మధ్యాహ్నా భోజన బిల్లులు ఎంఆర్సి లో ఉండే సిబ్బందితో చేయించాలని ఎస్జీటీ ఫోరం తరుపున ప్రభుత్వాన్ని కోరుతున్నాము.

# భారత్ ను విశ్వ గురువుగా నిలిపే మహా యజ్ఞంలో పాల్గొందాం రండి

- బూర్ల దక్షిణామూర్తి, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ తెలంగాణ ప్రాంత సదస్యులు.

కరీంనగర్ తెలుగు వెలుగు

రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ప్రారంభించి 100 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా జన్మ శతాబ్ది ఉత్సవాలు దేశమంతా ఘనంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా నవంబర్ 23 నుంచి డిసెంబర్ 10వ తారీకు వరకు ఇంటింటి జనజాగరణ కార్యక్రమం ఆర్ఎస్ఎస్ చేపట్టింది. ఇందులో భాగంగా రామచంద్రపూర్ కాలనీ లో ఉత్సవాల ప్రారంభ సందర్భంగా ఇంటింటికి పంపిణీ చేసే కరపత్రాలు, స్టిక్కర్ లను స్థానిక హనుమాన్ ఆలయంలో ఉంచి పూజలు నిర్వహించడం జరిగింది .దేశమంతా సౌభాగ్యంతో, సాంస్కృతిక వికాసంతో పరిఢవిల్లాలని కోరుకోవడం జరిగింది. తదనంతరం ప్రధాన వక్తగా విచ్చేసిన



రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ప్రాంత కార్యకారిణి సదస్యులు బూర్ల దక్షిణామూర్తి ఈ కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడుతూ సమర్థ భారతాన్ని నిర్మించే దిశగా రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ పనిచేస్తుందని, డాక్టర్ కేశవ బలిరాం హెడ్గేవార్ స్థాపించిన ఆర్ఎస్ఎస్ నేటికి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్నదని, ప్రపంచంలోనే అతిపెద్ద సామాజిక సేవా సంస్థగా రూపుదిద్దుకొని ముందుకు వెళ్తున్నదని వారు తెలిపారు.

హిందుత్వం ఒక ఆరాధన పద్ధతో లేక మతమో కాదని ఇది ఒక జీవన పద్ధతి అని ,ధర్మం ఆధారంగా సమాజాన్ని ఐక్యంగా ఉంచే ఒక విశాల భావన ఆర్ఎస్ఎస్ అనుసరిస్తుందని వారు తెలిపారు.

వ్యక్తి నిర్మాణమే దేశ నిర్మాణంగా భావిస్తూ సంఘ కార్య పద్ధతి ద్వారా భరతమాతను, భగవాధ్వజంను ప్రధాన ఆరాధ్య దైవాలుగా భావించి సామాజిక వికాసం దిశగా ఈ సంస్థ పనిచేస్తుందని వారు పేర్కొన్నారు.

సంఘ శతాబ్ది సందర్భంగా సమాజంలో సామాజిక సమరసత, పర్యావరణ పరిరక్షణ, స్వ ఆధారిత జీవనం, పౌరవిధుల ఆచరణ, కుటుంబ ప్రబోధన్ ప్రధాన అంశాలుగా సంస్కృతి పరిరక్షణ ధ్యేయంగా సంఘం ముందుకు వెళు తుందని కావున ప్రజలందరూ ఈ జన్మ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా పంచ పరివర్తనను పాటిస్తూ సామాజిక సమరసతకు తోడ్పడుతూ సాంస్కృతిక వికాసం తద్వారా దేశ పరమ వైభవ స్థితి సాధించుటకు భారత్ను విశ్వ గురువుగా నిలుపుటకు కంకణబద్దులు కావాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న స్థానిక మాజీ కార్పొరేటర్ శ్రీమతి చొప్పరి జయశ్రీ వేణు మాట్లాడుతూ

రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ధర్మ పరిరక్షణకు భారతీయ సాంస్కృతిక వికాసానికి అహర్నిశలు కృషి చేస్తుందని మనుషుల మధ్య ప్రేమానుబంధాలను దేశభక్తిని నిర్మాణం చేస్తుందని వ్యక్తి నిర్మాణమే దేశ నిర్మాణంగా భావించి వ్యక్తి నిర్మాణం దిశగా ఆర్ఎస్ఎస్ కృషి చేస్తుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో బస్తీ ప్రముఖ్ రాజేశ్వరరావు, గాజుల రవీందర్, కొత్త మహేందర్ రెడ్డి,

బద్దం రవీందర్ రెడ్డి, దేవసాని రమేష్, సార శ్రీనివాస్, స్వరాట్, లక్ష్మీపతి, సిహెచ్.శ్రీనివాస్, కుమార్, కొమురయ్య, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# సీఎంపిఎఫ్ లెక్కలు, పుస్తకాలు, చిట్టిలను వెంటనే ఇవ్వాలి

**-ఇఫ్టూ నాయకులు ఐ. కృష్ణ, ఏ వెంకన్న**






**యైటింక్లయిన్ కాలనీ తెలుగు వెలుగు**

సింగరేణి కాంటాక్ట్ కార్మికులకు సీఎంపిఎఫ్ లెక్కలు పుస్తకాలు చిట్టీలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్(ఐఎఫ్టీయు) ఆధ్వర్యంలో శనివారం ఆర్జీ-2 డివిజన్ పరిధిలో జిఎం కార్యాలయం ముందు ధర్నా నిర్వహించిచారు. ఆనంతరం జీఎం వెంకటయ్యను కలిసి పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఆనంతరం ఇఫ్టూ రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ.వెంకన్నలు మాట్లాడుతూ సింగరేణిలో ఆర్జీ-2 డివిజన్ పరిధిలో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు గత 4సంవత్సరాలుగా కాంట్రాక్టు కార్మికుల యొక్క సీఎంపిఎఫ్ పూర్తి లెక్కలు లేవని, ఎంత జమ అయినాయో వివరాలు నేటికీ పుస్తకాల రూపేన గాని చిట్టీలు ఇవ్వలేదన్నారు. దీనివల్ల కార్మికులు ఆందోళనకు గురవుతున్నారని, కొంతమంది కార్మికులు పని నుండి దిగిపోయిన వాళ్లకు సంబంధించి చనిపోయిన కార్మికులకు సంబంధించిన రికవరి కాబడిన డబ్బులు దరఖాస్తు చేసుకున్న వారికి నేటికి ఇవ్వడం లేదన్నారు. కొంతమంది కార్మికులు లోన్ పెట్టుకున్న వారికి కూడా లోన్ ఇవ్వడం లేదన్నారు. ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం సీఎంపిఎఫ్ అధికారులు వెంటనే స్పందించి కాంట్రాక్టు కార్మికులకు తగిన విధంగా సీఎంపీఎఫ్ పూర్తి వివరాలు అందే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

ఈ ధర్నా కార్యక్రమంలో ఇఫ్టూ రాష్ట్ర నాయకులు ఈ. నరేష్, బి. అశోక్, ఐ. రాజేశం, బుచ్చమ్మ, పి మేరీ, వి రాజనర్స్, జె. నిర్మల, కే. శారద, బండ పద్మ , పి. సమ్మక్క, కే రాజేశ్వరి, ఇరుగురాళ్ల గట్టయ్య , తదితరులు పాల్గొన్నారు.

# పంచ పరివర్తన్ తో సమాజంలో పరివర్తన....







**- గడప గడపకి పంచ పరివర్తన్ విషయాలు తెలియజేసేందుకే ఆర్ఎస్ఎస్ గృహ సంపర్క్ అభియాన్..**

**- పంచ పరివర్తనతో సమాజంలో మార్పు , చైతన్యం....**

**- ఆర్ఎస్ఎస్ కరీంనగర్ విభాగ్ బాధ్యులు సీఏ నిరంజనాచారి, పాక సత్యనారాయణ, డాక్టర్ రమణాచారి.**

**కరీంనగర్ తెలుగు వెలుగు**

శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ పిలుపునిచ్చిన పంచ పరివర్తన్ విషయాలు సమాజంలో పరివర్తన తీసుకురావడానికి ఎంతగానో దోహదపడతాయని , పంచ పరివర్తన్ తో సమాజంలో మార్పు , చైతన్యం పరివర్తన వస్తుందని ఆర్ఎస్ఎస్ కరీంనగర్ విభాగ్ బాధ్యులు సీఏ నిరంజనాచారి, పాక సత్యనారాయణ, డాక్టర్ రమణాచారి అన్నారు. ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలలో భాగంగా శనివారం రోజున గృహ సంపర్క్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కరీంనగర్ పట్టణంలోని పలు దేవాలయాల వద్ద స్వయం సేవకులు, ఆర్ఎస్ఎస్ బాధ్యులు ముందుగా పూజలు నిర్వహించి , గృహ సంపర్క్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ ప్రోగ్రాం లో భాగంగా ఆయా ప్రాంతాల్లో పాల్గొన్న ఆర్ఎస్ఎస్ బాధ్యులు సీఏ నిరంజనా చారి, పాక సత్యనారాయణ, డాక్టర్ రమణాచారి లు మాట్లాడుతూ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ వందేళ్లు పూర్తి పూర్తిచేసుకుని, నేడు ప్రపంచంలోనే అతిపెద్ద సామాజిక సంస్థగా రూపుదిద్దుకుందని తెలిపారు. సంఘం గురించి తెలుసుకోవాలనే ఆసక్తి సమాజంలో పెరిగిందన్నారు. ఆ దిశలోనే ఆర్ఎస్ఎస్ ప్రతి ఇంటికి చేరుకోవడానికి గృహ సంపర్క్ అభియాన్ పేరిట కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా నేటి నుండి నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్వయంసేవకులు గడప గడపకు వెళ్లి పంచ పరివర్తన్ విషయాలు సామాజిక సమరత, కుటుంబ ప్రబోధన్ , పర్యావరణ పరిరక్షణ, సంస్కృతి , సాంప్రదాయాలు, పౌర నియమాలు అనే ఐదు విషయాలు, ప్రాముఖ్యత గురించి సవివరంగా తెలియజేస్తారన్నారు. సమాజంలో పరివర్తన తీసుకురావడానికి ఐదు విషయాలను పరిగణలోకి తీసుకొని ఆచరించినట్లయితే సమాజంలో మార్పు, చైతన్యం , పరివర్తన వస్తుందన్నారు. ముఖ్యంగా గత 100 సంవత్సరాలుగా సంఘము సమాజ పరివర్తన అనే మహా యజ్ఞాన్ని నిరంతరాయంగా హిందూ సంఘటన తో కొనసాగిస్తుందన్నారు . సంపూర్ణ సమాజాన్ని సంఘటితం చేయడం కోసం ఆర్ఎస్ఎస్ చేస్తున్న కృషి కి సమాజంలోని అన్ని వర్గాలు తోడ్పాటు అందించి నప్పుడే దేశం ఉన్నత స్థితికి చేరుకుంటుందని వారు ఈ సందర్భంగా తెలిపారు

# మల్లాపూర్ మండలం లో బాల్య వివాహాలపై అవగాహన సదస్సు చట్టరీత్య నేరం సఖి శారద .







**జగిత్యాల తెలుగు వెలుగు నవంబర్ 22**

మల్లాపూర్ పట్టణ కేంద్రంలోని మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మల్లాపూర్ పట్టణంలోని ప్రభుత్వ కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో ముందుగా విద్యార్థులకు బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం అనే అంశంపై ఎక్సమ్ కండక్ట్ చేయడం జరిగింది.బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సఖి కేంద్రం నుండి శారద మాట్లాడుతూ,

బాల్య వివాహాల నిరోధక చట్టం- 2006 ప్రకారం 18 సంవత్సరాల లోపు అమ్మాయికి 21 సంవత్సరంలోపు అబ్బాయికి వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని అందుకు రెండు సంవత్సరాల జైలు శిక్ష మరియు లక్ష రూపాయల వరకు జరిమానా విధించబడునని అదేవిధంగా బాల్యవివాహాల వల్ల పిల్లలకు భవిష్యత్తులో మానసిక శారీరక ఎదుగుదల ఆగిపోతుందని అలాగే బాలబాలికలు మత్తు కి బానిస అవ్వడం మరియు మొబైల్ ఫోన్స్ కి దూరంగా ఉండాలని అలాగే 18 సంవత్సరాల లోపు బాలబాలికలకి రక్షణ సంరక్షణ అవసరమైన పిల్లల కొరకు 24 గంటలు పనిచేసే ఉచిత అత్యవసర ఫోన్ సేవా ఉన్నదని చైల్డ్ హెల్ప్ లైన్1098 పోలీస్ శాఖ విభాగం 100, సఖి కేంద్రం 181 పోన్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విద్యార్థులకు ఫస్ట్ సెకండ్ బహుమతులు కూడా ఇవ్వడం జరిగింది.బాల్య వివాహాలు లేని భారతదేశ కోసం ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్రీలత, హెల్త్ సూపర్వైజర్ శకుంతల, ఆశ వర్కర్స్, విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# ఆర్చిడ్ స్కూల్లో ఘనంగా సైన్స్ పెయిర్ ప్రదర్శన.

**- విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయాలి.**

**- ఆర్చిడ్ స్కూల్ కరెస్పాండెంట్ మధు, ప్రిన్సిపల్ కవిత.**





**తెలుగు వెలుగు జవహర్ నగర్**

విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయాడానికి,సైన్స్ ప్రదర్శనలు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయని ఆర్చిడ్ స్కూల్ కరెస్పాండెంట్ మధు, ప్రిన్సిపల్ కవిత అన్నారు. జవహర్ నగర్ మున్సిపల్ పరిధిలోని బాలాజీ నగర్ లో శనివారం ఆర్చిడ్ కాన్సెప్ట్ స్కూల్లో విద్య, విజ్ఞాన (సైన్స్ పెయిర్) ప్రదర్శన వేడుకలు ఘనంగా నిర్వహించారు. సైన్స్ ఫెయిర్లో భాగంగా పాఠశాలలోని విద్యార్థినీ, విద్యార్థులు రోజువారీ జీవితంలో సైన్స్ ప్రాముఖ్యత, దాని ఉపయోగాలు పట్ల ప్రజలలో అవగాహన కల్పించేందుకు, పలు రకాల ప్రాజెక్ట్ లను సొంతంగా తయారు చేసి, ప్రదర్శనలో వాటి పనితీరును తోటి విద్యార్థులు, తల్లిదండ్రులకు వివరించారు. విద్యార్థులు ఏర్పాటు చేసిన ప్రదర్శనలను తల్లి తండ్రులు, ఉపాధ్యాయులు, పలువురు తిలకించి వారిని అభినందించారు. విద్యార్థులు తయారు చేసిన ప్రదర్శనలు ఆది మానవుల పరిణామం, రామాయణం, మహా భారతం, లో ఉన్న అంశాలపై నీతి బోధన పలువురిని ఆకట్టుకున్నాయి. సూర్యరశ్మి ద్వారా విద్యుత్తు ఉత్పత్తి, నీటి చక్రం ద్వారా ఉచిత శక్తి వినియోగం, సోలార్ స్మార్ట్ సిటీ, రెయిన్ సెన్సార్, వేస్ట్ వాటర్ ట్రీట్మెంట్, వేస్ట్ మేనేజ్మెంట్, సోలార్ సిస్టమ్, స్క్రాచ్ సాఫ్ట్వేర్, పైథాన్, సోలార్ పవర్ ఇరిగేషన్ సిస్టమ్, వేదిక్ మ్యాథ్స్, ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. భావితర శాస్త్రవేత్తలుగా నమూనాలను తయారు చేసి పలువురిని ఆలోచింపజేశారు. సైన్స్, గణితం, ఆంగ్లము, తెలుగు, హిందీ తదితర సబ్జెక్టులకు సంబంధించి సుమారు 100 ప్రదర్శనలు ఏర్పాటు చేశారు.

# ఎన్నికల పూట మళ్లీ మహిళలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం



**బెజ్జంకి, తెలుగు వెలుగు**

గత ప్రభుత్వంలో 18 సంవత్సరాల నుండి ప్రతి ఒక్క మహిళకు బతుకమ్మ చీరలు పంపిణీ చేయడం జరిగింది, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సంఘం లో ఉన్న వాళ్ళకు మాత్రమే అని చెప్పి మహిళను మోసం చేస్తూ తన దుర్బుద్ధిని మరోసారి బయటపెట్టింది, మహిళలకు 2500 ఇస్తామని చెప్పి ఆడబిడ్డ పెళ్లికి కళ్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం అని చెప్పి విద్యార్థులకు స్కూటీలు అని చెప్పి ఇలా మహిళా మణులను పంచాయతీ ఎన్నికలు ఉన్నాయని మభ్యపెట్టి మళ్లీ మహిళలను మోసం చేయడానికి మరో కోణంలో ఈ ఇందిరమ్మ చీరలు మహిళా సంఘాలలో ఉండే సభ్యురాళ్లకే అని కాంగ్రెస్ మరో మారు ఆడపడుచులను మోసం చేస్తుంది , మిగతా మహిళలకు ఓట్లు లేవా 18 సంవత్సరాల నిండిన ఆడపిల్లలు మీకు ఓట్లు వేయరా ఇప్పటికైనా మహిళలు కాంగ్రెస్ ప్రభుత్వం చేసే మోసాన్ని మా ఆడపడుచులు గ్రహించాలని రాబోయే స్థానిక ఎలక్షన్లలో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి కనగండ్ల కవిత తిరుపతి మండలంలోని మహిళలను కోరారు

# ఆటో బోల్తా...ఇరువురికి గాయాలు..



**బెజ్జంకి, తెలుగు వెలుగు**

మండలంలోని దాచారం గ్రామ స్టేజీ సమీపాన శనివారం ఆటో బోల్తా పడ్డ ఘటనలో దేవక్కపల్లి గ్రామానికి చెందిన ఇరువురు మహిళలు గాయపడ్డారు. గాయాల పాలైన వారిని స్థానికులు అంబులెన్స్ లో కరీంనగర్ లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మండల కేంద్రంలోని సత్యార్జున ఫంక్షన్ హాలులో జరిగిన చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని తిరుగు ప్రయాణంలో ప్రమాదవశాత్తు బోల్తా పడ్డట్లు తెలిపారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ఆధ్యాత్మికతతో మానవుడికి ఆరోగ్యం.

**- మనసు శాంతితో ప్రతి రోజు శ్లోకాలు కంఠస్థం చేయాలి.**



**ఆళ్లపల్లి తెలుగు వెలుగు**

విశ్వహిందూ పరిషత్ వారి ఆధ్వర్యంలో, భవద్గీతలోని 6వ అధ్యాయంలో 47 శ్లోకాలు కంఠస్థ పోటీలు నిర్వహించడం జరిగినది, ఈ యొక్క కార్యక్రమం విశ్వ హిందు పరిషత్ జిల్లా మందిర అర్చకపురహిత్ సహ ప్రముక్ గుండెబోయిన రామకృష్ణ వారి సారధ్యంలో జరపడం జరిగినది, మండల స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు సాధించిన వారికి , ఆళ్ళపల్లి ఎం.పీ.డీ.వో. డి.శ్రీనివాస్ గారి చేతుల మీదుగా ప్రథమ బహుమతి, ఆళ్లపల్లి ఎం.ఈ.ఓ. గారి చేతుల మీదిగా ద్వితీయ బహుమతి, కే.జీ.బీ.వీ పాఠశాల, ఎస్. ఓ. సరోజిని గారి చేతుల మీదుగా తృతీయ బహుమతులను ఇవ్వడం జరిగినది. బహుమతులు సాధించిన విద్యార్థులు, ప్రథమ బహుమతి, జెడ్ పి హెచ్ ఎస్ ఆళ్ళపల్లి విద్యార్థిని కసనబోయిన చరణ్య, ద్వితీయ బహుమతి, కే.జీ.బీ.వీ పాఠశాల విద్యార్థిని మేకల హర్షిత, తృతీయ బహుమతి రేసు చేతన్, విద్యార్థినీ విద్యార్థులు సాధించడం జరిగినది. ఈ యొక్క కార్యక్రమంలో, ఉపాధ్యాయులు, సురేఖ, వీరన్న, బాలాజీ, గార్లు పాల్గొనడం జరిగింది.

# టి పి యు ఎస్. మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల ఎన్నిక





**కొడిమ్యాల తెలుగు వెలుగు**

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలో శనివారం తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం సభ్యుల సమావేశం జరిగింది.ఈ సందర్భంగా తపస్ మండల అధ్యక్షులుగా ఏనుగు ఆదిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా అంకం రాజ గంగయ్య లను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ మాపై నమ్మకం ఉంచి మమ్ములను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు తపస్ సభ్యులకి ధన్యవాదాలు తెలిపారు.తపస్ అభివృద్ధికి ఎల్లవేళల కృషి చేస్తామని అన్నారు. ఎన్నికల పరిశీలకులుగా తపస్ జిల్లా కార్యదర్శి గోనెపల్లి శ్రీనివాస్, పూడూరు కాంప్లెక్స్ కన్వీనర్ వెంకటేశం ఎన్నికల అధికారులుగా వ్యవహరించారు. రాష్ట్ర కార్యదర్శి వీరమల్ల వెంకటరమణరావు మాట్లాడుతూ సీనియర్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయించాలని, పీఆర్సీ ప్రకటించాలని, పెండింగ్ లో ఉన్న 5 డి ఏ లకు జీ ఓ విడుదల చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు మారం పెల్లి శ్రావణి, బొమ్మ సురేష్, కళ్యాణ్ , రాజన్న,మండల బాధ్యులు మన్మధ రెడ్డి,గుడి భూపతి రెడ్డి, మోహన చారి, కొండూరి సతీష్, క్రాంతి కుమార్,తిరుమలరెడ్డి, శ్రీధర్ ,విజయ్ కుమార్, ఐలయ్య , నాగ రాజు,దేవరాజం,గన్ను పద్మారాణి, బొమ్మెన కవిత,వేముల స్వాతి, పల్లవి , శిరీష, మునీశ్వరి, పద్మ, గీత, మమత,తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గం కోసం కలసి పనిచేస్తున్నా స్టేషన్ ఘనాపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**తెలుగు వెలుగు హనుమకొండ,నవంబర్22**

ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై ఈ నెల 23వ తేదీలోపు సమాధానం ఇవ్వాలని స్పీకర్ నోటీసు ఇచ్చినట్లు స్టేషన్ ఘనాపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. ఈ నోటీసులపై మరింత సమయం కావాలని స్పీకర్‌ను కోరినట్లు పేర్కొన్నారు. దీనిపై ఆయన సానుకూలంగా స్పందించినట్లు చెప్పారు. స్పీకర్ ఇచ్చిన సమయంలోగా వివరణ ఇస్తానని వెల్లడించారు. స్పీకర్ నిర్ణయానికి కట్టుబడి ఉంటానని చెప్పారు. నియోజకవర్గ అభివృద్ధి కోసమే కాంగ్రెస్‌తో కలిసి పనిచేస్తున్నట్లు వెల్లడించారు. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గానికి పెద్దఎత్తున అభివృద్ధి ఫలాలు అందుతున్నాయి. ప్రతి గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాను. కడియం శ్రీహరి భయపడడు. ఉప ఎన్నికలు వచ్చిన పక్షంలో కచ్చితంగా మళ్లీ పోటీ చేస్తా. ప్రజలు ఆశీర్వదిస్తారన్న నమ్మకం నాకు ఉందని కడియం అన్నారు. ఇందులో రాజకీయం లేదన్నారు.

# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

# టీయూడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతి

**- ఇండ్ల స్థలాలు, అక్రిడేషన్ల ప్రక్రియ ప్రారంభించాలని కోరిన జర్నలిస్టులు**




**తెలుగు వెలుగు గోదావరిఖని ప్రతినిధి:- నవంబర్ 22**

దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని శనివారం టీయూడబ్లుజేఫ్ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో వినతిపత్రం అందజేశారు. సంఘం రాష్ట్ర కార్యదర్శి పైడాకుల భిక్షపతి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. రాష్ట్రంలో జర్నలిస్టుల పరిస్థితులు దారుణంగా మారాయని, అనేక ఒడిదొడుకుల మధ్య వృత్తి బాధ్యతలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉండే మీడియాకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహకారం అందించాలని, జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు.

**ఇండ్ల స్థలాలు కేటాయించాలి..**

రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నో ఏళ్లుగా వృత్తి బాధ్యతలు నిర్వహిస్తున్న అనేక మంది జర్నలిస్టులకు కేటాయించేలా ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపాలని కోరారు. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో జర్నలిస్టులకు అనుకూలంగా కొత్త విధానం ద్వారా ఇండ్ల స్థలాలు ఇచ్చేలా ప్రభుత్వం ఆలోచించాలని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా జర్నలిస్టులకు కొత్త ఆరోగ్య బీమా పథకాన్ని ప్రవేశపెట్టాలని, వెంటనే హెల్త్ కార్డులు జారీ చేసి ప్రైవేటు, కార్పొరేట్ ఆస్పత్రుల్లో వైద్యం అందేలా ప్రభుత్వం చర్య తీసుకోవాలని కోరారు.

**అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్లు ఇవ్వాలి..**

కొత్త అక్రిడిటేషన్ కమిటీలను ఏర్పాటు చేసి వెంటనే అర్హులైన జర్నలిస్టులందరికీ కొత్త అక్రిడిటేషన్ కార్డులివ్వాలివ్వాలని ఆ వినతిపత్రంలో కోరారు. దీంతో పాటు ఇతర రాష్ట్రాల్లో మాదిరిగా రిటైరైన జర్నలిస్టులకు పెన్షన్ పథకాన్ని అమలు చేయాలన్నారు. పలు సంఘటనల్లో రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులపై దాడులను అరికట్టాలని, దీని కోసం ప్రభుత్వం ప్రత్యేక చట్టాన్ని తేవాలని కోరారు.

**మహిళా జర్నలిస్టులను ప్రోత్సహించాలి..**

జర్నలిజంలో మహిళలది ప్రత్యేక స్థానమని ఆ జర్నలిస్టులకు పని చేసే కార్యాలయం నుంచి ఇంటి వరకు రాత్రి పూట రవాణా సదుపాయం కల్పించాలని, ప్రభుత్వం మీడియా సంస్థలు వారికి ప్రత్యేక సదుపాయాలు కల్పించాలని కోరారు.

**ఎంపానల్‌లో చేర్చాలి..**

అర్హత ఉన్న చిన్న, మధ్య తరహా పత్రికలన్నింటికి అవకాశం కల్పించి వాటిని ఎంపానెల్మెంట్లో చేర్చి వారికి కూడా ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని అవకాశాలు కల్పించాలి. జర్నలిస్టుల దయనీయ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని వెంటనే పై సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకునేలా ప్రభుత్వానికి సిఫారసు చేయాలని కోరారు. టీయూడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి భిక్షపతి ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా కమిటీ, కలెక్టరేట్ ఏవో దురుశెట్టి శ్రీనివాసకు ఈ వినతిపత్రాన్ని అందజేశారు. ఆయన వెంట జర్నలిస్టులు, కమిటీ సభ్యులు రమేష్, రాజు, శివ, లింగన్న, పూసల రవి, కోటేష్, క్రాంతికిరణ్, రాజ్ కుమార్, సంపత్ కుమార్,శోభన్ బాబు, ఉన్నారు.

## కేంద్రం లేబర్ కోడ్‌ను ఉపసంహరించాలి

## ఒంగోలులో సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా

**తెలుగు వెలుగు ఒంగోలు,నవంబర్22 :**

కేంద్ర ప్రభుత్వం నోటిఫై చేసిన లేబర్ కోడ్ ఉత్తర్వులను ఉపసంహరించా లని కోరుతూ ఏపీ బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఒంగోలు నగర కమిటీ ఆధ్వర్యంలో బైపాస్ సెంటర్లో నిరసన తెలిపారు. లేబర్ కోడ్ ఉత్తర్వులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి యూనియన్ కార్యదర్శి ఎస్ డి హుస్సేన్ అధ్యక్షత వహించారు. సిఐటియు జిల్లా కార్యదర్శి జి రమేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికులు కార్మిక సంఘాలు ప్రతిపక్ష పార్టీలు వ్యతిరేకిస్తున్న వారి ఆందోళనను పరిగణలోకి తీసుకోకుండా నోట్గి÷ ఉత్తర్వులను ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండించారు. వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. చాలా సంవత్సరాల క్రితం సాధించుకున్న 29 చట్టాలను కలిపి నాలుగు లేబర్ కోడ్లుగా చేశారు. దీని వలన కార్మికులు వేతనాలు కోల్పోవడం సౌకర్యాలు తగ్గిపోవడం లేబర్ ఆఫీస్ జోక్యం లేకపోవడం వంటి చర్యలు జరుగుతాయి అంతిమంగా కార్మికులు నష్టపోతారు. కాబట్టి వెంటనే లేబర్ కోడ్లను ఉపసంహరించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు కే తిరుపతయ్య వెంకటేశ్వర్లు సిహెచ్ రామారావు తదితరులు పాల్గొన్నారు.

# రాంపూర్ శ్రీ వెంకటేశ్వర స్వామినీ దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే

**కామారెడ్డి తెలుగు వెలుగు**

పిట్లం మండలం రాంపూర్(కలన్) గ్రామంలోనీ వెంకటాద్రి గుట్టపై వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ విగ్రహ ప్రతిష్టాపన, శ్రీ లక్ష్మీ గోదాదేవి సహిత గరుడ,ధ్వజస్తంభ,శిఖర,ద్వారపాలక విగ్రహ ప్రతిష్ట,మహా కుంభాభిషేక కార్యక్రమంలో జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే పాల్గొన్నారు. ఆలయంలో శనివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు జుక్కల్ నియోజకవర్గ ప్రజలందరికీ ఉండాలని,ప్రజలందరూ ఆయురారోగ్యాలతో,సుఖ సంతోషాలతో ఉండాలని ఆ దేవుణ్ణి వేడుకోవడం జరిగిందని తెలిపారు.మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే





కు ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించి,జ్ఞాపికను అందజేశారు.అనంతరం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం అభివృద్ధికి కృషి చేసిన పోచారం శంభు రెడ్డిని మాజీ ఎమ్మెల్యే షిండే శాలువాతో ఘనంగా సన్మానించారు.అనంతరం మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.శనివారం 2వ రోజు శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ శిఖర ద్వారా పాలక విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని ఆలయ ధర్మకర్త,శాశ్వత అధ్యక్షులు శంభురెడ్డి,ప్రేమల దంపతులు నిర్వహించారు.అనంతరం వివిధ గ్రామాల నుండి వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.ఆలయ కమిటీ సభ్యులు ఈ కార్యక్రమానికి విచ్చేసిన వివిధ పార్టీల నాయకులను శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు,గ్రామ ప్రజలు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఏకతాటి పై నడిపించిన మహనీయుడు

**కోరుట్ల, తెలుగు వెలుగు**

భారత దేశంలోని ప్రజలను చైతన్యపరిచి, ఏకతాటిపై నడిపించిన మహనీయుడు "ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్" అని ఎమ్మెల్సీ అంజిరెడ్డి అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని మినీ స్టేడియంలో యూనీటి మార్చ్ ఎక్ భారత్ అత్మనిర్భర్ భారత్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అంజిరెడ్డి మట్లాడుతూ

దేశంలో ఎన్ని భాషలు మాట్లాడినా, ఎన్ని ప్రాంతాలలో ఉన్నా మనమందరం ఒకటేనని చాటి చెప్పేవారన్నారు. సంస్థానాలుగా విడివిడిగా ఉన్న దేశాన్ని, స్వాతంత్రం వచ్చిన తర్వాత ఒక్కటి చేయడంలో సర్దార్ పటేల్ ఎంతో కృషి చేశారన్నారు. నేటి యువతరం సర్దార్ పటేల్ అడుగుజాడల్లో నడవాలన్నారు. ఈ





కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు, సీనియర్ నాయకులు డా. చిట్నేని రఘు, కార్యక్రమ కన్వీనర్ పిల్లి శ్రీనివాస్, ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు రుద్ర శ్రీనివాస్, పార్లమెంట్ కో కన్వీనర్ గుంటుక సదాశివ, జిల్లా కార్యవర్గ సభ్యులు

సుదవేని మహేశ్, గుగ్గిళ్ళ తుకారాం, దొనికెల నవీన్, నాయకులు మడవేని నరేష్,

పెండం గణేష్, చెట్లపెల్లి సాగర్, ఎర్ర రాజేందర్, కంఠం ఉదయ్, మ్యాకాల గణేష్, ఎల్లల నారాయణ రెడ్డి, ఇందూరు సత్యం, ఇందూరి తిరుమల వాసు, పోతుగంటి శ్రీనివాస్, చిరుమల్ల ధనుంజయ, రాచమడుగు శ్రీనివాస్ రావు, చెట్ప ల్లి ఓం ప్రకాష్, జక్కుల ప్రవీణ్, వళ్ళోజి నగేష్, ఉప్పులూటీ రాఘవులు, రాధారపు సత్యనారాయణ, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాడిగే మహేష్, పట్టణ అధ్యక్షుడు కలాల సాయి చందు, నాయకులు గోనెల రాజశేఖర్, మరిపెల్లి నవీన్, గుండేటి సాయి, ధమ్మ సంతోష్, ఎడమలపెల్లి సాయి, ఆడేపు ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

## యాంటీబయోటిక్స్ వాడవద్దు వైద్యులు సూచిస్తేనే వాడాలి

**ఆదిలాబాద్‌లో రిమ్స్ ఆధ్వర్యంలో అవగాహనా రాలీ**

**తెలుగు వెలుగు ఆదిలాబాద్,నవంబర్22**

అతిగా యాంటీ బయోటిక్స్ వాడితే ప్రమాదమని వైద్యులు హెచ్చరించారు. తమకు తెలిసిన మందులను వైద్యుల సలహా లేకుండా వాడరాదన్నారు. ఇది ఇతర వ్యాధులకు దారితీస్తుందని అన్నారు. 'ప్రపంచ యాంటీ మైక్రోబయల్ రెసిస్టెన్స్ అవగాహన వారం' ను పురస్కరించుకొని శనివారం రిమ్స్ మైక్రో బయాలజీ విభాగం, వైద్యశాఖ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ.. రిమ్స్ నుంచి కలెక్టరేట్ చౌరస్తా వరకు కొనసాగింది. అనంతరం రిమ్స్ డైరెక్టర్ రాథోడ్ జైసింగ్ మాట్లాడుతూ.. యాంటీబయోటిక్స్ వాడకం వల్ల ఏర్పడే దుష్పరిణామాలపై అవగాహన కల్పించేందుకు ఈ ర్యాలీ నిర్వహించామన్నారు. అధికంగా యాంటీబయోటిక్స్ వినియోగంతో ప్రజల ఆరోగ్యంపై చెడు ప్రభావం చూపుతుందన్నారు. వైద్యుల సూచనల మేరకు వాటిని వినియోగించాలన్నారు.

అయితే ఇది తెలియక ఎవరికి వారుత తమకు తోచిన మందులను వాడేస్తున్నారని అన్నారు. ఇది ప్రమాదమో తెలుసుకోవాలన్నారు. ఈ ర్యాలీలో రిమ్స్ డిప్యూటీ సూపరింటెండెంట్ దీపక్ పుష్కర్, ఎన్‌సీడీ కార్యక్రమాధికారి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ ప్రాథమిక విద్య పై తల్లిదండ్రులకు అవగాహన








**- అంగన్వాడీ టీచర్ ప్రవీణ**

**కామారెడ్డి తెలుగు వెలుగు**

పిట్లం మండల కేంద్రంలోని అంగన్వాడి ఏడవ సెంటర్లో అంగన్వాడీ టీచర్ ప్రవీణ ఆధ్వర్యంలో పూర్వ ప్రాథమిక విద్య తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమం అంగన్వాడి కేంద్రంలో 3 సంవత్సరాల నుండి 6 సంవత్సరాల విద్యార్థులకు నెల రోజుల్లో చేసిన కార్యక్రమాలను వారి తల్లిదండ్రుల సమక్షంలో అవగాహన నిర్వహించారు. పూర్వ ప్రాథమిక విద్యలో భాగంగా ప్రతి నెలలో నాలుగవ శనివారం అవగాహన ఉంటుందని అన్నారు. పూర్వ ప్రాథమిక విద్యార్థులకు నర్సరీ, యూకేజీ స్థాయిగా ప్రేరణాత్మక,కృత్యాదార బోధన ఉంటుందని తెలిపారు. ప్రతిరోజు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు వివిధ కార్యక్రమాలతో పాటు కృత్యాలతో పిల్లలకు విద్య బోధన చేస్తారని తెలిపారు. నృత్యాలు ప్రదర్శించి పిల్లలలో వచ్చిన మార్పులను అభివృద్ధిని తల్లిదండ్రులకు వివరించారు. ఈ కార్యక్రమంలోఅంగన్వాడి టీచర్ ప్రవీణ వివిధ అంగన్వాడి సెంటర్లకు సంబంధించిన అంగన్వాడి టీచర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరిగుట్టను సందర్శించిన మంత్రి పార్ధసారధి

**- మనవరాలికి అన్నప్రాశన నిర్వహణ**

**తెలుగు వెలుగు యాదగిరిగుట్ట,నవంబర్22**

యాదాద్రిని దర్శించుకోవడం ఆనందంగా ఉందని, ఇదో అదృష్టమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార శాఖ మంత్రి కె. పార్థసారథి అన్నారు. ఇక్కడికి రావడం నిజంగానే అదృష్టమన్నారు. దేవాలయాన్ని అద్భుతంగా తీర్చిదిద్దారని అన్నారు. ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్టను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార శాఖ మంత్రి కె. పార్థసారథి కుటుంబ సమేతంగా శనివారం దర్శించుకున్నారు. ఆలయ అధికారులు, పూజారులు సంప్రదాయబద్ధంగా మంత్రి కుటుంబానికి స్వాగతం పలికారు. గర్భాలయంలో కొలువై ఉన్న స్వయంభూ పంచనారసింహులను మంత్రి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం తన మనవరాలికి అన్నప్రాశన కార్యక్రమాన్ని నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. దైవారాధనలో పాల్గొన్న మంత్రితో పాటు ఆయన కుటుంబ సభ్యులకు పూజారులు వేద ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## పుట్టపర్తి చేరుకున్న రాష్ట్రపతి

### ముర్మకు ఘనంగా స్వాగతం పలికిన సిఎం, మంత్రులు

**తెలుగు వెలుగు పుట్టపర్తి,నవంబర్22 :**

సత్యసాయి బాబా శత జయంతోత్సవాలలో పాల్గొనడానికి శనివారం ఉదయం పుట్టపర్తి విమానాశ్రయానికి చేరుకున్న భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ఘన స్వాగతం లభించింది. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, రాష్ట్ర విద్యా, ఐటీ శాఖ మంత్రి లోకేష్, రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్య విద్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమం, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల సంక్షేమం, చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత, రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, హిందూపురం ఎంపీ బికే. పార్థసారథి, అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు, పుట్టపర్తి ఎమ్మెల్యే లు కలిసి రాష్ట్రపతికి సాదర స్వాగతం పలికారు. అనంతరం పుట్టపర్తిలోని ప్రశాంతి నిలయంలో ఉన్న సత్యసాయి బాబా మహాసమాధికి భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము,రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర విద్యా, ఐటీ శాఖ మంత్రి లోకేష్, తదితరులు నివాళులర్పించారు. ప్రశాంతి నిలయంలోని ఆలయంలో రాష్ట్రపతి ప్రార్థించారు. వేద పండితులు కలిసి రాష్ట్రపతికి వేదాశీర్వచనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి సెంట్రల్ టెస్ట్ మేనేజింగ్ ట్రస్ట్ ఆర్.జె.రత్నాకర్, ట్రస్ట్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

తెలుగు-వెలుగు
ఆదివారం నవంబర్ 23 2025

# గడప గడపకి పంచ పరివర్తన్ విషయాలు తెలియజేసేందుకే ఆర్ఎస్ఎస్ గృహ సంపర్క్ అభియాన్.

**తెలుగు వెలుగు కరీంనగర్ నవంబర్ 22**
పంచ పరివర్తనతో సమాజంలో మార్పు , చైతన్యం.ఆర్ఎస్ఎస్ కరీంనగర్ విభాగ్ బాధ్యులు సీపి నిరంజనాచారి , పాక సత్యనారాయణ, డాక్టర్ రమణాచారి.శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ పిలుపునిచ్చిన పంచ పరివర్తన్ విషయాలు సమాజంలో పరివర్తన తీసుకురావడానికి ఎంతగానో దోదపడతాయని , పంచ పరివర్తన్ తో సమాజంలో మార్పు , చైతన్యం పరివర్తన వస్తుందని ఆర్ఎస్ఎస్ కరీంనగర్ విభాగ్ బాధ్యులు సీపి నిరంజనాచారి, పాక సత్యనారాయణ, డాక్టర్ రమణాచారి అన్నారు. ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలలో భాగంగా శనివారం రోజున గృహ సంపర్క్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.



ఈ సందర్భంగా కరీంనగర్ పట్టణంలోని పలు దేవాలయాల వద్ద స్వయం సేవకులు, ఆర్ఎస్ఎస్ బాధ్యులు ముందుగా పూజలు నిర్వహించి , గృహ సంపర్క్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ ప్రోగ్రాం లో భాగంగా ఆయా ప్రాంతాల్లో పాల్గొన్న ఆర్ఎస్ఎస్ బాధ్యులు సీపి నిరంజనా చారి, పాక సత్యనారాయణ, డాక్టర్ రమణాచారి లు మాట్లాడుతూ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ వందేళ్లు పూర్తి పూర్తిచేసుకుని, నేడు



ప్రపంచంలోనే అతిపెద్ద సామాజిక సంస్థగా రూపుదిద్దుకుందని తెలిపారు. సంఘం గురించి తెలుసుకోవాలనే ఆసక్తి సమాజంలో పెరిగిందన్నారు. ఆ దిశలోనే ఆర్ఎస్ఎస్ ప్రతి ఇంటికి చేరుకోవడానికి గృహ సంపర్క్ అభియాన్ పేరిట కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా నేటి నుండి నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్వయంసేవకులు గడప గడపకు వెళ్లి పంచ పరివర్తన్ విషయాలు సామాజిక సమరత, కుటుంబ ప్రబోధన్ , పర్యావరణ పరిరక్షణ, సంస్కృతి , సాంప్రదాయాలు, పౌర నియమాలు అనే ఐదు విషయాలు, ప్రాముఖ్యత గురించి సవివరంగా తెలియజేస్తారన్నారు. సమాజంలో పరివర్తన తీసుకురావడానికి ఐదు విషయాలను పరిగణలోకి తీసుకొని ఆచరించినట్లయితే సమాజంలో మార్పు, చైతన్యం , పరివర్తన వస్తుందన్నారు. ముఖ్యంగా గత 100 సంవత్సరాలుగా సంఘము సమాజ పరివర్తన అనే మహా యజ్ఞాన్ని నిరంతరాయంగా హిందూ సంఘటన తో కొనసాగిస్తుందన్నారు . సంపూర్ణ సమాజాన్ని సంఘటితం చేయడం కోసం ఆర్ఎస్ఎస్ చేస్తున్న కృషి కి సమాజంలోని అన్ని వర్గాలు తోడ్పాటు అందించి నప్పుడే దేశం ఉన్నత స్థితికి చేరుకుంటుందని వారు ఈ సందర్భంగా తెలిపారు

# ఘనంగా బిజెపి జిల్లా అధ్యక్షుడి జన్మదిన వేడుకలు

### - రాజన్నకు కోడె మొక్కు చెల్లింపు

**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి అధ్యక్షులు రెడ్డబోయిన గోపి 55వ జన్మదిన వేడుకలు వేములవాడ పట్టణంలో బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భీమేశ్వరాలయంలో కోడెమొక్కులు చెల్లించి,



ఆలయం వద్ద పండ్లను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్, రాష్ట్ర ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి కుమ్మరి శంకర్,కట్కం శ్రీనివాస్, మెరుగు లక్ష్మణ్, జవాజి శేఖర్, బచ్చు వంశీ కృష్ణ,గుంటి కనకయ్య, రేగుల శ్రీకాంత్, వాసం మల్లేశం యాదవ్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకోండి

- ఇండ్ల నిర్మాణం చేపట్టని వారి పేరును పై అధికారులకు ఫిర్యాదు చేసి రద్దు చేయడం జరుగుతుంది.
-శెట్టిపల్లి కలాం కార్యదర్శి స్వప్న



**తెలుగు వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి నవంబర్ 22**
మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం శెట్టిపల్లి గ్రామానికి 15 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని గ్రామ పంచాయతీ కార్యదర్శి స్వప్న తెలియజేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శెట్టిపల్లి గ్రామానికి 15 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని అందులో నాలుగు ఐదు ఇండ్ల నిర్మాణం చేపట్టారని మిగతావారు నిర్మించుకోవడానికి ఆసక్తి చూపడం లేదని వారి పేర్లు పై అధికారులకు పంపించి రద్దు చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు ఎంతో కృతస్థాత్మకంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం మీరు పేదలకు ఇండ్లు లేని వారికి మంజూరు చేస్తే వారు నిర్మించుకోవడానికి వెనుక ముందు అవుతున్నారని రానివారు మాకు ఇల్లు కావాలని అడుగుతుంటే మంజూరైన వారు నిర్మించుకోవడానికి ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారు అని ఆమె తెలిపారు ఇందిరమ్మ ఇండను నిర్మించుకొని వారి పేర్లు పై అధికారులకు పంపించడం జరుగుతుందని తక్షణమే వారు ఇంటి నిర్మాణాన్ని నిర్మాణం చేపడితే వారి పేరు పైన ఇల్లు నిర్మాణం జరిగితే వారికి సరైన సమయాలలో బిల్లులు వస్తాయని శెట్టిపల్లి గ్రామంలో 15 ఇంటూ మంజూరు అవడంతో నాలుగు ఐదు ఇండ్ల నిర్మాణాలు జరుగుతున్నాయని ఆమె తెలిపారు

# తనుగుల శివారులో 6 కోట్లు వెచ్చించి కట్టిన చెక్ డ్యామ్ కూల్చివేత పై

- ఇసుక మాఫియా పనేనా..? రైతుల్లో ఆగ్రహావేశం





**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట నవంబర్ 22**
కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం తనుగుల వాగుపై నిర్మించిన మానేరు చెక్ డ్యామ్ ను శుక్రవారం అర్ధరాత్రి గుర్తు తెలియని దుండగులు ధ్వంసం చేయడంతో గ్రామాలన్నీ ఒక్కసారిగా కలవరపడ్డాయి.
చెక్ డ్యామ్ను నిశితంగా కూల్చివేయడం వెనుక అక్రమ ఇసుక మాఫియా కుట్రే ఉందని స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.
తనుగుల వాగులో కొంతకాలంగా సాగుతున్న అక్రమ ఇసుక తవ్వకాలకే ఈ చెక్ డ్యామ్ అడ్డుకట్ట వేస్తోందని, ఈ అడ్డంకిని తొలగించుకునేందుకు రాత్రి వేళల్లో పథకం ప్రకారం దాడి జరిగిందని గ్రామాల్లో పెద్ద ఎత్తున చర్చ నడుస్తోంది. కోట్ల రూపాయల విలువ చేసే ఇసుక వ్యాపారానికి డ్యామ్ ఉండటం వల్ల ఇబ్బంది పడుతున్న ముఠాలు ఈ చర్యకు పాల్పడి ఉండొచ్చని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
గతంలో విలాసాగర్ చెక్ డ్యామ్ ను కూడా ఇలాంటివారే ధ్వంసం చేశారని గుర్తుచేసుకుంటూ, చెక్ డ్యామ్లను లక్ష్యంగా చేసుకుని దాడులు జరగడం వెనుక ఒకే మాఫియాకు చెందిన వ్యక్తులు ఉన్నారన్న అనుమానాలు పెరుగుతున్నాయి. ఇలా ఒకొకటిగా చెక్ డ్యామ్లను కూల్చేస్తుంటే వాగుల్లో నీటి నిల్వలు పూర్తిగా నశించిపోతాయి. పంటల భవిష్యత్తే ప్రమాదంలో పడుతుంది. ఈ దాడుల వెనుక ఉన్న రాజకీయ నాయకుల అండదండలతోని మెలుగుతున్నటువంటి ఇసుక మాఫియాను వెలికితీసి చర్యలు తీసుకోవాలి అని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.చెక్ డ్యామ్ ధ్వంసంతో అటు పెద్దపెల్లి జిల్లా కరీంనగర్ జిల్లా రైతులు అధికంగా నష్టపోయే గ్రామాలు వావిలాల, మీర్జంపేట,గుంపుల,తనుగుల, శంబునిపల్లి,పాపక్కపల్లె, పోచంపల్లి, నాగారం, పలు గ్రామాల వ్యవసాయంపై తీవ్ర ప్రభావం పడింది. వేల ఎకరాల్లో సాగు నీటి సరఫరా నిలిచిపోయింది.ప్రజా డబ్బుతో ప్రభుత్వం నిర్మించిన ఈ ఆస్తిని ఇలా ధ్వంసం చేయడానికి మాఫియాకు ఇంత ధైర్యం ఎక్కడి నుంచి వచ్చింది.? రాజకీయ అండ, అధికారుల మౌనమే వీరికి బలం చేకూరుతుందని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.ఈ ఘటనపై నీటిపారుదల శాఖ, రెవెన్యూ శాఖలతో పాటు పోలీసులు కూడా వెంటనే విచారణలోకి దిగాలని గ్రామస్తులు కోరుతున్నారు. చెక్ డ్యామ్ను కూల్చివేసిన దుండగులను, వారిని ఆశ్రయిస్తున్న ఇసుక మాఫియా ముఠాలను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని పట్టు పట్టుతున్నారు. చెక్ డ్యామ్ను అత్యవసర ప్రాతిపదికన పునర్నిర్మించాలని రైతులు డిమాండ్ చేశారు.

# ఆర్ఎస్ఎస్ జన జాగరణ

**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వేములవాడ పట్టణంలోని మార్కండేయ కాలనీ అంబా భవాని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆర్ఎస్ఎస్ నాయకులు అనంతరం కాలనీలో ప్రతి ఇంటికి వెళ్లి ఆర్ఎస్ఎస్ జన జాగరణ కార్యక్రమాన్ని నిర్వహించి, సంఘ్ సిద్ధాంతాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో విభాగ్ సహ కార్యవగ్ కోపల్ల రాజన్న, కోనం పుల్ల రెడ్డి, విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు గడప కిషోర్ రావు, బిల్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.




# శివంపేట ప్రభుత్వ కళాశాల విద్యార్థులకు సాయంత్రం పూట రాగి జావా కాశి అందించే కొరకు

- కళాశాల సిబ్బంది మేరకు గ్యాస్ సిలిండర్ స్టౌవును అందజేసిన
- శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు
- పులిమామిడి నవీన్ గుప్తా

**తెలుగు వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి నవంబర్ 22**
మెదక్ జిల్లాశివంపేట మండల కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని విద్యార్థులకు సాయంత్రం పూట రాగి జావా కాచి అందించుట కొరకు కళాశాల సిబ్బంది విజ్ఞప్తి మేరక గ్యాస్ సిలిండర్ స్టవ్ సెట్టును సమకూర్చిన శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన తర్వాత మూడవసారి జరిగినటువంటి అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయంతో చేజించుకుచ్చుకున్



కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అయితే ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలను చేపడతామని ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చే ప్రయత్నంలోనే తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నారని వచ్చే నెల డిసెంబర్లో స్థానిక సంస్థ ఎన్నికలను నిర్వహించి గ్రామ పంచాయతీలను ఎంతో అభివృద్ధి చేసే విధంగానే కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన సజావుగా సాగుతుందని ఆయన తెలియజేశారు తెలంగాణ రాష్ట్ర ప్రజలు రానున్న రోజుల్లో ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలను అవలంబించే విధంగానే తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన సజావుగా సాగుతుందని ఆయన కొనియాడారు ప్రతిపక్ష నాయకులు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం పై లేనిపోని ఆరోపణలు చేస్తే సాధించేది లేదని కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ఇందిరమ్మ ప్రభుత్వం మని పది సంవత్సరాలలో ఏ ఒక్క నిరుపేదకు ఇండ్లు ఇవ్వలేని గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం అని నేడు కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలనలో ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు పథకం ప్రవేశపెట్టి నిరుపేదలకు ఇండ్లు ఇచ్చినటువంటి ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని ఆయన కొనియాడారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వారాల గణేష్, బిస్కుందుఅంజయ్య, ఇసుగారి అరుణ్ కుమార్, దేవనబోయిన కృష్ణ, ఈసారపు రాజు గౌడ్, శ్రీనివాస్ గౌడ్, లస్కరి ఆంజనేయులు, షబ్బీర్ పాషా,మహమ్మద్ సద్దాం, సరిగారి హరికృష్ణ, వర్రె మహేష్ యాదవ్, వర్రె కార్తీక్ యాదవ్,మ్యాస ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యోదయ వ్యవస్థాపకులు ఏబిసి రామస్వామి ప్రధమ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన నాయకులు






**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట నవంబర్ 22**
కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలంలోని విద్యోదయ విద్యాసంస్థల వ్యవస్థాపకులు మాజీ ఎంపీపీ కీ?శే? యేబూషి రామస్వామి “ప్రధమ వర్ధంతి” 22-11-2025 శనివారం రోజున హాస్టల్ క్యాంపస్ నందు నిర్వహించుకోవడం జరిగినది. ఈ కార్యక్రమానికి ప్రజలు, పుర ప్రముకులు, శ్రేయోభిలాషులు, బంధుమిత్రులు తదితరులు వేల సంఖ్యలో పాల్గొని కీ?శే? యేబూషి రామస్వామి కి పూలతో నివాళులు అర్పించి సహపంక్తి భోజనాలు చేసి ఈ కర్యక్రమాన్ని విజయవంతం చేసారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు సింగిల్ విండో చైర్మన్ పొనగంటి సంపత్. జమ్మికుంట మాజీ సర్పంచ్ పొనగంటి మల్లయ్య ప్రకాష్ రెడ్డి మాజీ కౌన్సిలర్ పొనగంటి రాము. తోట లక్ష్మణ్ వీణవంక మాజీ ఎంపీపీ తిరుపతిరెడ్డి సంపత్ రావు తదితరులు

# అందోలు లో బస్సు ఆగదు -ఆర్టీసీ డ్రైవర్ కండక్టర్ల నిర్లక్ష సమాధానం

- కనుమరుగవుతున్న అందోలు ఆర్టీసీ స్టేజ్

**తెలుగు వెలుగు, అందోలు ప్రతినిధి:**
తెలంగాణ ఆర్టీసీ బస్సు డ్రైవర్లు నిర్లక్ష్యంతో స్టేజి ఉన్నచోట బస్సులు ఆపడం లేదని ఆందోల్ గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆందోల్ ఎమ్మెల్యే ప్రస్తుత వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సొంత ఇలాకాలోనే పరిస్థితి ఈ విధంగా ఉంది.
గ్రామస్థులు, యువకులు, ఉద్యోగులు తరచుగా ఆర్టీసీ సంస్థకు పిర్యాదులు చేస్తున్న ఎటువంటి మార్పు రావడం లేదు. గ్రామస్థులతో ప్రయాణికులతో ఆర్టీసీ డ్రైవర్లు కండక్టర్లు దురుసుగా ప్రవర్తిస్తున్నారని వారు అసహనం వ్యక్తం చేస్తున్నారు.
అందోలు వద్ద స్టేజ్ లేదు.. బస్సు ఆపడం కుదరదు అంటూ సాకు చూపిస్తూ బస్సులను స్టేజి వద్ద నిలపడం లేదు. ప్రభుత్వ కార్యలయాలు, విద్యాలయాలు ఉన్న


Request letter

Dt: 19.11.2025.

To
The Manager,
TGSRTC, Depos,
Narayankhed, and Sangareddy.

Sir,
Sub: - Request for stopping TSRTC, Express Busses- Sangareddy & Narayankhed Depos- at Andole village and Mandal- Reg.
-:O:-

We the villagers, students, and senior citizens of Andole village and adjacent villages of Saibanpet and Chandampet village of Andole Mandal and Govt employees submit humbly state that there is a TSRTC Bus stand at Andole village and Stoppage stage for Ordinary and express busses which was more convenient to all General Public to ascend and descend from the busses at Andole bus stop. Recently the express busses of Narayankhed and Sangareddy Depos are not being stopped saying that the stage of Andole village is deleted from the chart of Ticket issues machine of conductors. As a results of which to go on urgent work to Hyd the Express RTC Buses at Andole stage are not being stopped and General public is suffering a lot for this inconvenience as the Express Buses of Sangareddy & Narayankhed Depos are stopped at Jogipet Bus Stand only. If we want to catch the bus we have to go on Auto – spending Rs.15/- per head. Besides that, there is RDO's Office at Andole and there is also stop of Express buses at this office on request of the public & officials is essential.

We are all the residents of Andole village including adjoining villages are requesting you kindly arrange to allow the TSRTC Express Buses to stop at Andole village RTC Bus stage as it was earlier keeping in view the inconvenience to general public and Government Employees and villagers of Andole(v) and Mandal. Early action in the matter is requested.

Thanking you Sir,

Dt:19.11.2025.
Andole village an d Mandal
1.Senior Citizens & Villagers etc.
2.College and ITI Students.
3. Goverenment Employees.

Yours Faithfully,

Villagers of Andole, Saibanpet, and Chandampet village of Andole Mandal, Sangareddy District.

అందోలులో స్టేజి లేదు అని చెప్పడం ఆర్టీసీ డ్రైవర్ కండక్టర్ల కే చెల్లుతుందని చెప్పొచ్చు. నిర్లక్ష్యం ఆర్టీసీ సమస్యకి ఓ మాయని మచ్చ అని చెప్పుకోవచ్చు. సంగారెడ్డి, నారాయణ ఖేడ్, మెదక్, సిద్దిపేట, దుబ్బాక గజ్వేల్, హైదరాబాద్ - 1, %ఎఎం%-2, బాన్సువాడ డిపోలకు చెందిన



బస్సులకు స్టాప్ ఉండేలా చండాలని అందోలు గ్రామస్తులు శనివారం సంగారెడ్డి పట్టణంలోని రీజినల్ మేనేజర్ తో పాటు డిపో మేనేజర్లకు వినతి పత్రాన్ని ఆందోల్ గ్రామస్తులుఅందజేశారు.
తరతరాలుగా అందోలు గ్రామం పేరుగాంచింది. కాని నేటి ఆధునిక కాలంలో చారిత్రక అందోలు గ్రామంను కనుమరుగు చేస్తున్న ఆర్టీసీ సంస్థ ఇప్పటికైనా ఉన్నతాధికారులు పూర్తి విచారణ జరిపి ఆందోల్ స్టేజి వద్ద బస్సులు ఆపే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు అధికారులను కోరారు.

# సాయి దివ్యాంగుల పాఠశాలలో సత్య సాయి బాబా జయంతి వేడుకలు

**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట నవంబర్ 22**








భగవాన్ బాబా శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని సోలాపూర్ లో ఉన్న సింగం రామ్ సుధాకర్ మిత్రులు, సాయి భక్తులు. ముక్క బాబన్న సలహా,సూచన మేరకు జమ్మికుంట పట్టణంలోని మారుతి నగర్ లో గల సాయి మానసిక దివ్యాంగ విద్యార్థుల ప్రత్యేక పాఠశాలలో ఉన్న 32 మంది దివ్యాంగ విద్యార్థులకు టవల్స్, దుప్పట్లు, బెడ్ షీట్స్, పిల్లో కవర్స్ సోలాపూర్ లో ఉన్న తన బట్టల మిల్లు లో ప్రత్యేకంగా దివ్యాంగ పిల్లల కొరకు తయారుచేసి గత నెల రోజుల క్రితమే ట్రాన్స్పోర్ట్ లో పంపించారు.

భగవాన్ బాబా బర్త్ డే సందర్భాన్ని పురస్కరించుకొని అట్టి వస్త్రాలను జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ ఆయాజ్ , సీనియర్ కాంగ్రెస్ నాయకులు పొనగంటి మల్లయ్య అంగన్వాడి సూపర్వైజర్ శిరీష , రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్ గన్ను ఉపేందర్ , సత్య సాయి సేవ సమితి కన్వీనర్ గన్ను సతీష్ మీరందరి చేతుల మీదుగా దివ్యంగా పిల్లలకు అట్టి వస్త్రాలను వితరణ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన జమ్మికుంట పట్టణ

మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ ఆయాజ్ మాట్లాడుతూ ఈ ఆశ్రమానికి రావడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని, దివ్యాంగ పిల్లలు భగవంతునితో సమానమని ఇట్లాంటి కార్యక్రమంలో పాల్గొనేలా చేసిన బుచ్చి రాములు కి వారి పేరెంట్స్ కమిటీ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానని, ఆశ్రమానికి అన్నివేళలా అండగా ఉంటానని, అన్ని రకాలుగా సహకరిస్తానని కమిషనర్ మహమ్మద్ హయాజ్ తెలిపారు.

ప్రత్యేక ఆహ్వానితులుగా వచ్చిన జమ్మికుంట మాజీ సర్పంచ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు పొనగంటి మల్లన్న మాట్లాడుతూ, గత 32 సంవత్సరాలు క్రితం ప్రారంభమైన ఈ ఆశ్రమానికి నాకు ఎనలేని అనుబంధం ఉందని, ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి బుచ్చి రాములు ఈ ఆశ్రమాన్ని నడిపిస్తున్నారని వారికి అండగా ఉంటానని, నా సహాయ సహకారాలు ఆశ్రమానికి ఎల్లప్పుడూ ఉంటాయని ఆయన అన్నారు.

సత్య సాయి సేవ సమితి కన్వీనర్ గన్ను సతీష్ ఆధ్వర్యంలో స్వామి బర్త్ డే కేక్ కట్ చేసి,స్వామివారికి హారతినిచ్చి వారు ఆశ్రమానికి 5000 రూపాయలు బుచ్చి రాములు కి బహుకరించారు. కమిషనర్ మొహమ్మద్ ఆయాజ్ ను పొనగంటి మల్లయ్య ను,గన్ను ఉపేందర్ ని ఈ సందర్భంగా పేరెంట్స్ కమిటీ వారు ఘనంగా శాలువతో సత్కరించారు.

కార్యక్రమానికి వచ్చిన అతిథులందరికీ పేరుపేరునా పేరెంట్స్ కమిటీ తరఫున ధన్యవాదాలు తెలుపుతున్నట్టు బుచ్చి రాములు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిల్లల తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది, సత్యసాయి భక్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కృష్ణవేణి విద్యాసంస్థలలో హెల్త్ అవేర్నెస్ ప్రోగ్రామ్




**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని నవంబర్ 22:**




కృష్ణవేణి స్కూల్ విద్యాసంస్థ లలో శనివారం విద్యార్థినులకు హెల్త్ అవేర్నెస్ ప్రోగ్రామ్ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంజుల శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ లక్ష్మీ వాణి విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మీ వాణి మాట్లాడుతూ విద్యార్థినులలో ఉన్న ఆరోగ్యపరమైన సమస్యలపై విద్యార్థినులకు క్షుణ్ణంగా తెలిపారు. వారిలో ఉన్న భయాందోళనలను కూడా పరిష్కరించడం జరిగింది. ఈ అవగాహన కార్యక్రమంలో అధిక సంఖ్యలో విద్యార్థినులు పాల్గొన్నారు. మంజుల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పిలవగానే వచ్చిన డాక్టర్ లక్ష్మీ వాణికి కృష్ణవేణి విద్యాసంస్థల ద్వారా మనస్ఫూర్తిగా ధన్యవాదములు తెలిపారు.

# జమ్మికుంట పట్టణంలో వందేమాతరం గీతాలాపలన

**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట నవంబర్ 22**





కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని వందేమాతరం రచించి 150 సంవత్సరాలు పూర్తయిన శుభ సందర్భంగా భారతీయ జనతా పార్టీ కేంద్ర నాయకత్వం ఇచ్చిన పిలుపు మేరకు జమ్మికుంట పట్టణ, మండల అధ్యక్షులు కొలకాని రాజు, సంపెల్లి సంపత్ రావు ల ఆద్వర్యంలో జమ్మికుంట గాంధీ చౌరస్తా వద్ద వందేమాతరం గీతాలాపన కార్యక్రమాన్ని అన్ని వర్గాల ప్రజలతో, మరియు విద్యార్థులతో నిర్వహించారు, ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర బిజెపి నాయకులు చాడ శ్రీనివాస్ రెడ్డి జమ్మికుంట మున్సిపాల్ కమిషనర్ అయాజ్ హాజరై మాట్లాడారు, వందేమాతరం గీతాన్ని బంకించంద్ర చటోపాధ్యాయ 1875లో రచించారని, భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ఎంతో మందికి స్ఫూర్తినిచ్చిన గొప్ప గీతం వందేమాతరం అని కొనియాడారు, వందేమాతరం గీతాన్ని బంకించంద్ర గారు 5 చరణాలు రచించినా ఆనాటి కాంగ్రెస్ పాలకులు కొన్ని వర్గాల మెప్పు కొరకు రెండు చరణాలకు కుదించారని, నేడు జాతీయవాద ప్రభుత్వం మరియు జాతీయ వాదులు వందేమాతరం గీతం యొక్క స్ఫూర్తిని ప్రజలకు తెలిసేలా ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు, ఈకార్యక్రమంలో మండల విద్యాధికారి హేమలత, జిల్లా వందేమాతరం కో ఆర్డినేటర్ ఆకుల రాజేందర్ జిల్లా నాయకులు సంపత్ రావు, మల్లేష్, పుర ప్రముఖులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# బాల్య వివాహా రహిత సమాజం కోసం అవగాహన కార్యక్రమం

**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని నవంబర్ 22:**



మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో పాలకుర్తి మండలంలోని తక్కళ్ళపల్లి, జయ్యారం గ్రామాలలో విలేజ్ ఆర్గనైజేషన్ సదస్సులో బాగంగా మహిళా సంఘ సభ్యులకు బాల్య వివాహ నిరోధక చట్టం 2006 అవగాహన సదస్సు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా మహిళ సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ సుచరిత మాట్లాడుతూ బాల్య వివాహాల నిరోధక చట్టం 2006 గురించి వివరించడం, బాల్య వివాహం చేసుకున్న వారికి విధించే శిక్షణ గురించి వాటి నష్టాలను గురించి వివరించారు. మానవ అక్రమ రవాణా వాటి అర్థాలను వివరిస్తూ, బేటి బచావో బేటి పడావో ప్రాముఖ్యతను ఆడపిల్ల చదువు ప్రాముఖ్యత, 18 సంవత్సరాలు నిండక ముందు పెళ్లి చేసుకున్నట్లయితే వాటి వల్ల కలిగే మానసిక శారీరక ఆర్థిక అనర్థాలను గురించి వివరించారు. ఒక ఆడపిల్ల పుట్టడం బ్రతకడం ఎదగడం చదవడం దాని నినాదాన్ని వివరించారు. లింగ సమానత్వం, 100, 1098, 181, 112, 14446 మొదలైన టోల్ ఫ్రీ నెంబర్ల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వీఓఏ సుకన్య, కోశాధికారులు మాలతి, మాదవి పాల్గొన్నారు.

# ధర్మారం బి ఆర్ ఎస్ సర్పంచ్ బరిలో నాగమణి కృష్ణ మాదిగ

**తెలుగు వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి నవంబర్ 22**



మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం ధర్మారం గ్రామపంచాయతీ సర్పంచ్ బి.ఆర్.ఎస్ అభ్యర్థిగా నాగమణి కృష్ణ మాదిగ వారిలో ఉంటానని ఆయన తెలుగు వెలుగు ప్రతినిధి పొన్నం ఆంజనేయులు గౌడ్ తో చరవాణి ద్వారా మాట్లాడుతూ తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న సర్పంచ్ ఎన్నికల్లో తాను బి.ఆర్.ఎస్ పార్టీ తరపునుండి సర్పంచ్ అభ్యర్థిగా బరిలో ఉంటానని నాగమణి కృష్ణ మాదిగలు తెలియజేశారు తాను ఎమ్మార్పీఎస్ నాయకుడిగా ప్రజల్లో ఎంతో మమేకంగా ఉంటూ తాను గతంలో కూడా ఎన్నో ప్రజా సమస్యలను తీర్చామని ఆ సానుభూతితోనే తనకు కోట్లుమమేకంగా ఉంటూ తాను గతంలో కూడా ఎన్నో ప్రజా సమస్యలను తీర్చామని ఆ సానుభూతితోనే తనకు ధర్మారం గ్రామ ప్రజలు ఓట్లు పడతాయని ఉద్దేశంతో తాను ప్రజా సేవ చేయాలని సంకల్పంతో ఎన్నికల్లో నిలబడాలని ఆసక్తి కనబరుస్తున్నానని ధర్మారం గ్రామ ప్రజలు తనకు ఓటు వేసి సర్పంచ్ అభ్యర్థిగా గెలిపించుకుంటే గ్రామాన్ని ఎంతో అభివృద్ధి దిశలో తీసుకువెళ్తానని ఆయన ఆశ భావం వ్యక్తం చేశారు వచ్చే నెల డిసెంబర్లో జరగనున్న స్థానిక సంస్థ సర్పంచ్ ఎన్నికలలో తాను నిలబడి తే తనకు ఓటు వేసి గెలిపించుకుంటే గ్రామ అభివృద్ధిని చేస్తానని ఆశాభావం వ్యక్తం చేశారు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన సజావుగాని సాగుతుందని కాంగ్రెస్ ప్రభుత్వానికి తాను కూడా ఒక నాయకుడిగా ఉంటూ గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తానని ఆయన తెలియజేశారు పార్టీ వేరైనా పనితనం చేయడంలో కూడా మార్పును తీసుకువస్తానని నాగమణి కృష్ణ మాదిగలు తెలిపారు

# క్రైస్తవ నాయకుల సభను విజయవంతం చేయండి

**తెలుగు వెలుగు ప్రతినిధి మంథని, నవంబర్ 22:**



ఈనెల 24న మంథనిలో నిర్వహించనున్న క్రైస్తవ నాయకుల సదస్సును విజయవంతం చేయాలని పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి పల్లె శాంతిరాజు, నిర్వాహకులు అంకరి కుమార్ లు శనివారం ఒక ప్రకటనలో కోరారు. మంథని పట్టణంలోని శ్రీపాదకాలనీ సీయోను చర్చిలో ఈ నెల 24న సోమవారం జరిగే అల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో క్రైస్తవ నాయకుల సదస్సు నిర్వహిస్తున్నామని, ఈ సభకు ఏఐసీఎఫ్ వ్యవస్థాపకుడు, అధ్యక్షుడు గద్దెపాటి విజయరాజ్ ముఖ్య అతిథిగా వస్తున్న నేపధ్యంలో.. మంథని నియోజక వర్గ క్రైస్తవ నాయకులు, మేధావులు, యువత అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# అంతర్జాతీయ మాస్టర్స్ అథ్లెటిక్స్ లో బంగారు పతకం సాధించిన రఘును ఘనంగా సన్మానించిన సీనియర్ క్రీడాకారులు..

**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట నవంబర్ 22**





ఇటీవల భూటాన్ దేశ రాజధాని థింపు లో జరిగిన అంతర్జాతీయ మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలలో భారత దేశం తరఫున 35 సంవత్సరాల విభాగంలో కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండలం చెల్పూర్ గ్రామనికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు వంతడుపుల రఘు భారతదేశ తరఫున పాల్గొని అత్యంత ప్రతిభను కనబరిచి దేశానికి స్వర్ణ పతకం సాధించిన సందర్భంగా శనివారం జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో మాజీ జాతీయ హాకీ క్రీడాకారులు , మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ , జాతీయ అంతర్జాతీయ క్రీడాకారులు ఆయన్ని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా బండ శ్రీనివాస్ మాట్లాడుతూ యువత రఘును ఆదర్శంగా తీసుకొని చదువుతో పాటు క్రీడలు కలల రంగాలలో రాణించి ఈ గడ్డకు గొప్ప పేరు తీసుకురావాలని కోరారు,

గత ప్రభుత్వం కెసిఆర్ ప్రభుత్వం క్రీడలకు ప్రత్యేకమైన బడ్జెట్ ని కేటాయించి క్రీడాకారులను ప్రోత్సహించారని అన్నారు,

ఏ విధంగా నాడు పాలిస్తున్నటువంటి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా క్రీడాకారులకు చేయూతనందించి ప్రోత్సహించాలని విజ్ఞప్తి చేశారు.

నాటి నుండి నేటి వరకు క్రీడలకు పుట్టినిల్లుగా జమ్మికుంట క్రీడాకారులు క్రీడా రంగాలలో అంచలంచలుగా ఎదుగుతూ జమ్మికుంట గడ్డకు గొప్ప ఖ్యాతిని తీసుకువస్తున్నారని కొనియాడారు.

యువత చెడు వ్యసనాలకు మద్యం ధూమపానం గంజాయి డ్రగ్స్ లాంటి అలవాట్లకు దూరంగా ఉంటూ చదువుతోపాటు అన్ని రంగాలలో సత్ప్రవర్తనలతో ఎదుగుతూ తమ తల్లిదండ్రులు కలలు కన్న కలలను నిజం చేసే విధంగా ఉండాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారులు డాక్టర్ అంబాల ప్రభాకర్ (ప్రభు) రామ్ రాజబాబు, ఎగిత అశోక్ సమ్మయ్య, శ్రీనివాస్, జయ భారతి విద్యాసంస్థల వ్యవస్థాపకులు ప్రతాపరెడ్డి, సెయింట్ జోసెఫ్ హై స్కూల్ కరస్పాండెంట్ సునీల్, న్యాయవాదులు నక్క సత్యం పవన్ కుమార్, కనుకం తిరుపతి, డాక్టర్ తిరుపతి, పాక సతీష్, పాస్టర్ జాషువ, రావుల లింగారెడ్డి, పంజాల శ్రీధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మిత్రుని కుటుంబానికి పదో తరగతి స్నేహితుల ఆర్థిక సాయం



**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట నవంబర్ 22**

జమ్మికుంట మండలం నాగంపేట్ గ్రామమం లో ఇటీవల ఆర్థిక ఇబ్బందుల వల్ల మిత్రుడు సోమల్ల హరీష్ ఆత్మహత్యాయత్నం చేసుకోవడం జరిగింది ఈరోజు మా యొక్క పదో తరగతి బ్యాచ్ మిత్రులు మరియు స్థానికంగా ఉన్నటువంటి విద్యార్థి నాయకులు కలిసి వారి యొక్క కుటుంబాన్ని పరామర్శించి, వారి కుటుంబానికి మనో ధైర్యాన్నీ నింపి, వారి కుటుంబానికి మా వంతు సహాయంగా 26,000/-వేల రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పదవ తరగతి మిత్రులు పల్లెర్ల శ్రీకాంత్ గౌడ్, బొమ్మిదేని అజయ్, కనుమల్ల వెంకటేష్, కుర్రి అభిషేక్, బుర్ర వంశీ,విద్యార్థి నాయకులు సింగిరెడ్డి రంజిత్ రెడ్డి, గట్టు సాయిరాం సందీప్ పాల్గొనడం జరిగింది

# 13,27,000 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన

**– నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్**
**– ఆవుల రాజిరెడ్డి**

**తెలుగు వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి నవంబర్ 22**





మెదక్ జిల్లానర్సాపూర్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నర్సాపూర్, హత్నూర్ మండలాలకు చెందిన మొత్తం 38 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి (CMRF) ద్వారా మంజూరైన చెక్కులను శనివారం నాడు ల లబ్ధిదారులబ్ధిదారుల వారి కుటుంబ సభ్యులకు స్వయంగా అందజేసిన నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి .

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ – ప్రజల ప్రతి బాధ, సమస్యకు అండగా నిలబడే ప్రజా సంక్షేమ ప్రభుత్వం కోసం తాము నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్య సమస్యలు, అత్యవసర వైద్యం కోసం ప్రభుత్వం చేస్తున్న సహాయ కార్యక్రమాలు మరింత విస్తరించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# తనుగుల చెక్ డ్యామ్ కూల్చివేతను

**- పరిశీలించిన జమ్మికుంట తహసీల్దార్ వెంకటరెడ్డి**



**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట నవంబర్ 22**

కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం తనుగుల వాగుపై నిర్మించిన మానేరు చెక్ డ్యామ్ ను శుక్రవారం అర్ధరాత్రి గుర్తు తెలియని దుండగులు ధ్వంసం చేయడంతో గ్రామాలన్నీ ఒక్కసారిగా కలవరపడ్డాయి. తనుగుల గ్రామంలో గల చెక్ డాం కూలిపోయిన దానిని పరిశీలించడానికి మంథని ఈ బలరామయ్య డి ఈ,ఏ ఈ , కాల్వశ్రీరాంపూర్ ఓదెల తాహసిల్దార్ ధీరజ్, జమ్మికుంట తహసిల్దార్ నల్ల వెంకట్ రెడ్డి మండల గిర్ధవార్లు, యన్ సత్యనారాయణ, సర్వేయర్లు మనోజ్ రావు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పోత్కపల్లి సతీశ్, సందర్శించడం జరిగింది. ఇట్టి సమాచారం, పై అధికారులకు తెలియజేయడం జరిగిందని అన్నారు

# ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసిన ప్రణవ్ బాబు

**తెలుగు వెలుగు ప్రతినిధి ఇల్లందకుంట నవంబర్ 22**



ఇల్లందకుంట మండల పరిధిలోని గడ్డివానిపల్లి గ్రామంలో ఇందిరాగాంధీ జన్మదినం సందర్భంగా మహిళలకు ఇస్తున్న ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా చీరలు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్.అనంతరం మహిళలకు చీరల పంపిణీ చేశారు,వాటి నాణ్యతపై చర్చించిన ప్రణవ్.గతానికంటే బిన్నంగా ఈ సారి చీరలు నాణ్యతతో ఇస్తున్నారని మహిళలు తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతీ ఒక్కరికి న్యాయం చేకూరుస్తున్నామని అన్ని వర్గాలకు సమన్యాయం చేసేది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు.

## మడిపల్లి లో ఇందిరమ్మ చీరల పంపిణీ...!

**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట నవంబర్ 22**

**- ప్రతి మహిళను గౌరవించడం ప్రజా ప్రభుత్వ లక్ష్యం**
**- కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఉప్పుల సాంబశివారెడ్డి, మార్కెట్ డైరెక్టర్ ఎగ్గెటి సదానందం ఆధ్వర్యంలో ఇందిరమ్మ చీరల పంపిణీ**







- జమ్మికుంట : కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ హయాంలో ప్రతి మహిళ సగౌరవంగా జీవించాలనే ఉద్దేశంతో ఇందిరా మహిళా శక్తి ఆధ్వర్యంలో ప్రతి మహిళకు నాణ్యమైన ఇందిరమ్మ చీరల పంపిణీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా చేపట్టడం జరిగింది, దీనిలో భాగంగా శనివారం జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఉప్పుల సాంబశివారెడ్డి, జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ సదానందం ఆధ్వర్యంలో స్వసక్తి మహిళా సంఘాల సభ్యురాళ్లకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అంటేనే ప్రజా సంక్షేమం కోసం ఆలోచన చేసి ప్రతి పనిలో నాణ్యతను చూపించి ప్రజా శ్రేయస్సు కోసం పనిచేస్తుందని వారు అన్నారు, ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి అంజిరెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులుమ్యాకమల్ల అశోక్,స్వశక్తి మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# భీమేశ్వరాలయంలో భక్తుల మొక్కుబడి సేవలు



**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**


వేములవాడ శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో భక్తులు శనివారం సాయంత్రం మొక్కుబడి సేవలను చెల్లించుకున్నారు. భక్తుల రద్దీ ఆది, సోమవారాల్లో ఎక్కువగా ఉంటుంది కాబట్టి మొక్కుబడి సేవలను నిత్య అన్నదాన సత్రం పైన గల కళ్యాణ వేదికలో నిర్వహించడానికి ఏర్పాటు చేశారు. భీమేశ్వర ఆలయంలో శ్రీ పార్వతీ రాజరాజేశ్వర స్వామి, శ్రీదేవి%-%భూదేవి సహిత అనంత పద్మనాభ స్వామి, ఉత్సవమూర్తుల ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తుల సమక్షంలో నిర్వహించారు. ఈ సేవలో ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ ఆలయ అర్చకులు, వేద పండితులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ అయ్యప్ప స్వామి ,గణపతి, సుబ్రహ్మణ్య, నాగేంద్ర, పార్వతీదేవి, నవగ్రహ, శిఖరధ్వజ ప్రతిష్ఠా .

**తెలుగు వెలుగు కరీంనగర్ నవంబర్ 22**
**శ్రీ శ్రీ విద్యారణ్య భారతి స్వామి చే యంత్ర ప్రతిష్ట, ప్రాణ ప్రతిష్ట ఉదయం 10.26 నిమిషాలకు**

తిమ్మాపూర్ మండలం మహాత్మా నగర్( ఎల్ ఎం డి) గ్రామంలో ఆదివారం రోజున శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ ప్రతిష్టాపన వేడుక కార్యక్రమాన్ని ఘనంగా , అంగరంగ వైభవంగా నిర్వహించడానికి దేవాలయ నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. దేవాలయ ప్రాంగణాన్ని సర్వాంగ సుందరంగా , పూలు , విద్యుత్ అలంకరణలతో ముస్తాబు చేశారు. ఆదివారం ఉదయం 10 గంటల 26 నిమిషాలకు శ్రీ శ్రీ అయ్యప్పస్వామి, గణపతి, సుబ్రహ్మణ్య, నాగేంద్ర, పార్వతీదేవి, నవగ్రహ, శిఖరధ్వజ ప్రతిష్ఠా, ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాలు శ్రీ శ్రీ శ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు శ్రీ శ్రీ విద్యారణ్య భారతి స్వామి ఆధ్వర్యంలో జరగనున్నాయి. శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రతిష్ఠా





మహొత్సవాల్లో భాగంగా శనివారం రోజున ఉదయం 8:30 నుండి స్వస్తివాచనము, స్థాపితా దేవతా పూజలు, నవగ్రహ, మాతృక, యోగిని, వాస్తు, క్షేత్రపాలక, బ్రహ్మాది మండల దేవత మంత్ర హవనములు, క్షీరాదివాసము, మూల మంత్ర హవనములు సాయంత్రం 4.30గంటల నుండి పంచసూక్త హవనములు , రుద్రహవనము, ప్రధాన దేవత మంత్ర హవనములు, మహాస్నపన ము, ధ్యానాది వాస, శయ్యదివాస, పుష్పాదివాస, ఫలాదివాసములు, షోడశ కళ్యాన్యాసములు, హారతి, మంత్రపుష్పము, తీర్థ ప్రసాద వినియోగముల కార్యక్రమాలను నిర్వహించారు. భక్తులకు అల్పాహార, అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేశారు. వేద మూర్తి బ్రహ్మశ్రీ జక్కి కృష్ణావధాని , గురు స్వామి కావేటి పరమేశ్వర స్వామిల మార్గనిర్దేశంలో, పర్యవేక్షణలో జరుగుతున్న ఈ ప్రతిష్టాపన మహొత్సవ వేడుకల్లో ,సమస్త హిందూ బంధువులు, అయ్యప్ప భక్తులు సకుటుంబ సమేతంగా హాజరై శ్రీ అయ్యప్ప స్వామివారి దివ్యకృప, ఆశీస్సులు పొంది, ప్రతిష్టాపన మహొత్సవ వేడుకలను విజయవంతం చేయాల్సిందిగా దేవాలయ కమిటీ నిర్వాహకులు ఈ సందర్భంగా కోరారు.

# ప్రభుత్వ పనితీరుపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి

**- రహదారి నిర్వాసితులకు అన్యాయం జరిగితే ఊరుకోం**
**- బిఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ చల్మెడ**

**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**

రాష్ట్ర ప్రభుత్వ పనితీరుపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందని, అభివృద్ధి పేరుతో ప్రజలను భయాందోళనకు గురి చేస్తే సహించేది లేదని బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు అన్నారు. శనివారం ఆయన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాజన్న ఆలయ అభివృద్ధి పేరిట దక్షిణం వైపు రోడ్డును 25 ఫిట్ల మేర తీసుకొని, నిర్వాసితులను గుర్తించకుండానే రోడ్డును ఆక్రమిస్తారా ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గతంలోనూ ప్రధాన



రహదారి విస్తరణలో నిర్వాసితులకు అన్యాయమే జరిగిందని, అభివృద్ధి ని ఎవరు అడ్డుకోవడం లేదని స్వాగతిస్తున్నప్పటికీ ప్రభుత్వ పనితీరుపైనే ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారన్నారు. రాజన్న ఆలయంలో చేస్తున్న అభివృద్ధి ఇప్పటికీ రహస్యంగా ఉంచడమే కాకుండా కనీసం స్థానిక పట్టణ వాసులకు కూడా వెల్లడించకపోవడం వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటిని అన్నారు. ఎప్పటిలోగా పనులు పూర్తి చేస్తామని చెప్పకుండానే రాజన్న ఆలయాన్ని మూసివేశారని, దీంతో ఇప్పటికే వేలాది కుటుంబాలు రోడ్డున పడ్డాయని, వ్యాపారం నడుస్తుందో నడవదు తెలియని పరిస్థితులలో అనేక చిరు వ్యాపారులు భయాందోళన మధ్య బ్రతుకుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అభివృద్ధి జరిగితే వ్యాపారం వృద్ధి చెందుతుంది అన్న ఆశ కూడా లేకుండా ఈ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పనితీరు ఉందని మండిపడ్డారు. పరిహారం నిర్ణయించకుండా, ఎక్కడి దాకా తీసుకుంటారో నోటీసులు ఇవ్వకుండా.. ప్రభుత్వం ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న తీరు ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు.పరిహారం ఎంత ఇస్తారో ప్రజలను మెప్పించాకే పనులు చేపట్టాలని, అలా కాకుంటే ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.

# కరీంనగర్ జిల్లాలో జాగృతిని బలోపేతం చేస్తాం.

**తెలుగు వెలుగు కరీంనగర్ నవంబర్ 22**

ప్రజా సమస్యల పరిష్కారానికి జాగృతి పనిచేస్తుంది.
ఇప్పుడు ఉన్న రాజకీయ పార్టీలకు దీటుగా జాగృతి నిర్మాణం.
ఈ రాష్ట్రానికి కవిత నాయకత్వం వహించాలని ప్రజలు కోరుకుంటున్నారు.
గుంజపడుగు హరిప్రసాద్
జాగృతి జిల్లా అధ్యక్షులు



కరీంనగర్ జిల్లాలో జాగృతి మండలాల వారిగా కమిటీల ఎన్నికలను త్వరలోనే పూర్తి చెయ్యాలని గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు.
అన్ని వర్గాలను కలుపుకొని జాగృతి కమిటీలు ఎన్నుకోవాలని అన్నారు.
కరీంనగర్ లో జాగృతి జిల్లా ముఖ్య నాయకుల సమావేశం జిల్లా కార్యలయంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గుంజపడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాలో జాగృతి బలోపేతానికి త్వరలోనే జిల్లాలో అన్ని మండల కమిటీలు పూర్తిచేయాలని ఆయా కమిటీల ఎన్నికల కోసం అన్ని మండలాలకు ఇంచార్జ్ లను నియమించడం జరిగిందని వారు అన్నారు.
మండల ఇంచార్జ్ లు ఉన్న నాయకులు రేపటి నుండి వారికి కేటాయించిన మండలాలకు వెళ్ళి అయా మండలాల్లో ఉన్న జాగృతి పాత, కొత్త నాయకులను కలుపుకొని మండలాల , గ్రామాల వారీగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రజలు పడుతున్న దీర్ఘకాలిక ఇబ్బందులను సమస్యలు తెలుసుకుని జిల్లా జాగృతికి నివేదించాలని అన్నారు. గ్రామాలలో ఉన్న తెలంగాణ ఉద్యమకారులను, కుల సంఘాల నాయకులను, స్వచ్ఛంద సంస్థలలో పనిచేసే నాయకులను, సమాజ హితం కోసం ఆలోచించే మేధావులను, మహిళలను, విద్యార్థులను, యువకులను కలిసి వారి ఆలోచనలను, సూచనలు, సలహాలను తీసుకుని జాగృతి బలోపేతానికి కృషి చెయ్యాలని అన్నారు.
మండలంలో ఉన్నటువంటి సమస్యల పరిష్కారం కోసం పనిచేసి మంచి కమిటీల ఎన్నుకునే బాధ్యతలు కూడ ఇప్పుడు మండల ఇంచార్జ్ లపైన ఉంటుందని అన్నారు.

జాగృతి మండల ఇంచార్జ్ వివరాలు
చొప్పదండి -రంగరవేణి లక్ష్మణ్.
చిగురుమామిడి- మేకల తిరుపతి.
తిమ్మాపూర్. గుండేటి తిరుపతి, యాకూబ్.
మానకొండూర్- కొత్తూరు రఘు, హుస్సేన్, వంగల విరాచారి
రామడుగు- అంకం శివరాణి, సంగీతారెడ్డి
గంగాధర- శ్రీరాముల రమేష్, గర్షకుర్తి విద్యాసాగర్.
గన్నేరువరం - గాలిపెల్లి రత్నాకర్, దుర్శేట్టి లక్ష్మణ్,
హుజురాబాద్ - బుడిగె పర్శారం గౌడ్
జమ్మికుంట- పెండ్యాల మహేష్
శంకరపట్నం -చంటి శ్రీనివాస్
సైదాపూర్ -రాజ్ కుమార్, సురేందర్ రెడ్డి
ఇల్లందకుంట -ఎండి సల్మా, పోతల రూప, బండ అశోక్.
వీణవంక- కుతాడి శ్రీనివాస్
కరీంనగర్ అపర్ణ, రోజా రెడ్డి, నౌశీన్.
కొత్తపల్లి -ఎంఏ రాజీ, పుసాల పవన్.

# డ్రంకన్ డ్రైవ్ లో పట్టుబడ్డ 24 మందికి జైలు శిక్ష జరిమానా

**- మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్ష తప్పదు**
**- వేములవాడ పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్**

**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**

వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఆదేశాల మేరకు పట్టణ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించగా 87 మంది మందు బాబులు పట్టుబడగా వారిని శనివారం కోర్టులో ప్రవేశపెట్టగా 24 మంది మందు బాబులకు జైలు శిక్షలు, జరిమానాలు,63 మందికి




జరిమానాలు విధిస్తు వేములవాడ ప్రథమ శ్రేణి న్యాయమూర్తి జ్యోతిర్మయి తీర్పు వెల్లడించినట్లు టౌన్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ లో డ్రంక్ అండ్ డ్రైవ్ లోపట్టుబడిన మందు బాబులకు పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్, ట్రాఫిక్ ఎస్ఐ సముద్రాల రాజు కౌన్సిలింగ్ నిర్వహించి వారితో ఇంకెప్పుడు మద్యం సేవించి వాహనాలు నడపమని ప్రతిజ్ఞ చేపించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రతి రోజు పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, వాహన తనిఖీలు నిర్వహించాడం జరిగుతుందని, మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన వ్యక్తుల పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన వారికి వారి తల్లితండ్రుల, లేదా కుటుంబ పెద్దల సమక్షంలో కౌన్సెల్లింగ్ ఇవ్వడం జరిగుతుందని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టుబడితే భవిష్యత్తులో వచ్చే ఉద్యోగ అవకాశాలు కానీ, ఉపాధి అవకాశలకు పోలీస్ వెరైఫికేషన్ సమయంలో ఇబ్బందులు కలుగుతయని, ట్రాఫిక్, రోడ్ భద్రత నియమ నిబంధనలను ఉల్లంఘిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
ఆదివారం నవంబర్ 23 2025

# రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన పాలసీ మరొక తాజా స్కాం.

**మాజీ మంత్రి హరీశ్ రావు**

**హైదరాబాద్ నవంబర్ 22 తెలుగు వెలుగు**

కుంభకోణాకలకు కేఆరాఫ్ అడ్రస్ అయినటువంటి కాంగ్రెస్ పార్టీ కొత్త చేస్తున్న స్కామే ఈ కొత్త పాలసీ అని

హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్ ట్రాన్స్‌ఫర్మేషన్ పాలసీ కాదు, హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్ లూటింగ్ పాలసీ.

పారిశ్రామిక వాడల్లోని దాదాపు పది వేల ఎకరాల భూమిని పప్పు బెల్లాల్లా అమ్ముకునే కుట్రకు తెరలేపింది రేవంత్ ప్రభుత్వం అని

అధికారంలోకి వచ్చిన నాటి నుంచి కూడా అడ్డగోలు దోపిడీ మీదనే దృష్టి పెట్టిండు రేవంత్ రెడ్డి

లగచర్ల కావొచ్చు, హెచ్ సీయూ భూములు కావొచ్చు. ఇలా ఏది చూసినా దోపిడీనే.అని చెప్పారు

ప్రజలకు ఏం చేయాలనే దోరణి కంటే కూడా, ఎక్కడ ఎంత దోపిడి చేయాలన్నదే రేవంతు ఆలోచన విధానం.

మా హయాంలో అనుమతులు వార్తలు, పెట్టుబడుల వార్తలు వచ్చేవి. అమ్మకాల వార్తలు కాంగ్రెస్ హయాంలో వస్తున్నయ ని

మాది నమ్మకాన్ని పెంచిన ప్రభుత్వం అయితే, కాంగ్రెస్ అమ్మకాన్ని పెంచిన ప్రభుత్వం

గజాల లెక్కన మొదలు కొని, వేల ఎకరాల దాకా ప్రతి ఇంచు భూమి అమ్మేస్తున్నడని ఆరోపిస్తున్నారు

హౌజింగ్ బోర్డు లో ఉన్న ఆరు గజాలు, ఎనిమిది గజాలు కూడా అమ్ముతున్నడు రేవంత్ రెడ్డి

గతంలో ఇదే రేవంత్ రెడ్డి భూములు అమ్ముకుంటూ పోతే ఎలా, ఆసుపత్రులు, విద్యాలయాలు చివరకు స్మశానాలు ఏర్పాటు చేయడానికి కూడా భూములు మిగలవు అని నాడు సుద్దపూస లెక్క మాట్లాడి, ఇప్పుడు భూములు తెగనమ్ముతున్నడు.

భవిష్యత్తు అవసరాల కోసం భూములు మిగల్చవా రేవంత్ రెడ్డి అని

నగరం విస్తరణ జరిగితే, ఇతర రాష్ట్రాల్లో పారిశ్రామిక భూములను 50శాతం భూమిని ప్రభుత్వం తీసుకొని, మిగతా 50శాతం భూములను ఫీజులు తీసుకొని రెగ్యులరైజ్ చేస్తున్నరు.

కానీ రేవంత్ రెడ్డి మాత్రం కేవలం 30శాతం తీసుకొని తెగనమ్ముతున్నడు

అనుముల రేవంత్ రెడ్డి కాదు, అమ్మకాల రేవంత్ రెడ్డి

నిన్న బిఆర్ఎస్, కేటీఆర్ గారు చెప్పిన మాటలు అక్షరసత్యం

శ్రీధర్ బాబు కూడా కొన్ని ఒప్పుకున్నారు. అందుకు థ్యాంక్స్

వేల కోట్లు, లక్షల కోట్లు కొల్లగొట్టేందుకు తెరలేపిన స్కాం ఇదని

9292 ఎకరాల భూమిని 30శాతం రిజిస్ట్రేషన్ ద్వారా కట్టబెడితే 5వేల కోట్లు వస్తుందని శ్రీధర్ బాబు గారే చెప్పారని తెలిపారు

9292 ఎకరాల భూముల విలువ 5లక్షల కోట్లు. 5లక్షల కోట్లు విలువైన భూమిని 5వేల కోట్లకే ఎందుకు కట్టబెడుతున్నారని ఆరోపించారు

మిగతా నాలుగు లక్షల 95వేల కోట్లు స్కాం కదా?

ఎందుకు కట్టబెడుతున్నారు. దీని వెనుక ఉన్న



మత్లబ్ ఏమిటి?

9292లో మొత్తం భూమి కాదు, ఇందులో రోడ్లు, మోరీ పోగా 4740ఎకరాలే ఉంటదని మంత్రి బుకాయించారు

నేను అథారిటీగా చెబుతున్నాను. రెవెన్యూ రీసోర్సు మొబిలైజేషన్ క్యాబినెట్ సబ్ కమిటీ చైర్మన్ గా చెబుతున్నా. నాతో పాటు కేటీఆర్ గారు, ప్రశాంత్ గారు ఇతర మంత్రులు ఉన్నారు.ఆరోజు కూడా ఈ ప్రతిపాదన వచ్చిందని అన్నారు

శ్రీధర్ బాబు నేను సవాల్ చేస్తున్నా.. నిజంగా 4740 ఎకరాలే ప్రభుత్వం పెట్టిందా? దీనిపై బహిరంగ చర్చకు సిద్దమా?

సగానికి సగం తగ్గించి చూపే ప్రయత్నం చేస్తున్నాడు శ్రీధర్ బాబు అని

భూ కుంభకోణం పరిధి తగ్గించే ప్రయత్నం చేసారు మంత్రి

ప్రభుత్వం డొల్లతనం స్పష్టంగా బయటపడ్డద ని

నిన్న కేటీఆర్ అడిగిన అనేక ప్రశ్నలకు మంత్రి గాని, ప్రభుత్వం గాని సమాధానం చెప్పలేకపోయింది

మన రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ తో పోల్చితే రెండు రెట్ల స్కాం అని

రెండు బడ్జెట్ లతో సమానమైన ఇంతటి నిర్ణయాన్ని అసెంబ్లీలో చర్చ పెట్టకుండా రాత్రికి రాత్రే చేస్తం అంటే ఎందుకు ఊరుకుంటాం అని అన్నారు

కేటీఆర్ అడిగిన ఒక్క ప్రశ్నకు కూడా ప్రభుత్వం ఎందుకు సమాధానం చెప్పదు.

కోర్టు ఆర్డర్ ఉన్నందున ఆనాడు మేము ఆజామాబాద్ భూముల విషయంలో నిర్ణయం తీసుకున్నాం. ఎస్ ఆర్ వో కింద 200 శాతం తీసుకున్నం.

ఈనాడు కాంగ్రెస్ మాత్రం 30శాతం కడితే చాలు అంటున్నద ని

5లక్షలు రావాల్సిన చోట 5వేల కోట్లు మాత్రమే వస్తాయని మంత్రి కుండబద్దలు కొట్టారని

రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు తీరని నష్టం ఇదని

వారం రోజుల్లో అప్లికేషన్లు పెట్టాలి, వారంలో టీజీఐఐసీ అప్లికేషన్ల పరిశీలన, అవతల వారం రోజుల్లో అధికారుల కమిటీ అనుమతి, ఇది వచ్చిన రెండు నెలల్లో మొత్తం స్కాం కథ పూర్తి

అంటే 2 నెలల్లో 5లక్షల కోట్లకు స్కెచ్ వేసింది రేవంతు సర్కారు.

మార్కెట్ లో అమ్మితే 5లక్షల కోట్లు వస్తయి కదా అంటే సమాధానం లేదు?

కోర్టు కేసులు, లీజుల వివాదాలు కారణం చూపి మొత్తం భూమిని తక్కువ ధరకే కొల్లగొట్టాలని కుట్ర చేస్తున్నారా అంటే సమాధానం లేదని విమర్శించారు

ఆనాడు బొందల గడ్డకు కూడా భూముల ఉండవు అన్నవు, నేడు గజాల చొప్పున భూములు అమ్ముతున్నావు

ప్రపంచ పెట్టుబడులు ఆకర్షించేందుకు టీఎస్ ఐపాస్ పాలసీ తెచ్చినం

కాంగ్రెస్ మాత్రం భూములు అమ్మడానికి హిల్ టీపీ పాలసీ తెస్తున్నర ని

ఓఆర్ఆర్ లోపల కాలుష్యం చేసే పరిశ్రమలను వెలుపలకు పంపాలని కోరారు

గ్రీన్ కంపెనీలు కూడా మీ పాలసీ ద్వారా తరలి వెళ్తాయి. మీ వల్ల ఆ కంపెనీలు కూడా పోతాయి ఉపాధి ఉద్యోగాలు లేకుండా పోయాయని

మాది ఖజానా నింపే పాలసీ, కాంగ్రెస్ ది వాళ్ల జేబులు నింపుకునే పాలసీ

ప్రజలకు ఇచ్చిన గ్యారెంటీలు వదిలి, దోచుకునే పాలసీలు తెస్తున్నరని

గతంలో మేము కాలుష్య పరిశ్రమల్లో 50శాతం భూముల్లో ఐటీ కంపెనీలు పెట్టుకోవచ్చని, మిగతా 50శాతం గృహ అవసరాలకు వాడుకోవచ్చు అన్నం అని

కాంగ్రెస్ మాత్రం వాణిజ్య, వ్యాపార, రియల్ ఎస్టేట్ కోసం వినియోగించుకోవచ్చు అంటున్నది.

రియల్ ఎస్టేట్ బ్రోకరీ ప్రభుత్వం ఇది అని

బిజేపీ ఎందుకు మౌనంగా ఉంది. కాంగ్రెస్ తో కుమ్మక్కు కాకుంటే విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నాం.అని

రాష్ట్ర ప్రభుత్వాన్ని, రేవంత్ రెడ్డిని.. ఎనిమిది ప్రశ్నలు సూటిగా అడుతున్నా. ప్రభుత్వ దోపిడీనీ పూర్తి ఆధారాలతో బయటపెడుతున్నా. సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తున్నాం అని చెప్పారు

1, సబ్ రిజిస్ట్రేషన్ వ్యాల్యూ, టీజీఐఐసీ వ్యాల్యూ అని రెండు ఉంటాయి. సాధారణంగా టీజీఐఐసీ రేటు ఎక్కువగా ఉంటది. రెండు, మూడు రెట్లు ఉంటుంది. ప్రభుత్వానికి లాభం చేకూరాలని మేం టీజీఐఐసీ రేటుకు భూములు ఇచ్చినం. రేవంతు రెడ్డి ప్రభుత్వం మాత్రం ఎస్ ఆర్ వో వ్యాల్యూలో కేవలం 30శాతం రేటు చెల్లించి భూములు కట్టబెడుతున్నది. టీజీఐఐసీ రేటు కాదని, ఎస్ ఆర్ వో రేటును ఎందుకు పరిగణలోకి తీసుకున్నరో చెప్పాలని డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు

2,హైదరాబాద్ లో ఎస్ ర్ వో ధరలు తక్కువగా ఉన్నయి, త్వరలో పెంచుతామని ప్రకటనలు చేసిన రేవంత్ ప్రభుత్వం. ఇప్పటి వరకు పెంచింది లేదు. ముందుగా ఓఆర్ఆర్ లోపల, ఆ తర్వాత బయట పెంచుతాం అన్నరు. అది అమలులోకి రాక ముందే ఈ పాలసీని ఎవరి మేలు కోసం తెచ్చారు? ఎందుకోసం హడావుడిగా అమలు చేస్తున్నారు? పారిశ్రామిక వేత్తలకు ఒక విధానం, పేదలకు ఒక విధానం. సవరించిన భూముల రేట్లు కేవలం పేదలకేనా? ఓఆర్ఆర్ లోపల ఉన్న భూములు కట్టబెట్టడాన్ని ధరలు సవరించే వరకు ఎందుకు ఆగటం లేదు?

3, ఉదాహరణకు వంద రూపాయలు గజం ఉంటే, బిఆర్ఎస్ ప్రభుత్వం రెండు వందలు తీసుకొని ప్రభుత్వ ఖజానా నింపింది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు 30రూపాయలకు తగ్గించింది? లక్షల కోట్లు రాకుండా రాష్ట్ర ఖజానాకు నష్టం చేస్తున్నది వాస్తవం కాదా?

4, నాడు నో ఎల్ ఆర్ ఎస్, నో బీ ఆర్ ఎస్ అన్నడు రేవంత్ రెడ్డి. అధికారంలోకి వచ్చాక ఒక పేదవాడు కొద్ది గజాల్లో భూమి కొని, రిజిస్ట్రేషన్ చేసుకున్న భూమికి సైతం ఎల్ ఆర్ ఎస్ వసూలు చేసాడు? ఒక పేదవాడు కొన్న భూమికి అయితే ఎస్ ఆర్ వో పై 60, 80శాతం ఎల్ ఆర్ ఎస్ వసూలు చేసారు, కానీ ఇప్పుడు కేవలం 30శాతానికే మల్టిపుల్ జోన్ గా కన్వర్ట్ చేస్తున్నారు. పేదవాడికి ఒక న్యాయం, పెద్దోడికి ఒక న్యాయం ఉంటదా? ఈ పాలసీ ఎవరికోసం ప్రభుత్వం సమాధానం చెప్పాలి?

5, దసరాకు, దీపావాళికి ఆఫర్లు చూస్తుంటాం. కానీ ఈ పాలసీలో రేవంత్ రెడ్డి బొనాంజా పెట్టిండు. 30శాతానికి ల్యాండ్ కన్వర్ట్ చేయడమే కాదు, ఈ 30శాతంలోనే ఆల్ ప్రాసెసింగ్ ఫీజులు కూడా ఉన్నయి. రెవెన్యూ, హెచ్ఎండీఏ కి ఒక్క రూపాయి కూడా కట్టనవసరం లేదు. చేంజ్ ఆఫ్ ల్యాండ్ యూస్, నాలా కన్వర్షన్.. ఇట్ల దేనికి దరఖాస్తు చేయడం అవసరం లేదు. కన్వర్షన్ రూపంలో హెచ్ ఎం డీఏకు వచ్చే 13,500 కోట్ల రూపాయలు రాకుండా చేసిందు రేవంత్ రెడ్డి అని అన్నారు

6, ఓఆర్ఆర్ లోపల మాత్రమే కాదు, ఓఆర్ఆర్ చుట్టు పక్కల భూములు కూడా కొల్లగొట్టే కుట్ర ఈ పాలసీలో ఉంది. ఇది నిజమా కాదా సమాధానం చెప్పాలి? రేవంత్ రెడ్డి, అనుముల బ్రదర్స్ జేబులు నింపే పాలసీనా కాదా సమాధానం చెప్పాలి?

7, ఆరు నెలల కిందనే ఈ పాలసీకి రూపకల్పన చేసారు. విలువైన భూములను, సగానికి సగం అనుముల బ్రదర్స్ చేతుల్లోకి పోయింది. అగ్రిమెంట్లు చేసుకున్నరు. కమీషన్లు, వాటాలు కూడా మాట్లాడుకున్నరు. ప్రీప్లాన్డ్ స్కాం ఇది. ఇది నిజామా కాదా సమాధానం చెప్పాలి? త్వరలో ఆ భూములు, ఎవరు ఎక్కడ అగ్రిమెంట్ చేసారు కూడా బయటపెడుతాం?ఇది ముమ్మాటికి ఇండస్ట్రియల్ ల్యాండ్ ట్రాన్స్‌ఫర్మేషన్ పాలసీ కాదు, రేవంత్ రెడ్డి ఫ్యామిలీ ట్రాన్స్‌ఫర్మేషన్ పాలసీ. వీటన్నిటికి ఆర్ ఆర్ టాక్స్ అదనం.

8, వచ్చే 30శాతం డబ్బును అయినా కొత్త పరిశ్రమలకు వాడుతరా, పారిశ్రామిక కారిడార్లు అభివృద్ధి చేయడం కోసం వాడుతరా? లేదా బడా బడా కాంట్రాక్టర్ల నుంచి కమీషన్లు తీసుకొని వారి బిల్లులు చెల్లించేందుకు వాడుతారా? ఎందుకుంటే ఇది టీజీఐఐసీ డబ్బు. సమాధానం చెప్పాలని

ఈ ఎనిమిది ప్రశ్నలకు ప్రభుత్వం సమాధానం చెప్పాలని బిఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం.

పారిశ్రామిక వేత్తలకు మేము ఇన్సెంటివ్స్ ఇస్తే, మీరు బిల్డర్లు, వ్యాపారులుగా తయారు చేస్తున్నారు.

భారత దేశంలో ఇంత పెద్ద భూ స్కాం లేదు, ద బిగ్గెస్ట్ ల్యాండ్ స్కాం ఇన్ ఇండియా

అసెంబ్లీ పెట్టి వెంటనే చర్చకు పెట్టాలని డిమాండ్ చేస్తున్నాం.

ఇది మీ అయ్య జాగిరి కాదు, నాలుగు కోట్ల ప్రజల ఆస్తి.

తాతల తండ్రుల తరతరాల ఆస్తి ఇది. మీరు ఇష్టం వచ్చినట్లు అమ్ముతం అంటే బిఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదు.

అసెంబ్లీ పెట్టి పాలసీపై చర్చ పెట్టాలని డిమాండ్ చేస్తున్నాం.

జేబులు నింపుకోవడానికి పాలసీలు చేస్తే చూస్తూ ఊరుకోం బిఆర్ఎస్ ప్రశ్నిస్తుంది.

నిన్న కేటీఆర్ గారు వేసిన ప్రశ్నలకు, నేను వేసిన 8 ప్రశ్నలకు నిజాయితీ ఉంటే సమాధానం చెప్పండని

తిట్టినా, కేసులు పెట్టినా నిన్ను వదలం రేవంత్ రెడ్డి. ప్రజల హక్కులు, ఆస్తులు కాపాడమే ప్రతిపక్షం బాధ్యత. నిన్ను నిలదీస్తూనే ఉంటం. ప్రజా క్షేత్రంలో నీ తప్పులను ఎండగడుతూనే ఉంటం.అని ప్రశ్నించారు

# అంతర్జాతీయ స్థాయిలో ఉత్సవం

**తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ కు భారీ ఏర్పాట్లు**

**ఫ్యూచర్ సిటీలో సువిశాల ప్రాంగణం.. భారీ వేదిక**

**తెలంగాణ రైజింగ్ 2047 డాక్యుమెంట్ కు తుది మెరుగులు**

**25వ తేదీ నుంచి విభాగాల వారీగా ముఖ్యమంత్రి సమీక్ష సమావేశాలు**

**హైదరాబాద్ నవంబర్ 22 తెలుగు వెలుగు**

డిసెంబర్ 8, 9 తేదీల్లో నిర్వహించే తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్కు ఘనంగా ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఫ్యూచర్ సిటీ ఏరియాలో నిర్వహించే రెండు రోజుల వేడుకలను రెండేండ్ల విజయోత్సవాలుగా జరపాలని సూచించారు. గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లపై శనివారం మధ్యాహ్నం ముఖ్యమంత్రి సీఎంవో అధికారులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్తో సీఎంవో ముఖ్య కార్యదర్శి శేషాద్రితో పాటు సీఎంవో అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తయినందున, రెండేండ్ల విజయోత్సవాలను ప్రతిబింబించేలా ఫ్యూచర్ సిటీలో విశాలమైన ప్రాంగణంలో భారీ వేదిక ఏర్పాటు చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. గ్లోబల్ సమ్మిట్ అందరినీ ఆకట్టుకునే అంతర్జాతీయ స్థాయి ఉత్సవాన్ని తలపించాలని అన్నారు.

డిసెంబర్ 8వ తేదీ, తొలి రోజున ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు, ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల విజయాన్ని చాటి చెప్పాలన్నారు. పండుగ వాతావరణాన్ని తలపించేలా ఏర్పాట్లు జరగాలన్నారు.



9వ తేదీన రెండో రోజున తెలంగాణ భవిష్యత్తు దార్శనికతను, భవిష్యత్తు ప్రణాళికలను పొందుపరిచిన తెలంగాణ రైజింగ్ 2047 డాక్యుమెంట్ను ఆవిష్కరించే కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఇదే ప్రాంగణంలో తెలంగాణలో పారిశ్రామిక విధానాన్ని, పెట్టుబడులకు ఇస్తున్న ప్రాధాన్యతను ప్రపంచానికి చాటిచెప్పేలా రౌండ్ టేబుల్ మీటింగ్స్ ఏర్పాటు చేయాలన్నారు. అన్ని విభాగాలు తమ భవిష్యత్తు లక్ష్యాలన్ని కళ్లకు కట్టించే ఆడియో వీడియో ప్రదర్శనలు, ప్రజంటేషన్లు తయారు చేసుకోవాలని సీఎం సూచించారు.

దేశ విదేశాలకు చెందిన ప్రముఖులు, అన్ని రంగాల్లో పేరొందిన పారిశ్రామికవేత్తలను ప్రత్యేకంగా ఆహ్వానించాలని అధికారులను ఆదేశించారు. వేడుకలకు వచ్చిన అతిథులకు తగిన వసతి సదుపాయాలతో పాటు అత్యున్నత భద్రత కల్పించాలని సీఎం ఆదేశించారు. ఏర్పాట్లలో ఎక్కడా లోటుపాట్లు లేకుండా చూడాలని, అన్ని విభాగాలు సమన్వయంతో ఈ వేడుకలను విజయవంతం చేయాలని అన్నారు.

2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దటంతో క్రియాశీల పాత్ర పోషించాల్సిన అన్ని విభాగాలు గ్లోబల్ సమ్మిట్లో కీలకంగా పాలుపంచుకోవాలని సీఎం ఆదేశించారు. భవిష్యత్తు లక్ష్యాలను నిర్దేశించుకోవటం, రైజింగ్ డాక్యుమెంట్లో పొందుపరిచే ప్రతి అంశంపై లోతైన అధ్యయనం చేసుకోవాలని అధికారులను సీఎం అప్రమత్తం చేశారు.

తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, ప్రజల జీవన ప్రమాణాలను దిశానిర్దేశం చేసే ఈ డాక్యుమెంట్లో పొందుపరిచిన అంశాలపై సంబంధిత విభాగాలతో ఈనెల 25 నుంచి వరుసగా సమీక్షలు నిర్వహించనున్నట్లు సీఎం తెలిపారు. అభివృద్ధిలో కీలకమైన రంగాలు, అందులో పాలుపంచుకునే అనుసంధాన విభాగాలన్నింటితో ఒక్కో సమీక్ష సమావేశం నిర్వహిస్తామన్నారు. గ్లోబల్ సమ్మిట్ నిర్వహణ ఏర్పాట్లతో పాటు రెండేండ్ల ప్రగతి, తెలంగాణ రైజింగ్ 2047లో ఆయా విభాగాల పాత్రపై ప్రధానంగా సమీక్ష జరుపుతామన్నారు.

ఇప్పటికే ప్రజల అభిప్రాయాలు, సలహాలు సూచనలతో పాటు అన్ని రంగాల్లోని నిపుణుల దూరదృష్టితో తెలంగాణ రైజింగ్ డాక్యుమెంట్ 2047 రూపకల్పన జరిగిందని సీఎం తెలిపారు. వివిధ విభాగాల అధికారులతో నిర్వహించే సమీక్షల్లో వచ్చే విలువైన సలహాలు, నిర్దిష్టమైన సూచనలను పొందుపరిచి డాక్యుమెంట్ కు తుదిరూపం ఇస్తామని అభిప్రాయపడ్డారు.

## హీరోయిన్ నిధి అగర్వాల్ చేత సీతారే గోల్డ్ & డైమండ్స్ న్యూ షో రూమ్ కొంపల్లి లో ప్రారంభం !!!







**హైదరాబాద్ నవంబర్ 22 తెలుగు వెలుగు**

సీతారే గోల్డ్ & డైమండ్స్ తమ రెండో ప్రీమియమ్ జ్యూవెలరీ రిటైల్ షో రూమ్ ను సుచిత్ర, కొంపల్లి లో (మెట్రో క్యాష్ అండ్ క్యారీ ) పక్కన గ్రాండ్ ఓపెనింగ్ ద్వారా ప్రకటించింది. 8000 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించిన ఈ కొత్త షో రూమ్ వినియోగదారులకు విలాసవంతమైన, విశాలమైన మరియు వరల్డ్ క్లాస్ జ్యువెలరీ షాపింగ్ అనుభవాన్ని అందించేందుకు రూపొందించబడింది.

ఈ షో రూమ్ ను ముఖ్య అతిథిగా హాజరైన కె. పి.వివేకానంద గౌడ్ (ఎంఎల్ఏ కుత్బుల్లాపూర్ ) ప్రారంభించారు. ప్రముఖ సినీ నటి నిధి అగర్వాల్ ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. అదనంగా బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి భారత్ సింహ రెడ్డి గారు హాజరై ఈ ప్రారంభోత్సవాన్ని మరింత విశేషంగా మార్చారు.

కొంపల్లి సీతారే షో రూమ్ లో గోల్డ్ , డైమండ్, అన్కట్, పోల్కి మరియు జమ్ స్టోన్ జ్యువెలరీల విస్తృత శ్రేణిని అందిస్తున్నారు. సంప్రదాయ నైపుణ్యాన్ని అధినిక డిజైన్ తో మిళితం చేస్తూ రూపొందించిన ఈ షో రూమ్ లో ప్రీమియం ఇంటీరియస్ శ్రేష్టమైన అంబియన్స్ మరియు వ్యక్తిగత మార్గ నిర్దేశం అందించే నిపుణుల బృందం ఉంది. సీతారే లోని ప్రతి గోల్డ్ జ్యువలరీ హెచ్.యు.ఐ. డి హాల్ మార్క్ తో ప్రతి డైమండ్ మరియు జేమ్ స్టోన్ కఠిన నాణ్యత ప్రమాణాలతో ఎంపిక చెయ్యబడింది.

గ్రాండ్ ఓపెనింగ్ సందర్భంగా సీతారే గోల్డ్ అండ్ డైమండ్స్ ప్రేత్యేక ఆఫర్స్ ను ప్రకటించింది. పోల్కి మరియు జేమ్ స్టోన్ జ్యువలరీ కొనుగోలుపై సమాన బరువు ఫ్రీ సిల్వర్ , గోల్డ్ జ్యువలరీ పై ఫ్రీ ఇన్సూరెన్స్ లైఫ్ టైమ్ ఫ్రీ మైంటెనెన్స్ , 22 కేరేట్ గోల్డ్ కు 100% ఎక్స్చేంజ్, అస్సుర్డ్ బై బ్యాక్ మరియు కష్టమర్స్ కు అదనంగా పది వేలు డిస్కౌంట్ ఉంది (నిబంధనలు వర్తిస్తాయి)

ప్రారంభోత్సవ సందర్భంలో సీతారే గోల్డ్ అండ్ డైమండ్స్ మేనేజర్ మాట్లాడుతూ...

కొంపల్లిలో మా కొత్త షో రూమ్ ను ప్రారంభించడం మాకు ఎంతో గర్వకారణం. నిజమైన నైపుణ్యం విశ్వసనీయత, మరియు ప్రీమియం షాపింగ్ అనుభవం అందించడం మా లక్ష్యం. ఈ ప్రాంతంలోని వినియోగదారులకు మరింత దగ్గరగా మా సేవలను విస్తరించగలగడం ఆనందంగా ఉందని తెలిపారు.

సితారే గోల్డ్ అండ్ డైమండ్స్ ప్రస్తుతం చందా నగర్, కొంపల్లి బ్రాంచులను నిర్వహిస్తోంది.

## జూబ్లీ హిల్స్ నివాసం లో సీఎం రేవంత్ రెడ్డి గారి ని మర్యాదపూర్వకంగా కలిసిన మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ .



**తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించిన సీఎం..**

**హైదరాబాద్ నవంబర్ 22 తెలుగు వెలుగు**

యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ,స్పోర్ట్స్ యూనివర్సిటీ తో పాటు ప్రభుత్వం చేపడుతున్న ప్రతిష్టాత్మక కార్యక్రమాలను మధ్యప్రదేశ్ సీఎం కి శనివారం రోజున వివరించిన ముఖ్యమంత్రి.

‹ Editor Gunnala Anil Reddy Adress: Sharelingampally Madalam, Ranga Reddy (Dist) Telengana Cell: 9705043131, 9642844456